జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 19 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 103 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:53 AM , సూర్యాస్తమయం : 06:48 PM. దిన ఆనందాది యోగము : చత్ర యోగము, ఫలితము: స్త్రీ లాభము, మర్యాద మన్ననలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com


## ఇక ఫాస్టాగ్ పాస్‌లు రానున్నాయి

**3వేల పాస్‌తో 200 ట్రిప్పులు ఫ్రీ**
**కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటన**

న్యూఢిల్లీ,జూన్ 18(ప్రజాజ్యోతి): ఫాస్టాగ్ యూజర్లకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. కేవలం రూ. 3వేలు

మిగతా1 2లో..

## కేంద్రమంత్రి ఖట్టర్‌తో కిషన్ రెడ్డి భేటీ

మెట్రో విస్తరణ తదితర అంశాలపై చర్చ

న్యూఢిల్లీ,జూన్18(ప్రజాజ్యోతి): కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో శ్రమ్ శక్తి భవన్‌లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సమావేశమయ్యారు. తెలంగాణలో కేంద్ర పట్టణాభివృద్ధి

మిగతా 2లో..



## ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

**జీ7 సదస్సులో ప్రధాని మోడీ స్పష్టీకరణ**



న్యూఢిల్లీ,జూన్ 18(ప్రజాజ్యోతి): ఉగ్రవాదం ఎక్కడున్నా, ఏ రూపంలో ఉన్నా అది మానవాళికి ప్రధాన శత్రువని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కెనడాలో జరిగిన జీ7 సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని బహిరంగంగా సమర్థించే దేశాలు తగిన మూల్యం చెల్లించుకుంటాయని హెచ్చరించారు. ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి మానవత్వంపై జరిగిన దాడిగా మోదీ అభివర్ణించారు. ఉగ్రవాదంపై ద్వంద్వ

మిగతా 12 లో..

## హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

**జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్**

# వెనుకడుగు వేసేదిలేదు

## బనకచర్లపై అవసరమైతే సుప్రీంకు వెళతాం





- రాష్ట్రప్రయోజనాలు కాపాడడంలో రాజీపడం
- గోదావరి- బనకచర్లను వ్యతిరేకిస్తూ కేంద్రాని తీర్మానం
- అఖిలపక్ష భేటీ తరువాత మీడియాతో సీఎం రేవంత్
- బనకచర్లతో తెలంగాణకు అన్యాం
- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి
- ఎంపిలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- బనకచర్లపై కేంద్రానికి ఫిర్యాదు
- నేడు ఢిల్లీలో కేంద్రమంత్రిని కలవనున్న సీఎం

### డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని వెల్లడి
### తెలంగాణ రైజింగ్‌లో గూగుల్ తోడ్పాటు అవసరమన్న సిఎం

హైదరాబాద్,జూన్ 18(ప్రజాజ్యోతి): ప్రపంచం మొత్తం డిజిటల్ యుగంగా మారుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉన్నట్లే అని చెప్పారు. హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని చెప్పారు. 'గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం. నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం. ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోందని ఈ సందర్భంగా అన్నారు.. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ మారాలన్న లక్షయంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తున్నాం

మిగతా 2 లో..

హైదరాబాద్,జూన్18(ప్రజాజ్యోతి): జగన్‌తో మిలాఖత్ అయిన తరవాతనే ఆనాటి సిఎం కెసిఆర్ గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు 2019 అక్టోబరులో కేసీఆర్, జగన్ కలిసి గోదావరి జలాలను రాయలసీమకు తరలించటంపై చర్చించు కున్నారని అన్నారు. . గోదావరి- బనకచర్ల ప్రాజెక్టుకు ఆనాడే అంకురార్పణ జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంపై అఖిలపక్ష ఎంపీలతో సమావేశం అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. గోదావరి-బనకచర్లపై అవసరమైతే సుప్రీంకోర్టుకైనా వెళ్లాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. నీటి ఒప్పందాలపై నిపుణులైన న్యాయవాదులను నియమించుకుంటాం. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకునేందకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. గోదావరి- బనకచర్లను వ్యతిరేకిస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించాం. అన్ని పార్టీలను కలుపుకొని పోరాడుతాం అని వివరించారు. నిజానికి రాయలసీమకు గోదావరి జలాల తరలింపులో సహకరిస్తామని కేసీఆర్ అన్నట్టు నమస్తే తెలంగాణలో రాశారని సీఎం తెలిపారు. రాజకీయాలు ఎలా ఉన్నా రైతుల విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. బనకచర్ల వ్యవహారంపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై విపక్షాలతో చర్చించినట్లు చెప్పారు. తెలంగాణకు గోదావరి, కృషా నదులే జీవనాధారమని, ఈ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే ముఖ్యమని పేర్కొన్నారు. '2192016న కేంద్ర ప్రభుత్వం అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించింది. ఏటా 3వేల టీఎంసీల నీరు వృథాగా గోదావరి నీరు సముద్రంలో కలుస్తోందని అపెక్స్ కౌన్సిల్ భేటీలో కేసీఆర్ అన్నారు. 3వేల టీఎంసీలు వృథాగా పోతున్నాయని మొదట మాట్లాడింది కేసీఆరే. అపెక్స్ కౌన్సిల్ భేటీలో ఎవరు ఏం మాట్లాడారో అంతా దస్త్రాల రూపంలో ఉంది. రాయలసీమకు గోదావరి జలాల తరలింపుపై చర్చించుకున్నామని ఆనాడు తెలంగాణ, ఏపీ మంత్రులు మీడియాకు చెప్పారు. తెలంగాణకు కృష్ణాలో 299 టీఎంసీలు సరిపోతాయని ఆనాడు కేసీఆర్ ఒప్పుకొని సంతకం చేశారు. ఆనాడు కేసీఆర్ చేసిన సంతకం ఇవాళ తెలంగాణకు ప్రతిబంధకంగా మారింది' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న భారాస ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభ్యంతరం తెలిపారు. ఆనాడు తెలంగాణ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ మాట్లాడారని వివరణ ఇచ్చారు. కృష్ణానదిని కలుపుతూ గోదావరి జలాలు తీసుకెళ్తే అభ్యంతరం లేదని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. సమావేశం పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో జరుగుతోందన్నారు. బనకచర్ల విషయంలో ఎపి దూకుడుకు కళ్లెం

మిగతా 2 లో..

## ఇజ్రాయిల్ మూల్యం చెల్లించుకోక తప్పదు

ట్రంప్ మితిమీరితే ఆయనకూ ఇదే గతి వీడియో సందేశంలో హెచ్చరించిన ఖొమేనీ



టెహ్రాన్,జూన్18(ప్రజాజ్యోతి): తమపై దాడి చేసి ఇజ్రాయెల్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఇరాన్ హెచ్చరించింది. దాడి చేయడం ద్వారా ఇజ్రాయిల్ భారీ తప్పిదం చేసిందని, అందుకు శిక్ష తప్పదని ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దాడుల వేళ వీడియో సందేశం విడుదల చేసిన ఆయన.. ఇరాన్ లొంగిపోదనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ట్రంప్ హెచ్చరికలను ఉద్దేశిస్తూ.. అటువంటి బెదిరింపులకు భయపడమనే విషయం ఇరాన్ చరిత్ర తెలిసిన వారికి అర్థమవుతుందన్నారు. అంతేకాదు అమెరికా సైన్యం జోక్యం

మిగతా 2 లో..

## ఫోన్ ట్యాపింగ్‌లో కొత్త విషయాలు

- 4200 మందికి పైగా వ్యక్తుల ఫోన్లు ట్యాప్
- విచారణ జరిగే కొద్దీ వెలుగు చూస్తున్న అక్రమాలు
- సిట్ కార్యాలయానికి ట్యాపింగ్ బాధితులు
- ఫిర్యాదులు చేస్తున్న పలువురు వ్యక్తులు



హైదరాబాద్,జూన్18(ప్రజాజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే కొన్ని పార్టీలు లేదా వ్యక్తులు ఎన్నికల పక్రియను ప్రభావితం చేస్తున్నారన్న నెపంతో, పలువురు కీలక రాజకీయ నాయకుల ఫోన్‌లు ట్యాప్ చేసినట్లు వెల్లడవుతోంది. తాజాగా ఈ కేసులో 4200 మందికి పైగా వ్యక్తుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుపై ఆరోపణలు వచ్చాయి. 2023 నవంబర్ 15 నుండి 30వ తేదీ మధ్యలోనే కనీసం 618 మంది నేతల ఫోన్లను ట్యాప్ చేశారట. ఇందులో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వైసీపీ నాయకులు కూడా ఉన్నారు. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేశ్ రెడ్డి, కోటింరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి వంటి నాయకుల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం ట్యాప్ చేసినట్లు

మిగతా 2 లో..

## సాగునీటి ప్రాజెక్టులపై ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యం

- కేసీఆర్ అధ్యక్షతన త్వరలో బీఆర్ఎస్ నేతల భేటీ
- తెలంగాణ రైతాంగం పక్షాన పోరాటానికి సిద్ధం

హైదరాబాద్,జూన్18(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. త్వరలో పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం కానున్నారు. ఇక రైతుల పక్షాన మరో పోరాటానికి సిద్ధమవుతున్నారు. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ వైఖరికి వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ చూపిస్తున్న ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంపై తెలంగాణ రైతాంగం తరపున పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ రెడీ అయింది. సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంపై చర్చించేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సారథ్యంలో త్వరలోనే కీలక సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నది. బీఆర్ఎస్ ముఖ్య నాయకులు హాజరయ్యే ఈ ఉన్నతస్థాయి సమావేశంలో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అలసత్వం, రైతు వ్యతిరేక వైఖరిపై ప్రధానంగా చర్చిస్తారు.

మిగతా 2 లో..

## బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణ

హైదరాబాద్ అనుకూలమన్న సిఎం రేవంత్

హైదరాబాద్,జూన్ 18(ప్రజాజ్యోతి): హైదరాబాద్ లో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్, బెంగుళూరు డిఫెన్స్ కారిడార్ ఏర్పాటు చేసేందుకు అనుకూలమైనవని రేవంత్ వివరించారు. ఇప్పటికే హైదరాబాద్ లో డిఫెన్స్ కు సంబంధించి వివిధ సంస్థలు ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రతినిధి బృందం

మిగతా 2 లో..

## మరోమారు ఢిల్లీ పర్యటనకు సిఎం రేవంత్

హైదరాబాద్,జూన్18(ప్రజాజ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. గురువారం ఢిల్లీలో ఇంగ్లండ్ మాజీ ప్రధాని టోనీ బ్లేయర్ తో రేవంత్ రెడ్డి భేటీ కానున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి కీలక భేటీలో పాల్గొంటారని సమాచారం. అలాగే ఏఐసీసీ పెద్దలను కలిసి

మిగతా 12 లో..

## మావోలకు మరో ఎదురుదెబ్బ

- రంపచోడవరం ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మృతి
- మృతుల్లో అరుణ, గాజర్ల రవి, అంజు ఉన్నట్లు గుర్తింపు
- రవిపై 25 లక్ష రివార్డు ప్రకటించిన ప్రభుత్వం
- ఎన్‌కౌంటర్‌తో సొంతూరు వెలిశాలలో విషాదం



రంపచోడవరం,జూన్ 18(ప్రజాజ్యోతి): మావోయిస్టులకు మరో భారీ ఎదరుదెబ్బ తగిలింది. మరో అగ్రనేత హతమయ్యాడు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. దేవీపట్నం మండలం కొండమొదలు అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టు కీలక నేతలు మృతిచెందారు. వీరిలో ఇటీవల మృతిచెందిన మావోయిస్టు అగ్రనేత చలపతిరావు భార్య, స్పెషల్ జోన్ కమిటీ సభ్యురాలు అరుణతో పాటు కేంద్ర కమిటీ సభ్యుడుయ గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ ఏసీఎం అంజు ఉన్నట్లు గుర్తించారు. ఘటనాస్థలంలో మూడు ఏకే 47 రైఫిల్స్‌ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. 2018లో డుంబ్రిగుడ సమీపంలో జరిగిన ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ హత్య కేసులో అరుణ నిందితురాలిగా ఉన్నారు. ఆమె స్వస్థలం విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం కరకవానిపాలెం. ఉదయ్‌పై రూ. 25లక్షలు, అరుణపై రూ. 20లక్షల రివార్డు ఉంది.

మిగతా 2 లో..

# సంపాదకీయం

## ఆపరేషన్ కగార్‌దే పైచేయి !

ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని పలువురు ఈ మహాధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నా జరిగి 24 గంటలు కూడా గడవక ముందే మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగి అగ్రనేతలు ముగ్గురు నేలకొరిగారు. ఈ ఎన్‌కౌంటర్‌తో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ ఉద్యమానికి ఊతమిచ్చిన వెలిశాల.. నేడు శోకసంద్రంలో మునిగింది. ఇదే గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమంలోకి వెళ్లిన గాజర్ల రవి అంచెలంచెలుగా ఎదిగారు. దళ సభ్యుడి స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల్లో ప్రతినిధిగా ఉన్నారు. గాజర్ల రవిపై 25 లక్షల రివార్డు ఉంది. మొత్తంగా అగ్రనేతలు అంతా హతమవుతున్నారు. కేంద్రం ఏదైతే కోరుకుంటుందో అదే జరుగుతోంది. నిజానికి పీపుల్స్ వార్ రాకతోనే గ్రామాల్లో పెత్తందారీ వ్యవస్థ అంతరించింది. దొరల సామ్రాజ్యానికి చెక్ పడింది. గడీల పాలన అంతమొందింది. ఊర్లో భూస్వాముల అఘాయిత్యాలు ఆగాయి. రాజకీయ నేతల దూకుడు తగ్గింది. ఏదైనా పనిచేయాలంటే రాజకీయ నాయకులు భయపడేవారు. కానీ ఇప్పుడు రాజకీయ నాయకుల పెత్తనం పెరిగింది. భయమన్నది లేకండా పోయింది. అధికారంలోకి వచ్చి భూములను కబ్జా చేస్తున్నారు. అప్పనంగా అమ్ముకుంటున్నారు. తప్పుడు పనులు చేసే రాజకీయ నాయకులకు, బూకబ్జాదారులకు పీపుల్స్ వార్ హయాలో భయం ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయింది. ఎందుకంటే దళాలను చుట్టుముట్టి మట్టుబెడుతున్న కారణంగా మావోలు అంతరించి పోతున్నారు. ముఖ్యంగా మావోలను అంతమొందించాలని కేంద్రం కంకణం కట్టుకుంది. ఈ సమయంలో ఇక చర్చలకు తావు లేదన్న విధంగా కేంద్రం మొండిగా ఉంది. మావోలపైనే ఎందుకనో దూకుడుగా వ్యవహరిస్తోంది. కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత కానీ, మణిపూర్‌లో అల్లర్లు అణచివేయడంలో కానీ ఇంత దూకుడు కనిపించడం లేదు. అందుకే ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరి స్తోందని మహాధర్నాలు పలువురు నేతలు విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని పలువురు విమర్శించారు. అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న వారు గళమెత్తారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్, జంగిల్, జమీన్ నినాదానికి పరిష్కారం చూపించాలని కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం వల్లే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. 'మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం'అని కూడా అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్య నైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని ,నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే..ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోలతో చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయిస్టులను చంపడం తాత్కాలిక ఉపశమన మేనని శాశ్వత పరిష్కారం కాదని గుర్తు చేశారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ,అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్ షా ..నక్సలైట్ రహిత దేశంగా చేస్తామంటున్నారని కూడా విమర్శలు గుప్పించారు. పాకిస్తాన్ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్.. అడగని వాడు ఆల్ రైట్ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు. అణిచివేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు. మావోలతో చర్చలు జరపకున్నా సరే... ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపండి. దేశంలోని సహజ వనరులను ప్రజల అభివృద్ధి కోసమే వాడాలని రాజ్యాంగంలో తెలిపిందన్నారు. చర్చలు జరిపితే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం ఆగుతుందన్నారు. చర్చలు జరగకుంటే మావోయిస్టులకు ఇబ్బంది లేదు... ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కానీ ఆదివాసీ బిడ్డలకు కష్టం వస్తుంది.. వారి హక్కుల భంగం కలుగుతుందని హెచ్చరించారు. కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదను కట్టబెట్టే కుట్రలో భాగంగానే ఆదివాసీలపై కేంద్రం యుద్ధం చేస్తుందన్నారు. అడవిలోకి కేంద్రం ఎందుకు వెళ్తోంది. ఆపరేషన్ కగార్ ప్రైవేట్ సంస్థల కోసమే అని విమర్శించారు. మొత్తంగా ఇప్పుడు కేంద్రం అనుకున్న విధంగా మావోలు అంతమొందించే ప్రక్రియ తుదిదశకు చేరుకుంది. అయితే దోపిడీ ఉన్నంతకాలం పోరాటం ఉంటుంది. రాజకీయ దోపిడీ ఉంటే తిరుగుబాటు తప్పదని చరిత్ర రుజువు చేసింది. రాజకీయ దోపిడీని అరికట్టాలి. జబ్బుకు చికిత్స చేయడం కన్నా అసలు జబ్బులే రాకుండా నిరోధించ గలగడం ముఖ్యమని వైద్యశాస్త్రంలో చెబుతారు. అందుకోసం కృషి చేయడం మంచిది. సమాజంలో ఉత్పన్నమయ్యే అశాంతికి, ఇతర సమస్యలకు పరిష్కారం చూపకుండా కేవలం మావోలను అణచివేస్తే సమస్య సమిసి పోదని గుర్తించాలి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా, ప్రజలు అసంతృప్తితో చేసే ఆందోళనలపై ప్రభుత్వం తమ బలాన్ని, బలగాలను ప్రయోగించడం వల్ల లాభం లేదు. ఉద్యమాలను, ఆందోళనలను ప్రతిష్ఠగా తీసుకొని ఎంత గొప్పగా వాటిని అణచివేశామో చెప్పుకోవడం సరికాదు. మార్చి 31 వరకు సంపూర్ణంగా నక్సలిజాన్ని నిర్మూలిస్తామని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ ప్రస్తుతం ఎక్కడైతే కేంద్రీకరించి పని చేస్తుందో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి వారిని మట్టుపెడుతున్న తీరుతో వారు అంతమొందడం ఖాయం కానీ...ప్రజల్లో గూడుకట్టుకున్న ఆందోళనలను మాత్రం అణచివేయడం సాధ్యం కాదని గుర్తించాలి.

## ఫోన్ ట్యాపింగ్‌లో కొత్త విషయాలు

మొదటిపేజీ తరువాయి..

సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ సహా అనేక పార్టీల కీలక నేతలు, అనుచరుల ఫోన్లు కూడా ట్యాపింగ్ లక్ష్యంగా మారాయి. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) వేగంగా దర్యాప్తు కొనసాగిస్తోంది. నిన్న ఒక్కరోజే తొమ్మిది మంది సాక్షుల స్టేట్‌మెంట్‌లు రికార్డు చేశారు. అందులో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, గద్వాల మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సరిత, ఆమె భర్త తిరుపతయ్య, గాంధీ భవన్‌కు చెందిన నలుగురు ఉద్యోగులు ఉన్నారు. ఇవన్నీ మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు ఇచ్చిన ఆధారాలతో వెలుగులోకి వచ్చాయి. ఈ రోజు పీసీసీ అధికార ప్రతినిధి జయపాల్ రెడ్డి సిట్ ముందు హాజరై స్టేట్‌మెంట్ ఇచ్చారు. అదే విధంగా ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావును కూడా విచారించారు. తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు దూకుడు పెంచారు. ఈ కేసులో దర్యాప్తును సిట్ వేగవంతం చేసింది. ఫోన్ ట్యాపింగ్‌కు గురైన బాధితులకు సిట్ అధికారులు సమాచారం ఇచ్చారు. దీంతో వాంగ్మూలం ఇచ్చేందుకు జూబ్లీహిల్స్ సిట్ కార్యాలయానికి ఫోన్ ట్యాపింగ్ బాధితులు క్యూ కడుతున్నారు. బాధితుల నుంచి వాంగ్మూలాన్ని సేకరిస్తోంది సిట్. ఇందులో భాగంగా ఈరోజు (బుధవారం) టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి వాంగ్మూలం ఇచ్చేందుకు సిట్ కార్యాలయానికి వచ్చారు. సిట్ అధికారుల నుంచి తన ఫోన్ ట్యాప్ అయినట్టు సమాచారం వచ్చిందని జైపాల్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. జైపాల్ నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనుంది సిట్. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒక్కరోజే 600 మంది ఫోన్లు ఒకేసారి ట్యాప్ చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. దీంతో ఫోన్లు ట్యాప్ అయిన వారిని బాధితులుగా గుర్తించి వారికి సమాచారం ఇస్తున్నారు సిట్ అధికారులు. ఈకేసులో సాక్షులుగా వారిచ్చే వాంగ్మూలాన్ని రికార్డు చేస్తున్నారు. ఈ క్రమంలో గత మూడు రోజులుగా పెద్ద మొత్తంలో బాధితుల నుంచి వాంగ్మూలాన్ని సిట్ రికార్డు చేసినట్లు తెలుస్తోంది. ఈరోజు కూడా మరికొంత మంది బాధితులు సిట్ కార్యాలయానికి వచ్చి వాంగ్మూలాన్ని ఇస్తున్నారు.

## ఇక ఫాస్టాగ్ పాస్‌లు రానున్నాయి

మొదటిపేజీ తరువాయి..

రీచార్జ్‌తో ఫాస్టాగ్ వార్షిక పాస్ అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. ఈ పాస్ తీసుకుంటే 200 ట్రిప్పుల వరకు ప్రయాణించే అవకాశం ఉన్నట్లు ఈ మేరకు కేంద్ర మంత్రి గడ్కరీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఏడాదికి రూ. 3వేలు రీచార్జ్ చేసుకుని దేశంలో ఎక్కడైనా తిరిగే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.ఆగష్టు 15 నుంచి ఈ విధానాన్ని అమలులోకి తీసుకువస్తున్నట్లు గడ్కరీ ప్రకటించారు. ఇక ఈ పాస్ దేశవ్యాప్తంగా ఏ రహదారిపైన ప్రయాణించినా చెల్లుబాటు అవుతుంది. దేశంలో జాతీయ రహదారులపై నిర్బంధ రహిత ప్రయాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని, ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను ప్రవేశపెడుతున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు. వాణిజ్యేతర, వ్యక్తిగత వాహనాలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు ఎక్స్ లో పేర్కొన్నారు. ఫాస్ట్‌ట్యాగ్ అనేది ఒక చిన్న ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ సిస్టమ్. ఇది రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ సాంకేతికతను ఉపయోగించి వాహనాల టోల్ రుసుములను ఆటోమేటిక్‌గా చెల్లించడానికి వీలు కల్పిస్తుంది. దీనిని వాహనం విండ్‌స్క్రీన్‌పై అటాచ్ చేసుకుంటారు. టోల్ ఎ÷-లాజాల వద్ద ఎక్కువ సేపు ఆగకుండా టోల్ చెల్లించడానికి అనుమతిస్తుంది. అయితే, ఈ ఇయర్ పాస్‌తో టోల్ ఎ÷-లాజాల వద్ద వేచి ఉండే సమయం తగ్గిపోతుంది. దీంతో ప్రయాణం మరింత సులభతరం అవుతుంది. అంతేకాకుండా ఆర్థికంగా కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

## హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్



మొదటిపేజీ తరువాయి..

అన్నారు. ఇక్కడి మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారు. ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చాం'అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

ఆసియా పసిఫిక్ ప్రాంతంలో గూగుల్ మొదటి సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రపంచంలో ఐదవది మాత్రమే అని తెలిపారు. గూగుల్ ప్రారంభించినప్పటి నుంచి ప్రపంచం మారిపోయిందని.. నేడు మన జీవితాలు పూర్తిగా డిజిటల్‌గా మారాయన్నారు. గోప్యత, భద్రత గురించి నేడు ఆందోళన చెందుతున్నామని తెలిపారు. మన ఆర్థిక వ్యవస్థ, మన ప్రభుత్వం, మన జీవితాలు డిజిటల్‌గా మారాయి. డిజిటల్ సురక్షితంగా ఉంటే, మనం మరింత అభివృద్ధి చెందుతామని చెప్పుకొచ్చారు. అధునాతన సైబర్ సెక్యూరిటీ, భద్రతా పరిష్కారాల కోసం గూగుల్ ఈ సైబర్ సెక్యూరిటీ హబ్‌ను ఉపయోగి స్తున్నందుకు గర్విస్తున్నట్లు తెలిపారు. ఇది నైపుణ్య అభివృద్ధిపై దృష్టి పెడుతుందన్నారు. ఉపాధిని సృష్టించడంతో పాటు దేశం సైబర్ భద్రతా సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. చెడు చేయవద్దన్నది గూగుల్ సంస్థ సిద్ధాంతమని.. ఈ విధానాన్ని తాను ఇష్టపడుతున్నట్లు తెలిపారు. గూగుల్‌లా, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మంచిని మాత్రమే చేస్తుందని నమ్ముతున్నానన్నారు. ఈ విధానం వల్ల ప్రయోజనాలు కొంత నెమ్మదిగా కనిపిస్తాయని.. అయితే మనం దీర్ఘకాలికంగా దృష్టిపెట్టి పనిచేయాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలు ఉత్తమ పెట్టుబడికి అనుకూల రాష్ట్రం కోసం శోధిస్తే దానికి సమాధానం తెలంగాణ అని వస్తుందన్నారు. సెర్చ్‌లో మొదటి లింక్ హైదరాబాద్ వస్తుందని సీఎం రేవంత్ అన్నారు. దీనిని తెలంగాణ రైజింగ్ అని పిలుస్తామని... 2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. 1 కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. గూగుల్ ఆఫీస్ పక్కన రెండున్నర ఎకరాల్లో స్వయం సహాయక సంఘాల మహిళల కోసం స్టాల్స్ ఏర్పాటు చేశామని.. రైతులను సంపన్నులుగా తయారు చేయడంతో పాటు సంతోషంగా ఉంచాలను కుంటున్నామని తెలిపారు. యువతలో నైపుణ్యాలు పెంచడంతో పాటు వారికి ఉపాధి కల్పించాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అందుకు గూగుల్ మద్దతు కావాలని.. తెలంగాణ రైజింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా కావాలని కోరుకుంటున్నామన్నారు. గూగుల్, హైదరాబాద్ పాత స్నేహితులన్నారు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గూగుల్ తన మొదటి కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. దాదాపు 7,000 మంది గూగుల్ ఉద్యోగులు నేడు హైదరాబాద్‌ను తమ ఇల్లుగా భావిస్తున్నా రన్నారు. విద్య, భద్రత, మ్యాప్‌లు, ట్రాఫిక్, స్టార్టప్‌లు, ఆరోగ్యం ఇలా అనేక రంగాలలో గూగుల్‌తో కలిసి పనిచేస్తున్నామన్నారు. గూగుల్ ఒక వినూత్న సంస్థ, తమది ఒక వినూత్న ప్రభుత్వమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించినట్లు చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వాలు ట్రాన్సజెండర్స్‌ని నిర్లక్ష్యం చేశాయన్నారు. జీహెచ్ఎంసీ కూడా వివిధ పనుల కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించుకుంటోందన్నారు. నాణ్యమైన విద్య తమ లక్ష్యమని.. ఇందుకోసం యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకువస్తున్నామని తెలిపారు. తెలంగాణలో ప్రతీ సంవత్సరం 1.10 లక్షల ఇంజనీర్స్ కాలేజ్‌ల నుంచి వస్తున్నారని... చాలా మంది విద్యార్థులకు నైపుణ్యం ఉండడం లేదన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు కోసం ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందరికీ ఆరోగ్యం తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇవే తన ప్రధాన ఆవిష్కరణలన్నారు. 'గూగుల్ లాగానే, నా ప్రభుత్వంలో భాగస్వాములైన మహిళలు, యువత, రైతులు, పేదలు, మధ్యతరగతి, సీనియర్ సిటిజన్లు, పిల్లలకు ఉన్నతమైన జీవన ప్రమాణాలు కల్పించాలని కోరుకుంటున్నాను. మనం కలిసి గొప్ప ప్రమాణాలను సృష్టిద్దాం. హైదరాబాద్‌లో మీ కొత్త సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు మరోసారి అభినందిస్తున్నాను. మేం గర్వపడేలా మీరు పనిచేస్తారని విశ్వసిస్తున్నాను' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఆసియా-పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత గూగుల్ మొదలుపెట్టిన రెండో సెంటర్ ఇది. ఇక ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఇది ఐదవది కావడం గమనార్హం. గతేడాది ఆగస్టులో సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, హైదరాబాద్‌లో ఈ సెంటర్ ఏర్పాటు చేయాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రతా వ్యవస్థలు, ఆన్‌లైన్ సేఫ్టీ టూల్స్‌ను అభివృద్ధి చేయడంలో ఇది కీలకంగా పనిచేయనుంది. ప్రపంచ నిపుణులు, పరిశోధకులు ఇందులో భాగమవుతారు. ఈ కేంద్రం ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్ర యువతకు లభించే అవకాశముంది. ఐటీ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకుపోతుందన్నది ఈ అభివృద్ధి సంకేతం.

## కేంద్రమంత్రి ఖట్టర్‌తో కిషన్ రెడ్డి భేటీ

మొదటిపేజీ తరువాయి..

శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల స్థితి గురించి చర్చించారు. మరీ ముఖ్యంగా హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ పనులకు కేంద్ర ప్రభుత్వ సహకారం అంశంపై చర్చ జరిగింది. మెట్రో ఫేజ్-2 కోసం తెలంగాణ ప్రభుత్వం పంపించిన డీపీఆర్ ఇటీవలే అందిందని ఖట్టర్ తెలిపారు. ఈ డీపీఆర్‌ను మంత్రిత్వశాఖ అధికారులు పరిశీలిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డీపీఆర్‌లో కేంద్ర ప్రభుత్వం చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుని ఈ డీపీఆర్ రూపొందించి ఉంటారని ఖట్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వాభివృద్ధికి కేంద్రం నిరంతరం సహకారం అందిస్తుందని ఆయన వెల్లడించారు.

## బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణ

మొదటిపేజీ తరువాయి..

మర్యాదపూర్వకంగా కలిసింది. బ్రహ్మోస్ ఏరోస్పేస్ ఎండీ / సీఈవో డా, జైతీర్థ ఆర్. జోషి, బ్రహ్మోస్ హైదరాబాద్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సూరంపూడి సాంబశివ ప్రసాద్, డీఆర్‌డీఎల్ డైరెక్టర్ జీ.ఎ. శ్రీనివాస మూర్తి, తదితరులు సీఎంతో భేటీ అయ్యారు. దేశంలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమని చెప్పారు.బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణకు తెలంగాణ, హైదరాబాద్‌ను ఎంచుకోవాలని, ప్రభుత్వం వైపు నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. సీఎం వాదనలపై బ్రహ్మోస్ ఏరోస్పేస్ బృందం సానుకూలంగా స్పందించింది. ఈ భేటీలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

## వెనుకడుగు వేసేదిలేదు

మొదటిపేజీ తరువాయి..

వేసేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు గురువారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌ని సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల నేతృత్వంలోని బృందం కలవనుంది. బుధవారం సాయంత్రం గోదావరి-బనకచర్లపై ఎంపిలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశానికి సిఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ఎంపిలు, బిజెపి ఎంపిలు డికె అరుణ, రఘునందన్ రావు, బిఆర్ఎస్ ఎంపి రవిచంద్ర, ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. పోలవరం-బనకచర్ల విషయంలో ఎపి విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తోందని అన్నారు. ఎపి రిపోర్టుపై స్పందించాలని కేంద్రం తమని అడిగిందని తెలిపారు. పూర్తిస్థాయి నివేదికను కేంద్రానికి సమర్పిస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు. తను, సిఎం ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర అభ్యంతరాలను తెలుపుతామని స్పష్టం చేశారు. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులకు పెద్ద దెబ్బ అని తెలిపారు. ఈ ప్రాజెక్టును పరిశీలించడం అంటే రాష్ట్ర హక్కులను కాలరాయడమే అని అన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును తిరస్కరించాలని కేంద్రానికి స్పష్టంగా చెప్పామని వెల్లడించారు. గోదావరి ట్రైబ్యునల్ అవార్డును బనకచర్ల ప్రాజెక్టు ఉల్లంఘిస్తుందని.. తెలంగాణకు అనుకూలమైన ఇచ్చంపల్లిని ఎపి వ్యతిరేకించిదని మండిపడ్డారు. అత్యవసరంగా పోలవరం ప్రాజెక్టు అథారిటీ సమావేశం ఏర్పాటు చేయాలని కోరామన్నారు. తెలంగాణ వాటా 968 టిఎంసిలలో కట్టుకొనే ప్రాజెక్టులను ఎపి వ్యతిరేకించిందని.. బనకచర్ల వల్ల మన వాటా జలాలకు కూడ భవిష్యత్తులో ఎదురుదెబ్బ తగులుతుందని అన్నారు. పూర్తయిన ప్రాజెక్టులకు అధిక కేటాయింపులను భవిష్యత్తులో ఎపి అడుగుతుందని పేర్కొన్నారు. దీనిపై కేంద్రానికి జనవరి 22న అభ్యంతరాలను చెప్పామన్నారు. అయితే ఎపి నుంచి డిపిఆర్ అందలేదని కేంద్రం సమాధానం ఇచ్చిందని తెలిపారు.



## ఇజ్రాయిల్ మూల్యం చెల్లించుకోక తప్పదు

మొదటిపేజీ తరువాయి..

చేసుకుంటే కోలుకోలేని నష్టం ఉంటుందన్న విషయం అమెరికన్లు తెలుసుకోవాలన్నారు. ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న పోరులో అమెరికా జోక్యం చేసుకుంటే అది పశ్చిమాసియాలో విస్తృత యుద్ధానికి దారితీస్తుందని ఇరాన్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి కూడా హెచ్చరించారు. ఘర్షణల నేపథ్యంలో తొలిసారి స్పందించిన ఆయన.. తమపై దాడులకు దీటుగా స్పందిస్తామన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్‌ను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఖమేనీ ఎక్కడ దాక్కున్నారో తమకు తెలుసని.. ఆయన సురక్షితంగా ఉన్నారని చెప్పారు. అయితే, ప్రస్తుతానికి ఆయన్ను చంపాలనుకోవడం లేదన్నారు. ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని, లేదంటే పరిస్థితులు తీవ్రంగా మారుతాయని ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో ఖమేనీ ఈ విధంగా స్పందించారు.

## మావోలకు మరో ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తీసుకురానున్నారు. కాల్పులు జరిగిన ప్రాంతానికి మారేడుమిల్లి సీఐ, దేవీపట్నం ఎస్సై, పోలీసు సిబ్బంది బయల్దేరారు. ఉత్తరాంధ్రలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా వెలిశాలకు చెందిన గాజర్ల రవి మృతి చెందాడు. ఈ ఘటనతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ ఉద్యమానికి ఊతమిచ్చిన వెలిశాల.. నేడు శోకసంద్రంలో మునిగింది. ఇదే గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. గాజర్ల రవి మృతి చెందడంతో కుటుంబసభ్యులు, బంధు మిత్రులు శోకసంద్రంలో మునిగారు. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమంలోకి వెళ్లిన గాజర్ల రవి అంచెలంచెలుగా ఎదిగారు. దళ సభ్యుడి స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల్లో ప్రతినిధిగా ఉన్నారు. గాజర్ల రవిపై 25 లక్షల రివార్డు ఉంది. పెత్తందార్ల వ్యవస్థకు వ్యతిరేకంగా తాడిత, పీడిత, బలహీన వర్గాల కోసం పోరుబాట ఎంచుకున్న వారిలో వెలిశాలలోని గాజర్ల కుటుంబం ఒకటి. కుటుంబంలోని అందరు కూడా అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమం వైపు అడుగులు వేశారు. గాజర్ల కుటుంబంలోని నలుగురు సోదరుల్లో ముగ్గురు అజ్ఞాతంలోకి వెళ్లారు. పెద్దవాడైన సమ్మయ్య సింగరేణిలో పనిచేసి పదవీ విరమణ చేసి హన్మకొండలో స్థిరపడ్డారు. ఆయనపై కూడా మావోయిస్ట్ సానుభూతిపరుడిగా ముద్రవేయడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మిగతా ముగ్గురు అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమంలో చేరి అజ్ఞాతంలోకి వెళ్ళారు. వీరిలో గాజర్ల సారయ్య అలియాస్ ఆజాద్.. 35 ఏళ్లకు పైగా మావోయిస్ట్ పార్టీలో పనిచేసి బుధవారం జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందారు. మరో సోదరుడు గాజర్ల అశోక్ అలియాస్ ఐతు కూడా అజ్ఞాతంలోనే ఉండి అనారోగ్య కారణాలతో జనజీవన స్రవంతిలో కలిశారు. పోరుబాట వీడి కొంతకాలం పాటు మీడియాలో చేరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి పనిచేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పరకాల నియోజకవర్గం నుంచి టికెట్ కోసం ప్రయత్నించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. అజ్ఞాతంలోనే ఉన్న మరొకరే గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్. నాలుగు దశాబ్దాల్లో అంచెలంచెలుగా కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2004 అక్టోబర్‌లో జరిపిన శాంతి చర్చల్లో మావోయిస్టు పార్టీ తరపున ప్రతినిధిగా గాజర్ల రవి అలియాస్ గణేశ్ ఉన్నారు.

## సాగునీటి ప్రాజెక్టులపై ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

÷ూష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌనం వహించడంపైన చర్చించనున్నారు. బీఆర్ఎస్ హయాంలో 90 శాతం పూర్తి అయిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కనబెట్టడంతో పాటు 2 పిల్లర్లు కుంగాయన్న సాకుతో మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను నాయకులకు కేసీఆర్ వివరిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంతో కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో లక్షల ఎకరాల్లో రైతులకు సాగునీరు అందకుండా పోతున్నది. రాజకీయ దురుద్దేశంతోనే అన్నదాతలపైన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కక్ష కట్టినట్లు వ్యవహరిస్తున్న నేపద్యంలో తదుపరి కార్యాచరణ పై చర్చించనున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండా ప్రభుత్వం చూపుతున్న అలసత్వం వలన తెలంగాణకు తీరని నష్టం కలుగుతుందని, ఈ అంశంలో ఉద్యమ కార్యాచరణకు బీఆర్ఎస్ ప్రణాళికలు సిద్ధం చేయనుంది. ఏడాదిన్నర కాలంగా తెలంగాణ రైతులను నిండా ముంచుతున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ఈ కీలక సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సమగ్రంగా చర్చించనున్నారు. ఈ క్రమంలో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం జరగనుంది. రైతుల కొరకు ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని నిర్ణయించారు. కాగా.. జూన్ 15న మాజీ మంత్రి హరీష్‌రావు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాసిన విషయం తెలిసిందే. గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అలాంటి వేళ.. తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం లేఖ రాశారు. గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్ట్ డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్ సమర్పించడం.. తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం చేశారు.



# వ్యవసాయ అధికారి నకిలీ ఎస్సీ సర్టిఫికెట్‌పై విచారణ జరిపించాలి

### కెవిపిఎస్ డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో వినతి



**కొమరంభీం జిల్లా ప్రతినిధి జూన్ 18 ప్రజాజ్యోతి :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న అధికారి నకిలీ ఎస్సీ సర్టిఫికెట్ తో ఉద్యోగం పొందారని అనేక ఆరోపణలు వస్తున్న క్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం.దినకర్ అధికారిపై విచారణ జరిపించాలని జిల్లా కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేయడం జరిగింది సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రకాశం జిల్లాకు చెందిన వ్యక్తి కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు తాను ఎస్సీ అని అందరి ఉన్నత అధికారులను నమ్మించి ప్రభుత్వ యంత్రాంగాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని అతని కులం పేరు ఎక్కడ ప్రస్తావించకుండా చాలా రహస్యంగా గోప్యంగా ఉంచుతూ తన అసలు కులం బయటపడకుండా కప్పిపుచ్చుతున్నారని నకిలీ ఎస్సీ గా చలామణి అవుతూ తన కిందిస్థాయి అధికారులను ఎస్సీ కులం పేరుతో దుర్భాషలాడుతున్నారని విన్నవించారు అయితే తాను హరిజన ఎస్సీ అంటూ రాష్ట్రంలో ఉన్న అధికారులను తప్పుతోవ పట్టిస్తున్నాడు సదురు అధికారి ఒకే చోట పది సంవత్సరాల పైగా విధులు నిర్వహిస్తూ ఎప్పుడు కూడా తన విధుల్లో భాగంగా ఫీల్డ్ విజిట్‌కి వెళ్ళిన దాఖలాలు లేవు పైగా క్రింది స్థాయి పనిచేసే ఉద్యోగాలపై తన పెత్తనం చెల్లాయిస్తూ మానసికంగా భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అధికారిపై పూర్తి విచారణ జరిపించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వాటితోపాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని జిల్లా కలెకటేరట్‌లో వినతిపత్రం అందజేశారు.

# మిషన్ భగీరథ నీరు కలుషితం

- గత నెల రోజులుగా నల్లాల్లో ఎర్రటి రంగులో తాగునీరు సరఫరా
- బిందెల అడుగున పేరుకుంటున్న బురద - ఎలా తాగాలని ప్రశ్నిస్తున్న జనాలు



**రామకృష్ణాపూర్, జూన్ 18,(ప్రజాజ్యోతి) :** ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికీ తాగునీటిని అందిస్తున్నారు. గత నెల రోజుల నుండి మిషన్ భగీరథ కింద సరఫరా చేస్తున్న తాగునీరు పూర్తిగా కలుషితంగా రంగు మారి వస్తుండడంతో క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం సమీపించక ముందే నీరు మురికిగా మరుతూ తాగడానికి ఏమాత్రం పనికి రాకుండా పోతోందని మురికి నీటితో పాటు బిందెలు సంపుల్లోని అడుగుభాగంలో బురద పేరుకుంటున్నదని స్థానిక మహిళలు తెలిపారు.చాలా మంది మిషన్ భగీరథ నీటినే తాగుతున్నారని, ఉన్నట్టుండి భగీరథ నీరు వాడుకోవడానికి సైతం వీలు లేనంత మురికిగా వస్తున్నాయని,ఇలాంటి మురికినీరు తాగితే ఎలాంటి వ్యాధులు సోకుతాయోనని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.ఇకనైన అధికారులు స్పందించి కలుషిత నీరు సరఫరా కాకుండా చూడాలని కోరుతున్నారు. బురద నీరు వస్తోంది: వినోద, గృహిణి, గణేష్ నగర్ గత నెల రోజుల నుండి నల్లాల్లో మొత్తం నీరు బురద రంగులో వస్తుంది. బిందెల్లో అడుగు భాగంలో మొత్తం బురద పేరుకుంటున్నది. చూడటానికే భయంకరంగా వస్తున్నాయి. నీరు తాగడానికి ఏమాత్రం పనికి రాకుండా పోతున్నాయి.అధికారులు స్పందించి పరిశుభ్రమైన తాగునీటిని సరఫరా చేయాలి.

**మురికినీటితో ఇబ్బందులు పడుతున్నాం :** భారతి, గృహిణి, కనకదుర్గ కాలనీ నల్లాల్లో తాగునీరు ఎర్రటి రంగులో వస్తోంది. చివరకు వేడి చేసి వడపోసినా నీరు రంగు మారడం లేదు. ఇలాంటి మురికి నీటిని తాగితే ఎలాంటి వ్యాధులు వస్తాయె తెలియని పరిస్థితి నెలకొన్నది. చివరకు వాడుకోవడానికి సైతం ఇబ్బందిగా ఉంది. తాగునీరు కలుషితం కాకుండ చర్యలు తీసుకోవాలి.

# సిపిఐ జిల్లా మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ



**రామకృష్ణాపూర్, జూన్ 18,(ప్రజాజ్యోతి) :** మంచిర్యాలలో జరగనున్న సీపీఐ జిల్లా 4వ మహాసభల పోస్టర్లను బుధవారం రామకృష్ణాపూర్ సిపిఐ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 21, 22వ తేదీలలో మంచిర్యాల జిల్లా నాలుగో మహాసభలు మంచిర్యాలలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొని ప్రసంగించేదరని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చినటువంటి వాగ్దానాలు అమలుపరచాలని, ఈ మహాసభలో తీర్మానాలు చేస్తూ ప్రజాపోరాటాలు ఉధృతం చేస్తూ ప్రజల మౌలిక సదుపాయాల కోసం నూతన బొగ్గు గనులను పునరుద్ధరణ, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని, ఇన్కంటాక్స్ యాజమాన్యమే భరించాలని తదితర అంశాలపై మహాసభలో చర్చలు జరిపి తీర్మానాలను,చేయడం జరుగుతుందన్నారు. జూన్ 21న సాయంత్రం భారీ ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు ప్రజలు, కార్యకర్తలు, ప్రజా సంఘాలు, యూనియన్, విద్యార్థి, యువజన, మహిళా సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు నక్క వెంకట స్వామి, కదండి సాంబయ్య, మాదాసు శంకర్, మారేపల్లి రవి, మామిడి గోపి, గాజుల మణెమ్మ, ఏనుగుల చిరంజీవి, కరుకూరి రాయలింగు, మద్దెల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీబీఎస్ఈ స్కూల్లో చదువుకునే విద్యార్థుల కోసం బస్సు ఏర్పాటు చేయాలి

- సిఐటియు ఆధ్వర్యంలో జిఎం దేవేందర్‌కి వినతి పత్రం అందజేత



**రామకృష్ణాపూర్, జూన్ 18, (ప్రజాజ్యోతి) :** రామకృష్ణాపూర్ నుండి మంచిర్యాలలో సీబీఎస్ఈ స్కూల్లో చదువుకునే కార్మికుల పిల్లల కొరకు ఏర్పాటు చేయాలని ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం జిఎం దేవేందర్‌కి వినతి పత్రం అందజేసారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గోదావరిఖని, ఎస్.టి.పి.పిలలో ఏర్పాటు చేసిన యాజమాన్యం మందమరి ఏరియాలో మాత్రం ఏర్పాటు చేయడం లేదని గత నెలలో కార్మికులు కార్మికుల కుటుంబ సభ్యులు అందరూ కలిసి వినతి పత్రం అందించిన యాజమాన్యం ఇప్పటివరకు స్పందించడం లేదని అన్నారు. పాఠశాలలు ప్రారంభమవుతున్నందున కార్మికుల పిల్లల కొరకై స్కూల్ బస్సును ఏర్పాటు చేయాలని వినతి పత్రం ద్వారా కోరడం జరిగిందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు సీబీఎస్ఈ సిలబస్ కొరకు స్కూల్ ఫీజులతో పాటు స్కూల్ బస్సుల ఫీజులు కూడా అధికంగా వసూలు చేస్తున్నందున ఇప్పటికే అధిక ఆదాయపన్నుతో నష్టపోతున్న విషయాన్ని సానుకూల దృక్పథంతో అర్థం చేసుకొని ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న యాజమాన్యం తమ రక్తాన్ని సంస్థ కోసం ధారపోస్తున్న కార్మికుల యొక్క పిల్లల సంక్షేమార్థం ఆలోచించి త్వరగా స్కూలు కోసం ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎస్ వెంకట్ స్వామి, తన్వీర్ హుస్సేన్. ఎండి షఫీవుద్దీన్ పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలను విక్రయించిన, వినియోగించిన వారిపై కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే







**కొమరంభీం జిల్లా ప్రతినిధి జూన్ 18 ప్రజాజ్యోతి :** జిల్లాలో మాదకద్రవ్యాలను విక్రయించిన, వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్.పి. కాంతిలాల్ సుభాష్ పాటిల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి మాదకద్రవ్యాల నివారణపై పోలీస్, రెవెన్యూ, సంక్షేమ, విద్య, వైద్య ఆరోగ్య, రవాణా, గిరిజన సంక్షేమ, పంచాయితీ రాజ్, వ్యవసాయ, అటవీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగాలు జరగకుండా అధికారులు సమన్వయంతో వ్యవహరించి కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో గంజాయి సాగు చేయకుండా అధికారులు పర్యవేక్షించాలని, ఎవరైనా గంజాయి సాగు చేసినట్లయితే వారిని గుర్తించి వారికి ప్రభుత్వ పరంగా లభించే పథకాల లబ్ధిని రద్దు చేయాలని తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలు, కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని, విద్యాసంస్థల పరిసరాలలో గల కిరాణా దుకాణాలు, పాన్ టేలాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. సరిహద్దు జిల్లా అయినందున పక్క రాష్ట్రం నుండి వచ్చే వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేయాలని, ఆటో, లారీ డ్రైవర్లు, కూలీలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మందుల దుకాణాలలో మత్తుపదార్థాలకు సంబంధించిన విక్రయాలపై తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 26వ తేదీన అంతర్జాతీయ డ్రగ్స్ డే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు మహిళ సంఘాలతో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ర్యాలీలు నిర్వహించాలని, నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. జిల్లా ఎస్. పి. మాట్లాడుతూ వచ్చే 2 నెలలలో పోలీస్ కళాజాత బృందం వారిచే జిల్లాలలో ప్రతి సోమవారం గురువారం మాదకద్రవ్యాల నిర్మూలనపై కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా గంజాయి ఇతర మాదక ద్రవ్యాలను విక్రయించిన, వినియోగించిన వారిని గుర్తించి వారిపై పి.డి. యాక్టు కేసులు నమోదు చేస్తామని తెలిపారు. జిల్లాలో గంజాయి రవాణా వినియోగంపై ప్రత్యేక నిఘా నిర్వహిస్తామని, సరిహద్దు ప్రాంతాలలో విస్తృత తనిఖీలు చేపడతామని, అధికారుల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, జిల్లా రవాణా అధికారి రామ్ చందర్ జిల్లా మాధ్యమిక అధికారి కళ్యాణి వ్యవసాయ విద్య, ఆబ్కారీ జాతీయ రహదారులు డ్రగ్స్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వ్యయ నియంత్రణ చర్యలకు జాతీయ స్థాయి గుర్తింపు

- ప్రతిష్టాత్మక ఐసీఎంఏఐ పురస్కారానికి ఎంపిక
- మెగా పరిశ్రమల విభాగంలో మూడో బహుమతి కైవసం
- ఈ నెల 23న ఢిల్లీలోని విజ్ఞాన భవన్లో ప్రదానం
- సంస్థ సీఎండీఎన్.బలరామ్ హర్షం



**రామకృష్ణాపూర్, జూన్ 18,(ప్రజాజ్యోతి) :** సింగరేణి అవలంబిస్తున్న వ్యయ నియంత్రణ చర్యలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. దేశంలో పార్లమెంటు చట్టం క్రింద ఏర్పడిన చట్టబద్ధ ప్రతిష్టాత్మక సంస్థ అయిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఎంఏఐ) వారు ఏటా ప్రదానం చేసే జాతీయ స్థాయి పురస్కారానికి సింగరేణి ఎంపికైంది. సింగరేణి అనుసరిస్తున్న వ్యయ నియంత్రణను ప్రశంసిస్తూ మెగా పరిశ్రమల విభాగంలో ఐసీఎంఏఐ తృతీయ బహుమతికి ఎంపిక చేసినట్లు ఐసీఎంఏఐ పేర్కొంది. 2024 సంవత్సరానికి గాను నేషనల్ అవార్డు ఫర్ ఎక్స్ లెన్స్ ఇన్ కాస్ట్ మేనేజ్మెంట్లో తృతీయ బహుమతికి సింగరేణిని ఎంపిక చేసినట్లు ఐసీఎంఏఐ అధ్యక్షులు సి.ఎం.ఎ. బిభూతి భూషణ్ నాయక్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, నేషనల్ కంపెనీ లా అప్పిలెట్ ట్రిబ్యూనల్ ఛైర్పర్సన్ జస్టిస్ ఎస్.జె. ముఖోపాధ్యాయ నేతృత్వంలోని న్యాయ నిర్ణేతల బృందం సింగరేణికి మూడవ బహుమతికి ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 23వ తేదీన సాయంత్రం ఢిల్లీలోని విజ్ఞాన భవన్లో బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. అదే రోజు ఉదయం విజ్ఞాన భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొనే 12వ జాతీయ విద్యార్థుల స్నాతకోత్సవంలో బహుమతి గ్రహీతలు కూడా పాల్గొనాల్సిందిగా కోరారు. ప్రభుత్వ సంస్థల్లో మెగా పరిశ్రమల విభాగంలో అనేక పరిశ్రమలు ఉండగా వీటిలో ఖర్చు నియంత్రణలో సింగరేణి సంస్థకు మూడో స్థానం లభించడం పట్ల ఛైర్మన్ ఎన్. బలరామ్ తన సంతోషం వ్యక్తం చేశారు. ఇది సింగరేణి ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషికి లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు. ఛైర్మన్, డైరెక్టర్ ఫైనాన్స్ గా ఏడు సంవత్సరాలుగా విశేష సేవలు అందిస్తున్న ఎన్. బలరామ్ ఖర్చు నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆర్థికపరమైన అంశాల్లో పలు సంస్కరణలను తీసుకొచ్చారు. ముఖ్యంగా ఉత్పత్తి ఖర్చులు తగ్గించడం కోసం పలు రకాల చర్యలు తీసుకున్నారు. బొగ్గు, ఓవర్ బర్డెన్ తొలగింపులో తీసుకున్న ఆర్థిక వెసులుబాటు చర్యలు ఉత్పత్తి, ఉత్పాదకతలు పెంచడానికి ఎంతగానో దోహదపడ్డాయి.భారీ యంత్రాలకు కావలసిన విడి భాగాలను గతంలో ఇబ్బడి ముబ్బడిగా కొంటుండేవారు, అయితే స్పేర్ పార్ట్శ్ను కచ్చితంగా ఎన్ని అవసరమో అంచనా వేసి అన్ని మాత్రమే కొనడం వల్లన భారీ వ్యయ నియంత్రణ సాధించగలిగారు. ఇవే కాకుండా ప్రతీ విభాగంలో వృథాను అరికట్టారు. గనుల వారీగా వ్యయ నియంత్రణ చర్యలు చేపట్టారు. ఇది మంచి ఫలితాలను ఇచ్చింది. వీటన్నిటికన్నా ముఖ్యంగా సింగరేణి సంస్థలోని అన్ని రకాల ఆర్థిక వ్యవహారాలను ఎస్.ఎ.పి ద్వారా నిర్వహించడం వల్ల దుబారాకు అవకాశం లేకుండా, అన్ని వ్యవహారాలు పారదర్శకంగా నిర్వహించబడుతున్నాయి.బొగ్గు అమ్మకాలు, సింగరేణికి కావలసిన యంత్రాలు, వస్తువుల కొనుగోళ్లు, సింగరేణి పొందే సేవలు , కార్మికుల జీత భత్యాలు, అలవెన్స్ లు, బోనస్ లు, ఇలా కీలకమైన విభాగాల్లో అన్ని రకాల ఆర్థిక లావాదేవీలను ఎస్.ఎ.పి ద్వారా నిర్వహిస్తూ పెద్ద ఎత్తున వ్యయ నియంత్రణ సాధించబడింది

# చేయూత పింఛన్ లబ్ధి పొందే ప్రతి ఒక్కరిపై అధికారులు అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే





**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 18 ప్రజాజ్యోతి :** ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్ లబ్ధి పొందే ప్రతి లబ్ధిదారుడిపై పంచాయతీ కార్యదర్శులు బిల్ కలెక్టర్లు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చేయూత పించనుపై మున్సిపల్ కమిషనర్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండల పంచాయతీ అధికారులు పంచాయతీ కార్యదర్శులు బిల్ కలెక్టర్లకు నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, సెర్ప్ డైరెక్టర్ గోపాల్ రావులతో కలిసి హాజరయ్యారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమైనదని ప్రతి పథకంలో వారి భాగస్వామ్యం చాలా అవసరమని అన్నారు. పేదవారికి అందిస్తున్న చేయూత పింఛన్ ప్రతి లబ్ధిదారుడికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని చనిపోయిన పింఛనుదారుడు స్థానంలో కుటుంబ సభ్యులలో అర్హులైన వారికి మంజూరుపై పరిశీలన జరిపి ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. 21 రకాల దివ్యాంగ పరీక్షలు సదరన్ క్యాంపులలో నిర్ధారించడం జరుగుతుందని పించను ఎంపికలో దరఖాస్తుదారుడి ఆర్థిక పరిస్థితి పరిశీలించాలని తెలిపార. 30వ తేదీ వరకు గిరిజన గ్రామాలలో ప్రధానమంత్రి జుగా పథకం క్రింద నిర్వహిస్తున్న శిబిరాలకు పంచాయతీ కార్యదర్శులు హాజరై గిరిజనులకు ఆధార్ కార్డులు ఉపాధి హామీ జాబ్ కార్డులు లేని వారిని గుర్తించాలని గిరిజనులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి రోగనిర్ధారణ చేసి అవసరమైన మందుల చిట్లు అందించాలని తెలిపారు వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని గ్రామాలలో ప్రతి ఇంటింటికి మొక్కలు అందజేయాలని గ్రామాలలో ఉన్న ఖాళీ ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాలలో రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా అర్హులైన పేదవారిని గుర్తించి ఎంపిక చేయాలని ఎంపికైన ప్రతి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం ప్రారంభించేలా వారిని సన్నద్ధం చేయాలని తెలిపారు ప్రతి సోమవారం ఇండ్ల నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారుల ఖాతాలలో నిధులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని గ్రామాలలో పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని దోమల వృద్ధిని నివారించేందుకు నీటి నిలువ ప్రాంతాలు మురుగు కాలువలలో దోమల మందు పిచికారి చేయాలని దర్గత రహదారులలో గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు 26వ తేదీన ప్రపంచ డ్రగ్ డే ను పురస్కరించుకొని ప్రజలు యువతకు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలను వివరిస్తూ ర్యాలీలు నిర్వహించి ప్రతిజ్ఞ చేయించాలని తెలిపారు భారీ వర్షాలు కురిసే సమయంలో వాగులు వంతెనలు దాటకుండా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ఆయా ప్రభావితం ప్రాంతాలలో బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర చాలా కీలకమైనదని పంచాయతీ కార్యదర్శులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025 కార్యక్రమం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి లక్ష్మీనారాయణ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్ హుస్సేన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం

- పదేళ్ల పాలన బిఆర్ఎస్‌ను నిలదీయండి
- ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్





**ఖానాపూర్ జూన్ 18 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతి పేదవాడికి అందేలా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. బుధవారం ఉట్నూర్ మండలంలోని శాంతినగర్, ఫకీర్ గుట్ట కాలనీల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో 32 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేదల సొంతింటి కలలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూపాయి 500 వందలకే గ్యాస్,10 లక్షల ప్రమాద భీమా,రైతు భరోసా, రాజీవ్ యువ వికాసం పథకం కింద లోన్లు అందిస్తున్నామని తెలిపారు . ప్రతిపక్ష పార్టీలు ప్రజా ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని,ప్రజలెవరూ అసత్య ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ 10 ఏళ్లపాటు ఏం చేసిందో బిఆర్ఎస్ నాయకులను నిలదీయాలని పిలుపు నిచ్చారు.ప్రజా ప్రభుత్వం సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం
- ఖానాపూర్ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నాం
- ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ జూన్ 18 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పేదోడి సంతింటి కళను సాకారం చేయడంలో ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.బుధవారం ఖానాపూర్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో 86 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ధృవీకరణ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.అర్హులైన ప్రతి పేదవాడికి ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని అన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందని, ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇండ్లు అందేలా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఖానాపూర్ పట్టణ అభివృద్ధి పరిచేందుకు కోట్ల రూపాయలను మంజూరు చేసి, ప్రతి వార్డులో నీటి సదుపాయం, రోడ్డు, డ్రైనేజీలను నిర్మించామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను మంజూరు చేశారని అన్నారు. ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని పేర్కొన్నారు.బిఆర్ఎస్, బీజేపీ నాయకులు ప్రజా ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని,తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.అనంతరం పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ అధికారులు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు పెండింగ్ బకాయిలు చెల్లించాలి

– ఎమ్మార్పీఎస్ గద్వాల్ జిల్లా కో-కన్వీనర్ గంజిపేట పరుశురాం



గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 18:దళిత,గిరిజన పేద పిల్లలు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా చదివేందుకు ప్రవేశపెట్టిన బెస్ట్ అవైలబుల్ పథకం కింద ఏటా తెలంగాణ రాష్ట్రంలో సుమారు 26 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని ఎమ్మార్పీఎస్ గద్వాల్ జిల్లా కో కాన్వీనర్ గంజిపేట పరుశురాం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే 2023-24, 2024-25 ఆయా పాఠశాలలకు ఫీజు కింద రూ.154 కోట్ల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసికొని పెండింగ్ లో ఉన్న బకాయిలాను త్వరగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గట్టు మండలం అధ్యక్షుడు బలిగేరి ఏసన్న మాదిగ, జిల్లా నాయకుడు వినోద్ మాదిగ,బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కారం చేయండి

జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి







దేవరకద్ర జూన్ 18 ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి సత్వరమే పరిష్కారం చేసినందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి కోరారు. బుధవారము మండల కేంద్రంలో స్థానిక పాత ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన భూ భారతి రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెవెన్యూ సదస్సులో ఎన్ని దరఖాస్తులు వచ్చాయని వాటిలో ఎన్ని పరిష్కారం చేశారని అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు. వచ్చిన దరఖాస్తులన్నీ కూడా పరిశీలించి సమస్యను పరిష్కారం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. అదేవిధంగా యుపిఎస్ పాఠశాలను కూడా కలెక్టర్ సందర్శించారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకం సక్రమంగా ఉన్నదా లేదా అని ఆమె విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరూ కూడా పాఠ్య పుస్తకాలు దుస్తులు వచ్చాయా లేదా అని అక్కడున్న కొంతమంది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అన్ని సక్రమంగా అందాయని విద్యార్థులు తెలిపారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ కృష్ణయ్య, ఉప తాసిల్దార్ దీపిక, ఆర్ ఐ శరత్ నాయక్, భక్త రాజు నరసింహులు రామకృష్ణారెడ్డి సంతోష్ నరసింహ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు బేళ్లను సందర్శించిన బాసు హనుమంతు నాయుడు



గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 18:గద్వాల నియోజకవర్గం గట్టు మండలం మిట్టదొడ్డి, చాగదోన, ముచ్చోనిపల్లి, తుమ్మలపల్లె గ్రామాలకు చెందిన దాదాపు 80 మంది రైతుల 1000- 1100 ల %శ్రీ%పొగాకు బేళ్లను గత 2 నెలల నుంచి కంపెనీ వారు కొనకపోవడంతో తెలపడంతో వెంటనే మిట్టదొడ్డి ఆశ్రమం దగ్గరకు వెళ్ళి,రైతులు పార్టీ నాయకులతో కలిసి, గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు సందర్శించారు కంపెనీ యజమాని సునీల్ తో చారవాణి ద్వారా మాట్లాడి వెంటనే పొగాకు బేళ్లు కొనుగోలు చేయాలని సూచించారు వెంటనే కంపెనీ వారు స్పందిస్తూ మీసూచన మేరకు తప్పకుండా 10-15 రోజుల్లో కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులు పండించిన పొగాకు పంట ను గత రెండు నెలల నుంచి కంపెనీ వారు కొనకపోవడం ఏమిటిఅని ప్రశ్నించారు కంపెనీలు, వ్యాపారులు,దళారులు అంతా కలిసి రైతులను నిండా ముంచేస్తున్నారు అని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎల్లందొడ్డి రాజునాయుడు,మద్దిలేటి, రాజు,నల్లగట్టు రాముడు,ఈరన్న,ఉరుకుందు, నరసింహులు, గోవిందు, వినోద్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరటం అనేది ఉపాధ్యాయుల గొప్ప విజయం

– విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను అందజేత

– ఉపాధ్యాయులను అభినందిందించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





వనపర్తి ప్రతినిధి, జూన్ 18 (ప్రజా జ్యోతి): ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోడానికి చేరటం అనేది ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల గొప్ప విజయమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అభినందించారు. బుధవారం వనపర్తిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, వల్లభ్ నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులను జిల్లా కలెక్టర్ తన చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించిన వివరాలు, కొత్తగా పాఠశాలలో ప్రవేశం పొందిన వివరాలను ప్రధానోపాధ్యాయుని అడిగి తెలుసుకున్నారు. గోపాల్ పేట మండలం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న భాస్కర్ నాయక్ తన కుమారుణ్ణి ప్రైవేట్ పాఠశాల నుండి తీసి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రవేశం కల్పించారని అదేవిధంగా ఇతర ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు తమ పాఠశాలల్లో ప్రవేశం తీసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ తాము చదువులు చెప్పే ప్రభుత్వ పాఠశాలల పై నమ్మకం ఉంచి తన అబ్బాయిని ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం కల్పించిన గోపాల్ పేట ఉపాధ్యాయుడు భాస్కర్ నాయక్ ను అభినందించారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు మారే విధంగా నమ్మకాన్ని పెంచుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు అభినందించారు. తల్లిదండ్రులు, విద్యార్థుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులకు ప్రణాళికబద్ధంగా నాణ్యమైన విద్యను అందించి ప్రయోజకులను చేయాలని సూచించారు. అనంతరం జిల్లా గ్రంథాలయంలో జరుగుచున్న మౌలిక వసతుల మరమ్మతు పనులు, లైబ్రరీలో చదువుకుంటున్న విద్యార్థులను కలెక్టర్ గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ తో కలిసి పరిశీలించారు. జిల్లా విద్యా శాఖ అధికారి మొహమ్మద్ అబ్దుల్ ఘని, సి.యం. ఒ యుగంధర్, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతన్నకి భరోసా కల్పించిన ప్రభుత్వం

– రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమ

– రైతు సంక్షేమంలో మరో అడుగు – హర్షం వ్యక్తం చేస్తోన్న రైతన్నలు

– రైతు భరోసా నిధుల విడుదల జిల్లాలో నేటి వరకు

2,14,347 మంది రైతులకు రూ.175.93 కోట్ల పెట్టుబడి సాయం

– నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జోన్ 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి) వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన జిల్లాలోని చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా సాయంతో జిల్లా రైతాంగానికి వ్యవసాయ సాగుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసుకోవడానికి ఎంతో మేలు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చిన్న, సన్నకారు రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం రైతుభరోసా పథకం లో భాగంగా పంట పెట్టుబడి సాయం అందిస్తున్నదని,జిల్లా వ్యాప్తంగా ఉన్న 3 లక్షల 34 వేల 835 మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి జిల్లాలో 429, కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాలో డబ్బులు చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వానాకాలం కి సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో ,2025-26 వానాకాలం సీజన్ కు బుధవారం సాయంత్రం వరకు జిల్లాలోని 2,14,347, మంది రైతుల ఖాతాలలో రూ. 175,93,75,635, కోట్ల నిధులు ఇప్పటికే జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని అన్నారు. రానున్న వారం రోజుల్లో నాగర్ కర్నూలు జిల్లాలో వ్యవసాయ భూమి కలిగిన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా సహాయం క్రింద ఎకరానికి ఆరు వేల రూపాయల చొప్పున చెల్లింపు ప్రక్రియలు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో మిగిలిన రైతులకు ఇంకో వారము రోజులలో నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయటం జరుగుతుందని, కావున ఇంకా బ్యాంకు అకౌంటు ఎటువంటి తప్పులు వున్నా లేదా కొత్తగా పాస్ బుక్ జారి అయినను అవసరమగు పత్రాలను సంబందిత వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులను ఈనెల 20వ లోగా సంప్రదించి అందజేయాలని కలెక్టర్ రైతులను కోరారు. కావున రైతులు ఎటువంటి అపోహలకు తావివ్వకుండా రైతు భరోసా నిధులు జమ చేసే వరకు వేచి వుండాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ఈ నిధులు అందించబడటంతో రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా పథకం రైతులకు ఆర్థిక భద్రత కల్పించి వ్యవసాయ రంగంలో స్థిరమైన అభివృద్ధికి దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## అంగన్వాడి సెంటర్‌లో చిన్నారులకు అక్షర అభ్యాసం చేసిన లైఫ్ చేంజ్ ఫౌండేషన్ చైర్మెన్





గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 18: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గంజిపేట కాలనిలో బుధవారం అంగన్వాడి సెంటర్లో చిన్నారులకు 30 పలకలు పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడీ టీచర్ తలిదండ్రుల సమక్షంలో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా లైఫ్ చేంజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పరుశరాముడు మాట్లాడుతూ 3 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించండి ప్రైవైట్ స్కూల్ కి దీటుగా అంగన్వాడీ స్కూల్ పనిచేస్తున్నాయి పిల్లలను ఇంటి దగ్గర ఉంచుకోవదు ప్రభుత్వం కల్పిస్తున అవకాశాలను సద్వినియోగం చేసుకోండి అని తెలియజేశారు. పిల్లల చదువు విషయంలో నిరుపేద పిల్లలకు మా సంస్థ ప్రోత్సాహం కలిగిస్తుంది స్కూల్ నోట్ బుక్స్ బ్యాగ్స్ అందజేస్తాము అని తెలియజేశారు. అనంతరం అంగన్వాడీ టీచర్ పుష్ప గారు మాట్లాడుతూ మన అంగన్వాడి సెంటర్ శిశువులకు దేవాలయం లాంటిది అన్నారు. నూతన శిశువులను అంగన్వాడి సెంటర్కు అలవడి చేసుకునే బాధ్యత మాపై 100% ఉంటుందని అన్నారు. శిశువులకు ప్రతి సంవత్సరం అక్షర అభ్యాసం జరపాల్సిందే అన్నారు.చిన్న శిశువులను మూర్తిమత్వ భావాలు సృజనాత్మకత అలాగే ఆట పాటతో అలంకరించే విద్యా ప్రమాణాలతో పిల్లలకు నేర్పుతామని వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ శిశువులకు,బాలింతలకు, కిశోర బాలికలకు,ఆహార పదార్థాలు,పాలు,గుడ్డు, అన్నం,అందజేస్తునాము అన్నారు.ఈ కార్యక్రమంలో లైఫ్ చేంజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పురుషరాముడు మరియు అంగన్వాడీ టీచర్ చిన్నారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మధుమేహం క్షయ వైద్య పరీక్షలు పూర్తి చేసి ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలి

– వైద్య శాఖ అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి ప్రతినిధి, జూన్ 18 (ప్రజా జ్యోతి): జిల్లాలోని మధుమేహం, క్షయ వ్యాధిగ్రస్తులను వైద్య పరీక్షలు పూర్తి చేసి వివరాలు ప్రత్యేక యాప్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య శాఖ అధికారులతో ఎన్.సి.డి., క్షయ వ్యాధి, గర్భిణుల ఏ ఎన్.సి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మొదటి విడత 5 ప్రాథమిక కేంద్రాల పరిధిలో నిర్వహించిన మధుమేహం హెచ్.బి. 1 వైద్య పరీక్షలు ఎంతమందికి నిర్వహించారనీ, వారి వివరాలు, నివేదికలు ఆన్లైన్ యాప్ లో నమోదు ప్రక్రియ ఎంతవరకు వచ్చిందనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మధుమేహం వ్యాధి లక్షణాలు గుర్తించిన 19,300 మంది అందరికీ హెచ్.బి 1 వైద్య పరీక్షలు నిర్వహించి వారి వివరాలు ఫోన్ నెంబర్ తో సహా ప్రత్యేక యాప్ లో పొందుపర్చాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని 594 మంది క్షయ వ్యాధిగ్రస్తుల వివరాలు సైతం యాప్ లో నమోదు చేయాలన్నారు. చాలా మంది గర్భిణులు ఏ ఎన్ .సి. చెకప్ లకు, వైద్య పరీక్షలకు ఎప్పుడు వెళ్లాలనే విషయాలు తెలియడం లేదని అదేవిధంగా చిన్న పిల్లలకు ఏ టీకా ఎప్పుడు ఎక్కడ తీసుకోవాలో తల్లులకు తెలియడం లేదన్నారు. గర్భిణీలు, 5 సంవత్సరాల లోపు పిల్లలకు ఏ టీకా ఎప్పుడూ వేయించాలనే వివరాలు పిల్లల తల్లులకు ప్రతినెల వారి మొబైల్ కు సంక్షిప్త సమాచారం వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రోగ్రాం అధికారిని ఆదేశించారు. వారి పూర్తి వివరాలు ఎక్సెల్ షీట్ లో నమోదు చేయాలని సూచించారు. పాఠశాలలు ప్రారంభం అయ్యాయని, ఆర్.బి.ఎస్. కె ద్వారా పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, అదేవిధంగా పాఠశాలల్లో ఉపాధ్యాయులు, వంట చేసే వారికి ఇతర పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. రామచంద్ర రావు, డా. పరిమళ, తదితరులు పాల్గొన్నారు.

### కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం



అడ్డాకుల .జూన్ 18 (ప్రజా జ్యోతి) అడ్డాకుల మండలంలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. మండల కేంద్రానికి 47 ఇండ్లు మంజూరు అయ్యాయి. ఇందులో భాగంగా బుధవారం అడ్డాకుల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు పంచాయతీ కార్యదర్శి సరస్వతి, కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట శ్రీహరి, సీనియర్ నాయకులు హరిజన్ రాములు, డిసిసి కార్యదర్శి విజయ మోహన్ రెడ్డి, మదనాపురం మార్కెట్ కమిటీ సభ్యులు శేఖర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు హనుమంతు, నాయకులు కొటాల వేగనాథ్, బుచ్చన్న గౌడ్, జేమ్స్, మోహన్, నాయకులు పాల్గొన్నారు.

### పౌర హక్కుల సంఘం నాయకులను అరెస్ట్

– ఇటిక్యాల పోలీస్ స్టేషన్‌కు తరలింపు




అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 18: జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల పరిధిలోని పెద్ద ధన్వాడ గ్రామానికి పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు వెళుతుండగా సమాచారం తెలియడంతో పోలీస్ వారు బుధవారం ఉదయం11గంటలకు ఎర్రవల్లి చౌరస్తాలో ముందస్తు అరెస్టు చేయడం జరిగింది,అరెస్ట్ అయిన వారు పౌర హక్కుల రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మన్,ప్రధాన కార్యదర్శి నారాయణరావు,ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎండి సుభాన్,ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కా బాలయ్య,వెంకటేష్ మరియు లక్ష్మి నారాయణల ను అరెస్టు చేసి ఇటిక్యాల పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.

### గద్వాల్ మండల బీఎస్పీ అధ్యక్షుడుగా గుర్రం గడ్డ శివ

బహుజన సమాజ్ పార్టీ గద్వాల్ నియోజకవర్గం అధ్యక్షుడు బందారి రాజు



గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 18: జోగులాంబ గద్వాల్ జిల్లా బీఎస్పీ నియోజకవర్గం అధ్యక్షుడు బందారి ఎస్, రాజు మాట్లాడుతూ.. బహుజనులకు రాజ్యాధికారం కోసం కొట్లాడే పార్టీ ఏదయినా ఉంది అంటే అది కేవలం బహుజన సమాజ్ పార్టీ మాత్రమే అని అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీలు, మైనార్టీలు,అగ్రకుల ఆధిపత్య పార్టీల జెండాలు మోయడం బంద్ చేసి బహుజన సమాజ్ పార్టీలో చేరి మహనీయుల ఆశయాల కోసం పోరాటం చేద్దాం రండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బిఎస్పీ దరూర్ మండలం ప్రధాన కార్యదర్శి దేవన్న,వరుణ్ పాల్గొన్నారు.

### సమ్మెను కార్మికులు జయప్రదం చేయండి




దేవరకద్ర జూన్ 18 ప్రజా జ్యోతి జాతీయ కార్మిక సంఘాల నాయకత్వత వచ్చేనెల జులై 9న జరిగే సమ్మెను కార్మిక సంఘాల నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యు సి ఐ జిల్లా అధ్యక్షులు దేవదానం కోరారు. ఆయన బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని పి ఎఫ్ ఎస్ ఐ అమలు చేయాలని పని భద్రత కల్పించాలని గ్రాటిటి అమలు చేయాలని ఎనిమిది గంటల పరిధిలోని అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని దాదాపు 21 డిమాండ్లతో జరిగే సేవలను జయప్రదంచాలని కోరుతూ టి యు సి ఐ రాష్ట్ర సహకార కార్యదర్శి సి వెంకటేశు జిల్లా కార్యదర్శి సాంబశివుడు సిఐటియు జిల్లా కార్యదర్శి కురుమూర్తి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సురేష్ టి ఎన్ టి యు సి రాములు. పాల్గొన్నారు.

# ప్రజల రక్షణే అభయ మిత్ర లక్ష్యం

వెంకటాపురం
సి.ఐ బండారి కుమార్






**వెంకటాపురం,జూన్ 18 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ప్రజల భద్రత,భరోసా కొరకు ములుగు జిల్లా ఎస్పీ ప్రారంభించిన అభయ మిత్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ, ఎటునాగారం ఏ. ఎస్.పి ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహము ఆవరణలో అభయ మిత్ర అవగాహన కార్యక్రమాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రజల భద్రతకి రక్షణ కల్పించే చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం,ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించి తద్వార నేర రహిత సమాజాన్ని నిర్మించడం పోలీసులకు, ప్రజలమధ్య సత్సంబంధాలు పెంపొందించేలా చేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు.ఈ సందర్భంగా ఆయన కొన్ని సూచనలు చేయడం జరిగింది. నిషేధిత మాదకద్రవ్యాలపై అవగాహన కల్పిస్తూ, యువత డ్రగ్స్‌కి దూరంగా ఉండాలని అందుకు వారి తల్లిదండ్రులు దృష్టి సారించి పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలని తెలిపారు.డ్రగ్స్ ని అదుపు చేసే దృష్ట్యా ప్రతి గ్రామంలో ఆంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని,డ్రగ్స్ గురించి సమాచారం తెలిపిన వారికి తగిన బహుమతి ఇవ్వటం జరుగుతుందని అన్నారు..గ్రామస్తులు,రైతులు తమ పంట పొలాల రక్షణకై పొలాల చుట్టూ అక్రమంగా ఏర్పాటు చేసే కరెంట్ పెన్సింగ్ వలన ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని,అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు..అదేవిధంగా ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దని,సైబర్ నేరాలకు గురైన బాధితులు వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల పరిరక్షణకై పిల్లలు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. సామాజిక మాధ్యమాలలో కనిపించే లోన్ అప్లికేషన్ ద్వారా లోన్లు తీసుకోరాదని హెచ్చరించారు. గుర్తుతెలియని వ్యక్తుల కాల్స్ లిఫ్ట్ చేసి వ్యక్తిగత వివరాలను మీ బ్యాంకు ఖాతా వివరాలు చెప్పరాదని తెలియజేశారు. ముఖ్యంగా జూదం,క్రికెట్ బెట్టింగ్ లాంటి వాటికి బానిస కారాదని అవి ఆర్థికంగా కుటుంబాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. రైతులు నకిలీ విత్తనాల గురించి అవగాహన కలిగి ఉండాలని,లైసెన్స్ లేకుండా విత్తనాలను విక్రయించే వారి వద్ద కొనుగోలు చేయరాదని,విత్తనాల కొనుగోలు,వ్యవసాయ అభివృద్ధి కొరకు ఉపయోగించే పెస్టిసైడ్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రానున్నది వర్షాకాలమైనందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అధిక వర్షపాతం నమోదయ్య సమయంలో వారి యొక్క పరిస్థితులను పోలీసులకు తెలియజేస్తూ రహదారులు వంతెనలు కల్వర్టులు ముంపు గురైనప్పుడు వాటిని ఎవరు సాహసించి దాటరాదని సూచించారు. ముఖ్యంగా వెంకటాపురం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తమ తమ గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,దీనివలన అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా దొంగతనాలు దోపిడీలు వంటి నేరాలను నిరోధించడం వీలవుతుందని వివరించారు. అదేవిధంగా రోడ్డు భద్రత అవగాహన కల్పించే దృష్ట్యా ద్విచక్ర వాహన దారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని,వాహన పత్రాలు కలిగి ఉండాలని మైనర్లకు వాహనం ఇవ్వరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం ఎస్సై కె.తిరుపతిరావు, శిక్షణ ఎస్సై ఎమ్.సాయి కృష్ణ,పోలీస్ సిబ్బంది వెంకటాపురం మండలంలోని అన్ని గ్రామాలలో ఏర్పాటుచేసిన యాంటీ డ్రగ్ కమిటీలలో పనిచేస్తున్న సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



**ఆత్మకూరు, జూన్ 18 (ప్రజాజ్యోతి) :** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సీఐ సంతోష్ కుమార్ అన్నారు. బుధవారం పోలీస్ స్టేషన్ ఆవరణంలో పోలీస్ స్టేషన్ కు వచ్చినా బాధితులకు, ప్రజలకు సైబర్ నేరాలు పై అవగాహనా కల్పించారు. ఫోన్లు వాడుతున్న ప్రతి ఒక్కరు చాలా జాగ్రత్తగా ఉండాలని గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీ లు షేర్ చేయకూడదని అన్నారు. గ్రామాల్లో నిషేధిత మాదకద్రవ్యలు అమ్మకాలు, కొనుగోలు జరిపితే సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మన బడి మనం కాపాడుకుందాం

ర్యాలీ అవగాహన కార్యక్రమం



**ఆత్మకూరు, జూన్ 18 (ప్రజాజ్యోతి) :** మన బడి మనం కాపాడుకుందామని మల్కపేట గ్రామ మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్ రావు అన్నారు. బుధవారం మల్కపేట గ్రామంలో మన బడి మనం కాపాడుకుందాం కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహిస్తూ అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా, ఉచిత భోజనం, పాఠ్య పుస్తకాలు, దుస్తులు, పలు సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.. తల్లిదండ్రులు పిల్లను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి కళ్యాణి, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ముల్కనూరు సొసైటీ ఐదు డైరెక్టర్ స్దానాలు ఏకగ్రీవం

– అధ్యక్షులుగా అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ఏకగ్రీవం





**భీమదేవరపల్లి జూన్ 18 ప్రజాజ్యోతి :** తెలంగాణలోని ప్రసిద్ధి చెందిన మండలం లోని ముల్కనూర్ గ్రామంలో బుధవారం రోజున ముల్కనూరు పరపతి సంఘం డైరెక్టర్ స్థానాలు ఏకగ్రీవంగా గెలుపొందారు.ఒకటవ ప్రవేశ సంఖ్య (9391) (ఇతరులు) జనరల్ నియోజకవర్గానికి అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, రెండవ ప్రవేశ సంఖ్య (14097) (షెడ్యూల్ కులములు) నియోజకవర్గానికి బొల్లంపల్లి కుమారస్వామి, ఐదవ ప్రవేశ సంఖ్య(9391)(ఇతరులు జనరల్) నియోజకవర్గానికి గనవేని శ్రీనివాస్, తొమ్మిదవ ప్రవేశ సంఖ్య (10163)(ఇతరులు జనరల్) నియోజకవర్గానికి గుర్రాల భాస్కర్ రెడ్డి, పదిహేను ప్రవేశ సంఖ్య (10903)(స్త్రీ) నియోజకవర్గానికి కాశి రెడ్డి వసంత లను అందరూ ఏకగ్రీవమైనట్లు ఎలక్షన్ ఆఫీసర్ కోదండరాములు వివరాలు వెల్లడి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి, ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ కె. కోదండ రాములు (డిప్యూటీ రిజిస్ట్రార్ / ఆడిట్ ఆఫీసర్, హనుమకొండ) డిప్యూటి ఎన్నికల అధికారి యం. రాం రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె. రవీంద్ర పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

– మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్

**రాయపర్తి జూన్ 18 ప్రజాజ్యోతి :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల పనిచేసి బిఆర్ఎస్ పార్టీ సత్తా చూపాలి అని మాజీ జెడ్పిటిసి రఘుకుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు. గ్రామంలోరాబోయే స్థానిక సంస్థలఎన్నికల నిర్వహణ కొరకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు. ఈ సన్నాహక సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు దేశబోయిన ఉపేందర్ తాజా మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయగా క్లస్టర్ పార్టీ ఇంచార్జి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి,పార్టీ యూత్ నాయకులు ఆశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి స్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్, మాజీ ఉప సర్పంచ్ కొమ్ము రాజు, పార్టీ ముఖ్య నాయకులు సత్యనారాయణ రావు, పులి సోమయ్య, పూస వెంకటయ్య, నేరెళ్ల రాములు, పూస కుమార్, నాగిరెడ్డి,పెండ్లి వెంకన్న, కాసారం రాంరెడ్డి, చౌద దేవేందర్, కల్పగిరి వెంకటయ్య, గూడూరు రమేష్, పెండ్లి నరేష్, ఓరుగంటి యాకయ్య, రామరాపు సంజీవ, ల్యాదేళ్ల ప్రశాంత్, పుల్ల శ్రీను, కొమ్ము కుమార్, రాకేష్, కుమార్, ప్రసాద్, అడ్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చెయ్యాలి

సిపిఎం ఆధ్వర్యంలో రెండవ రోజు రిలేనిరాహార దీక్ష




**తొర్రూరు, జూన్ 18 (ప్రజాజ్యోతి) :** తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గోపాలగిరి రోడ్డులో గత ప్రభుత్వం నిర్మించి పంపిణీకి నోచుకోక ప్రస్తుతానికి నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు పంపిణీ చెయ్యాలని తొర్రూరు సిపిఎం మండల పార్టీ కార్యదర్శి యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించాలని తొర్రూరు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష రెండవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యుడు ఎండి యాకూబ్, సిపిఎం నాయకులు సంయుక్తంగా మాట్లాడుతూ తొర్రూరు పట్టణ కేంద్రంలోని దుబ్బతండా సమీపాన గత ప్రభుత్వం అర్హులైన నిరుపేదల కోసం 280 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇండ్లను అర్హులైన పేదలకు ఇవ్వకుండా పూర్తిగా విస్మరించిందని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు ఇవ్వాలని గతంలో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ వారు స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇండ్లను పంపిణీ చేయాలనే ఉద్దేశంతో నిరుపేదలతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను మూడు రోజుల పాటు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి వెంటనే స్పందించి అర్హులను గుర్తించి నిర్మించి ఉన్న 280 ఇళ్లను తక్షణమే నిరుపేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల దశలవారీగా నిరసన కార్యక్రమాలు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు దోనక దర్గయ్య, బిఎస్పి పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి ఈదునూరి ప్రసాద్, సామాజిక కార్యకర్త సురేష్ బాబు, బీఎస్పీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ సిపిఎం పార్టీ నాయకులు తిమ్మిడి రవి, ఎండి నజీర్, శోభ, కదుదుల శ్రీలత, రెడ్డబోయిన అరుణ, కుర్ర వరలక్ష్మి, ఎండి అమీన, సరోజ, ఎండి షమీన, రాయగిరి పద్మావతి, రెడ్డబోయిన యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కీలక నేతల ఎన్కౌంటర్

– నేలకొరిగిన మావోయిస్టు నేత గాజర్ల రవి

– శోకసంద్రంలో మునిగిన కుటుంబసభ్యులు







**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 18 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపా లపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ బీజాలు నాటిన వెలిశాల నేడు శోకసం ద్రంలో మునిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లా మారెడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్‌లో మావోయిస్టు అగ్ర నేత గాజర్ల రవి అలియాస్ గణేశ్ గాజర్ల రవి మృతి చెందాడు. విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగారు. వరుస ఎన్‌కౌంటర్లతో అరణ్య రోదనలు మిన్నంటుతున్నాయి. ఈ నేపథ్యంలోనే బుధవారం రోజు తెల్లవారుజామున అల్లూరి సీతారామరాజు జిల్లాలో భీకర ఎన్‌కౌంటర్ జరిగింది. మారెడుమిల్లి అటవీ ప్రాంతంలోని కొయ్యలగూడెం సమీపంలో మావోయిస్టు అగ్ర నేతలు సంచరిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు అల్లూరి జిల్లా పోలీసులు, గ్రేహౌండ్స్ సిబ్బందితో కలిసి మంగళవారం రాత్రి నుంచి కూంబింగ్ ఆపరేషన్ చేపట్టగా ఈ క్రమంలోనే వారికి మావోయిస్టులు ఎదురుపడగా ఇరువర్గాల మధ్య భీకర ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెలిశాల కు చెందిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ తో పాటు మావోయిస్టు జోనల్ కమిటీ సభ్యురాలు, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ మెంబర్ అరుణ తీవ్రమైన బుల్లెట్ గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అదేవిధంగా మరో దళ సభ్యుడు కూడా మృతి చెందినట్లుగా తెలుస్తోంది. అయితే, ఎన్‌కౌంటర్ జరిగిన స్థలంలో మూడు ఏకే–47 రైఫిళ్లతో పాటు భారీగా మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లుగా పోలీసులు వెల్లడించారు.

## డీఎస్ఆర్ జెండాల తండాలో దారుణం

– ఇంటి పెద్దను కొట్టి చంపిన తల్లీ, కూతుళ్లు

– ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన – కేసు నమోదు చేసిన పోలీసులు



**మరిపెడ, జూన్ 18 (ప్రజాజ్యోతి):** కుటుంబానికి అన్ని తానే అయి సాకుతున్న ఇంటి పెద్దను తన కుటుంబమే కబలించింది. ప్రియుడితో మాట్లాడొద్దని మందలించినందుకు తల్లీ, చిన్న కూమార్తె ఆమె ప్రియుడితో కలిసి ఇంటి పెద్దను కొట్టి చంపారు. ఈ అమానుష ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం డీఎస్ఆర్ జెండాల తండాలో ఆలస్యంగా బుధవారం వెలుగు చూసింది.ఎస్ఐ బొలగాని సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం మంగలిబండ తండాకు చెందిన దారావత్ సాంకికి, మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం డీఎస్ఆర్ జెండాల తండాకు చెందిన దారావత్ కావ్యతో 25ఏళ్ల క్రితం వివాహమవగా కిషన్ ఇల్లరికంగా వచ్చి అత్తింటి తండాలో ఉంటున్నాడు.ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. కాగా కిషన్ చిన్న కుమార్తె దారావత్ పల్లవి కొంత కాలముగా అదే తండాకు చెందిన భూక్య సురేష్తో చనువుగా ఉంటున్నట్లు బాధిత కుటుంబసభ్యులు ఆరోపించారు.ఈ నేపథ్యంలోనే సోమవారం రాత్రి తండ్రి కిషన్ చిన్న కుమార్తె ఫోన్లో సదరు యువకుడితో మాట్లాడుతుండగా మందలించాడు. దీంతో ఆగ్రహించిన మృతుడి భార్య కావ్య, చిన్న కుమార్తె పల్లవి,సదరు యువకుడు భూక్యా సురేష్ అతడి తండ్రి చందు,పెద్దకుమార్తె మరో ఇద్దరు కలిసి ఆరుగురు కలిసి కిషన్ చేతులు, కాళ్లు కట్టేసి ఇష్టం వచ్చినట్లు దాడి చేశారు.ఈ దాడిలో కిషన్ కు బలమైన గాయాలై స్పృహ తప్పి పడిపోగా చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ తీసుకెళ్లి చికిత్స చేయించి,మెరుగైన వైద్యం గురించి ఖమ్మం తీసుకొని వెళ్తుండగా మంగళవారం మార్గ మధ్యంలో మరణించాడు.మృతుడు తల్లి ఫిర్యాదు మేరకుపై ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

## రోడ్డు విస్తరణ పనులకు మోక్షం

– రోడ్డు ఆక్రమణలను తొలగించిన మునిసిపల్ అధికారులు



**మరిపెడ, జూన్ 18 (ప్రజాజ్యోతి):** ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న మరిపెడ మునిసిపాలిటీ లోని రామావిలాస్ బజార్ రోడ్డు విస్తరణ పనులకు మోక్షం కలిగింది. రోడ్డు విస్తరణ కోసం గతంలో ప్రతిపాదనలు చేయగా.. ప్రతిపాదిత రోడ్డు పైకి ఉన్న నిర్మాణాలను గతంలో కొంత మంది స్వచ్ఛందంగా తీసేశారు. అయితే మేయిన్ రోడ్డుకు సమీపాన ఉన్న కొంత మంది కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోవటంతో విస్తరణ పనులు నిలిచాయి.అప్పటి నుంచి అధికారులు వారికి నోటీసులు ఇస్తూ ఎప్పటికప్పుడు వారికి వివరిస్తూ తీసుకోవాలస్సిందిగా సూచించారు.అయితే వారు దానికి ఒప్పుకోకపోవటంతో న్యాయ శాఖ సూచనల మేరకు వారి ఆదేశానుసారం నిబంధనలు పాటిస్తూ విస్తరణ పనులు ప్రారంభించారు.కమిషనర్ నరేష్ రెడ్డి నేతృత్వంలో మునిసిపల్ అధికారులు, పోలీసు, రెవెన్యూ,అగ్ని మాపక సిబ్బందితో కలిసి బుధవారం రోడ్డు ఆక్రమిత భవనాలను మార్కింగ్ మేరకు కూల్చివేత ప్రారంభించారు.అదే విధంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న నాళా ఆక్రమణలు కూడా తొలగించారు. తొలగింపు అనంతరం ఇరుపులా స్టామ్ డ్రైయినేజీ, బీటీ రోడ్డు నిర్మాణం చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. సీఐ రాజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఎస్ఐలు బొలగాని సతీష్,గండ్ర సంతోష్,నగేష్, ప్రత్యేక బలగాలతోసిబ్బంది తొలగింపు సమయంలో అడ్డగింతలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

– ములుగు జిల్లా కలెక్టర్ దివాకర





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా చర్యలు చేపట్టాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు. బుదవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ సంస్థ, ఇంజనీరింగ్ అధికారులు, 10 మండలాల అధికారులు, ఏపిఎంలు, పంచాయితీ సెక్రటరీలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ దివాకర,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు ఎలా జరుగుతున్నాయని గ్రామాల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,మొదటి విడతలో చేపట్టిన ఇండ్లను అన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని, నిర్మాణ పనులలో వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం వెంటనే అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.నిర్మాణ దశలను బట్టి దశల వారీగా లబ్దిదారులకు వారి ఖాతా లోనే నేరుగా డబ్బులను జమచేయడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల నిర్మాణాలకు విడతల వారిగా 5 లక్షల రూపాయలను అందిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో ఇసుక అక్రమ రవాణా నిర్మూలించేందుకు టోకెన్ పద్ధతిని ప్రవేశ పెట్టాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాతో టోకెన్ల జారీ విధానంపై ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళను మ్యాపింగ్ చేయాలని సూచించారు. లబ్ధిదారుని గృహ నిర్మాణ అవసరాన్ని బట్టి టోకెన్లు జారీ చేయాలని తెలిపారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి, ఏఈలు ఇసుక టోకెన్ల జారీని చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో గృహనిర్మాణ సంస్థ, ఇంజనీరింగ్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు,మండల అధికారులు,ఏపిఎంలు,సిసిలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ అధికారిని సన్మానించిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం

– మండలంలో విద్యాప్రగతి కోసం కృషి చేస్తా – మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్



**రాయపర్తి జూన్ 18 ప్రజాజ్యోతి :** మండల విద్యా ప్రగతి కోసం కృషి చేస్తానని ఎంఈఓ శ్రీనివాస్ అన్నారు బుధవారం రాయపర్తి మండలానికి నూతనంగా మండల విద్యాశాఖ అధికారిగా (ఎఫ్ ఎ సి) గా నియమితులైన వి శ్రీనివాస్ను బుధవారం మండల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా దుశ్శాలువతో సన్మానం చేసి, మేమెంటో బహుకరించారు.ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం సంఘం మండల అధ్యక్షులు తంగేళ్ల రవిచంద్ర, కార్యదర్శి రాము, కోశాధికారి శంకర్, మరియు సభ్యులు శిబుపాల్, కుంటరమేష్, శ్రీనివాస్, రమేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు. వి శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని విద్యా ప్రగతికి నిబద్ధతో పనిచేస్తాను. విద్యారంగంలో జిల్లాలో మన మండలాన్ని ముందుండేలా తీర్చిదిద్దేందుకు అందరి సహకారం అవసరమంటూ ఆశాభావం వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్



**రాయపర్తి జూన్ 18 ప్రజాజ్యోతి :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల పనిచేసి బిఆర్ఎస్ పార్టీ సత్తా చూపాలి అని మాజీ జెడ్పిటిసి రఘుకుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు. గ్రామంలోరాబోయే స్థానిక సంస్థలఎన్నికల నిర్వహణ కొరకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు. ఈ సన్నాహక సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు దేశబోయిన ఉపేందర్ తాజా మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి అధ్యక్షత న ఏర్పాటు చేయగా క్లస్టర్ పార్టీ ఇంచార్జి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి,పార్టీ యూత్ నాయకులు ఆశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి స్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నేరెళ్ల మహేష్, మాజీ ఉప సర్పంచ్ కొమ్ము రాజు, పార్టీ ముఖ్య నాయకులు సత్యనారాయణ రావు, పులి సోమయ్య, పూస వెంకటయ్య, నేరెళ్ల రాములు, పూస కుమార్, నాగిరెడ్డి,పెండ్లి వెంకన్న, కాసారం రాంరెడ్డి, చౌద దేవేందర్, కల్పగిరి వెంకటయ్య, గూడూరు రమేష్, పెండ్లి నరేష్, ఓరుగంటి యాకయ్య, రామరాపు సంజీవ, ల్యాదేళ్ల ప్రశాంత్, పుల్ల శ్రీను, కొమ్ము కుమార్, రాకేష్, కుమార్, ప్రసాద్, అడ్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎంపీఎస్ మహాసభలను జయప్రదం చేయాలి

– జీఎంపీఎస్ జిల్లా మహాసభల కరపత్రాల ఆవిష్కరణ



**తొర్రూరు, జూన్ 18 (ప్రజాజ్యోతి) :** గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా 3వ మహాసభలను సంఘం నాయకులు సభ్యులు గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిఎంపిఎస్ తొర్రూరు మండల అధ్యక్షులు ఎద్దు ఐలయ్య, మండల కోశాధికారి మేకల మధులు పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు మండలం మడూరు గ్రామంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిఎంపిఎస్ మహబూబాబాద్ జిల్లా 3వ సభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎద్దు ఐలయ్య, మేకల మధు లు సంయుక్తంగా మాట్లాడుతూ గొల్ల కురుపాలకు గొర్రెల పంపిణీ చేస్తానని గత కెసిఆర్ ప్రభుత్వం ఒక విడత పంపిణీ చేసి రెండో విడత పంపిణీ చేయకుండా మోసం చేసినందుకే గత కెసిఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపించుకుంటే ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కేసీఆర్ బాటలోనే నడిచి గొల్ల కురుమల ఓట్లతో అధికారంలోకి వచ్చి ఓడెక్కేదాకా ఓడ మల్లన్న ఒడెక్లినంక బోడి మల్లన్న అనే రీతిగా ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి ఎన్నికలలో ఇచ్చిన హామీ గొల్ల కురుమలకు రెండో విడతగా 2 లక్షల రూపాయల నగదును లబ్ధిదారుల వ్యక్తిగత ఎకౌంట్లో వేస్తానన్న హామీని తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనియెడల గొల్ల కురుమలందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి వెనుకాడ బోమని హెచ్చరించారు. ఈనెల 22 ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న 3వ మహాసభలను గొర్ల కాపర్లు గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం నాయకులు గజ్జి యాకయ్య, తోకల మల్లయ్య, జీ. నర్సయ్య, మందపూరి శివ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా ఉత్తమ్ సారూ... ఓ లుక్కేయండి మీరు...!

ప్రమాదకరంగా సాగర్ ఎడమ కాల్వ.. వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి...!!
మాజీ ఎమ్మెల్యే జూలకంటి డిమాండ్
కాల్వ కట్టలను పరిశీలించిన సిపిఎం బృందం

మిర్యాలగూడ,జూన్ 18,(ప్రజాజ్యోతి): నాగార్జునసాగర్ ఎడమ కాలువ కట్టలకు లైనింగ్ లేక కోతలకు గురవుతున్నాయి... అనేక చోట్ల బుంగలు పడి గండి పడే



ప్రమాదంగా ఉన్నాయి...ఈ వానాకాలం సీజన్ లో నీటిని విడుదల చేస్తే కాల్వ కట్టలు తెగి పంట పొలాలతో పాటు, అనేక గ్రామాలు మునిగి పోయే ప్రమాదం ఉంది. ఆయకట్టు ప్రాంతానికి చెందిన వారిగా భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి . బుధవారం సిపిఎం బృందం ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం లోని దొండ వారి గూడెం బ్రిడ్జి మైల్ 41 వద్ద కోతలకు గురవుతున్న కాల్వ కట్టలను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాల్వ సాగర్ నుండి ఖమ్మం జిల్లా పాలేరు వరకు 179 కిలోమీటర్ల విస్తరించి ఉ ందని తెలిపారు. గతంలో ఎడమ కాలువ కట్టలకు లైనింగ్ ఏర్పాటు చేశారని అక్కడక్కడ సీసీ లైనింగ్ ఏర్పాటు చేయకుండా వదిలేశారని ఆరోపించారు. ప్రతి 10 నుంచి 15 కిలోమీటర్ల లోపు అనేక చోట్ల కాల్వ కట్టలు బలహీనంగా ఉ ండి కోతకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాల్వ కట్టలు పూర్తిగా తెగిపోయే పరిస్థితి నెలకొందన్నారు. ప్రస్తుత వానకాలం సీజన్ రాబోతుందని ఆగస్టులో సాగునీరు విడుదల చేస్తే ఆ వరదలకు కాలువ కట్టలు పూర్తిగా తెగే అవకాశం ఉందని, దీనివలన పంటపొలాలతో పాటు అనేక గ్రామాలు నీటిలో మునిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ఎడమ కాలవ కింద కిష్టాపురం, వజీరాబాద్, ముది మాణిక్యం, ములకల కాలువ, జాన్ పాడ్, మేజర్లు ఉ న్నాయని అవికూడా ఎన్నో ఏళ్లుగా మరుమత్తులకు నోచుకోవడం లేదన్నారు.



ఇటీవల కాలంలో సాగునీటి ప్రాజెక్టులపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంబంధిత అధికారులతో మిర్యాలగూడలో సమావేశం జరిపిన ఉత్తమ్ కుమార్ రెడ్డి కాల్వకట్టల మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారని గుర్తుచేశారు.కొద్దిరోజులక్రితం మిర్యాలగూడలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమంలో కాలువలో మరమత్తులకు త్వరలో నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారని, కానీ ఇప్పటివరకు నిధులు మంజూరుచేయకపోవడంతో కాలువ కట్టలు దుర్భరంగా ఉన్నాయన్నారు. సాగునీరు విడుదల చేసేందుకు మరో నెల 15 రోజులు గడువు ఉందని ఆలోపు కాలువ కట్టలకు పూర్తిస్థాయిలోమరమ్మత్తులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, రైతు సంఘం జిల్లా నాయకులు పాదూరీ శశిధర్ రెడ్డి, జిల్లా నాయకులు దా మల్లు గౌతమ్ రెడ్డి, నాయకులు బొగ్గరపు కృష్ణయ్య, రేమిడాల బిక్షం, వలమల్ల ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## పెన్షనర్ల సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

**23న కలెక్టరేట్ కు పెన్షనర్లు అధిక సంఖ్యలో తరలిరావాలి**
**విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య**

కోదాడ టౌన్, జూన్ 18 (ప్రజా జ్యోతి): కేంద్ర ప్రభుత్వం మార్చిలో జరిగిన పార్లమెంటు సమావేశల్లో గుట్టు చప్పుడు కాకుండా పెన్షనర్ల చట్ట సవరణ బిల్లును ఆమోదించడం బాధాకరమని విశ్రాంత ఉ



ద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని పెన్షనర్ల సంఘ కార్యాలయంలో చట్ట సవరణకు వ్యతిరేకంగా నిరసన తెలిపి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల హక్కులను, ప్రయోజనాలను కాలరాసేలా చట్టాన్ని రూపొందించడం దుర్మార్గమన్నారు. వెంటనే పెన్షనర్లకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల ఆందోళనలు కేంద్ర ప్రభుత్వానికి తెలిసేలా ఈనెల 23న సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించేందుకు పెన్షనర్లు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లా రాంబాబు, కోదాడ కార్యదర్శి రఘువర ప్రసాద్, హనుమారెడ్డి,గడ్డ నరసయ్య, సత్తయ్య, రుక్ముద్దీన్, సాంబులు జాన్ షరీఫ్, చిగురుపాటి వరప్రసాద్,చంద్రశేఖర్ రెడ్డి, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు అండగా ఉంటాం

**బడ్డి కోట్లు తొలగించాలంటూ ఇబ్బందులకు గురి చేయడం సరికాదు**
**పేద చిరు వ్యాపారాలను ఇబ్బందులు పెట్టవద్దు**

కోదాడ టౌన్, జూన్ 18 ( ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలోని మున్సిపాలిటీ పక్కన గల మండపం ఏరియా బడ్డీ కోట్లను తొలగించాలంటూ పేద చిరు వ్యాపారులను మున్సిపాలిటీ అధికారులు ఇబ్బందులకు గురి చేయడం సరికాదని బడ్డీ కొట్ల దుకాణదారుల సంఘం అధ్యక్షులు షేక్ నయీమ్, గౌరవ అధ్యక్షులు బొలిశెట్టి కృష్ణయ్యలు అన్నారు. బుధవారం మండపం ఏరియాలోని చిరు వ్యాపారులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గత 40 సంవత్సరాలుగా చిరు వ్యాపారులు బడ్డీ



కోట్ల ను వేసుకొని మున్సిపాలిటీకి పన్నులు కడుతూ ఉపాధి పొందుతున్నారని గతంలో అనేకమంది స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించిన దురాక్రమణ కాకుండా కాపాడుకుంటూ వస్తున్నారని అన్నారు. డబ్బా కొట్లను తొలగించి పేదల జీవనం మీద పొట్ట కొట్ట వద్దన్నారు. మున్సిపాలిటీ అధికారులు పేద చిరు వ్యాపారులను వేధించడం మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో కర్ల సుందర్ బాబు, షేక్ దస్తగిరి, రాజు, సైదులు, సింహాచలం, రావుఫ్, సైదులు, మౌలానా, మహమ్మద్, అబ్దుల్ రహీం, కృష్ణకుమారి,రాంబాబు,హుస్సేన్ బి, దస్తగిరి, గోపాలకృష్ణ, రాజు, నరహరి, ముస్తఫా, ఆరిఫ్,లక్ష్మీ,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం

నిడమనూరు,జూన్ 18(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో ని అంగన్వాడి కేంద్రం-5లో బుధవారం 3ఏళ్లు దాటిన



విద్యార్థులకు నూతన అంగన్వాడి పాఠశాల చేరిన వారికి సామూహిక అక్షరాభ్యాసం జరిపారు. కార్యక్రమంలో తల్లులు , పిల్లలు,ఏఎన్ఎం సుమలత ,ఆశాజ్యోతి ,అంగన్వాడి టీచర్ రాజేశ్వరి, అమ్మ గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెంలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ హరి సింగ్

నడిగూడెం, జూన్ 18, ప్రజా జ్యోతి: ఉపాధి కూలీలు వంద రోజుల పని దినాలను సద్వినియోగం చేసుకోవాలనిఎంపీడీవో హరిసింగ్ అన్నారు. మండల కేంద్రంలో ఉపాధి కూలీలు చేస్తున్న పనులను బుధవారం పరిశీలించారు. ఉపాధి హామీ పని ప్రదేశంలో పనులు చేసేటప్పుడు కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిర్దేశించిన కొలతల ప్రకారం, నాణ్యత ప్రమాణాలతో ఉపాధి హామీ పనులు చేస్తే పనికి తగ్గ వేతనం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎలక ఉ మారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, ఉపాధి కూలీలు ఉ న్నారు.



## ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలంటూ.. పలు సంఘాల ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు

మిర్యాలగూడ,జూన్ 18,(ప్రజాజ్యోతి): పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల అధిక ఫీజుల దోపిడీని అరికట్టాల ని బుధవారం బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యం లో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగాబీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్,బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ లు మాట్లాడుతూమిర్యాలగూడ పట్టణంలోని ప్రతి ప్రైవేటు పాఠశాల యాజ మాన్యం విద్య హక్కు చట్టం నిబంధనల ఉల్లంఘన పాల్పడుతూ 25 శాతం సీట్లు ఉచితంగా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఇవ్వాల్సి ఉన్నప్పటికిని ఇవ్వకుండా, స్కూలు లోనే పుస్తకాలు, నోట్ బుక్స్ యూనిఫామ్,షూస్,బెల్టు,టైలు అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.అంతేకాకుండా అడ్మిషన్ ఫీజు ఒక్కొక్క విద్యార్థికి సుమారు 5,000 రూపాయలు నుండి పదివేల రూపాయల వరకు వసూలు చేస్తూ పేద విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.నర్సరీ పిల్లవానికి సంవత్సరానికి 50 వేలు,ఒకటవ తరగతి విద్యార్థికి సుమారు లక్ష రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ పేద విద్యార్థుల తల్లిదండ్రులను



జలగలా పట్టి పీడిస్తున్నా రని ఆరోపించారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు పట్టించు కోకుండా నిద్ర అవస్థలో ఉండడం సిగ్గుచేటని అన్నారు. తక్షణమే సబ్ కలెక్టర్ స్పందించి తరగతు ల వారీగా విద్యార్థులకు తీసుకోవాల్సిన ఫీజుల వివరాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నోటీస్ బోర్డులో పెట్టించి, ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పరంగి సురేష్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లావురి రవీందర్ నాయక్, బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు గాదగోని మహేష్ గౌడ్, రాజు, నరేష్, సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం సహకారంతో వాటర్ ఫిల్టర్

భూదాన్ పోచంపల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి): మండలంలోని గౌస్కొండ గ్రామంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ నాయకులు వాటర్ ఫిల్టర్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మర్రి పాండు రెడ్డి, గొంగడి వెంకట్ రెడ్డి, నోముల శ్రీనివాస్ రెడ్డి, మద్ది తస్వాంత్ రెడ్డి, దోసపాటి రవి, కొయ్యడ బాలరాజు, వరుకుప్పల బాలకృష్ణ, రామ్ రెడ్డి, రెహానా రెడ్డి, రాజు, కాసుల శ్రీధర్ గౌడ్, గోపి తదితరులు పాల్గొన్నారు.



## నేను సైతం.. చె(చి)త్త శుద్ధికి పాటుపడతాను...!

కాలనీ సుందరీకరణలో.. అందరూ భాధ్యత గా భాగస్వాములు కావాలి
తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి

మిర్యాలగూడ, జూన్ 18,( ప్రజాజ్యోతి ): గత పదేళ్ల పాలకుల నిర్లక్ష్యం... సకాలంలో చెత్త సేకరణ వాహనాలు రాక... దుకాణదారులు, పండ్ల వ్యాపారులు చెత్తను విచ్చలవిడిగా పడేయడంతో... రెడ్డి కాలనీ చెత్త డంపింగ్ యార్డులా మారింది... కౌన్సిలర్ గా ఉండి కాలనీని పరిశుభ్రం చేయాలని విన్నవించినప్పటికీ... గత పాలకుల ధోరణితో తమ మాటను పట్టించుకునే నాధుడు కరువయ్యారు. కానీ కాలం, ప్రభుత్వం మారింది... వచ్చే వానాకాలంని దృష్టిలో ఉ ంచుకొని కాలనీ సుందరీకరణలో భాగంగా చెత్తను శుభ్రం చేసేందుకు నడుం బిగించారు తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి



శేఖర్ రెడ్డి. బుధవారం దగ్గరుండి మున్సిపల్ వాహనాలతో చెత్తను తొలగించే పనులను మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు రెడ్డి కాలనీ అంటే సిసి రోడ్లు, శుభ్రమైన డ్రైనేజీలతో ఆహ్లాదకరంగా ఉండేది. కానీ గత 10 ఏళు ్లగా పాలకుల నిర్లక్ష్యం సిబ్బంది వైఖరితో పారిశుద్ధ్యంలోపించి మురికి కూపంగా తయారయిందన్నారు. ముఖ్యంగా ప్రత్యర్థి పార్టీ నుండి గెలుపొందిన కౌన్సిలర్ ఉ న్నాడన్న నెపంతో కాలనీని మురికి కూపంగా తయారు చేశారని శేఖర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మారి స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ మిర్యాలగూడను రాష్ట్రస్థాయిలో పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతూ ఉ ండటంతో ఎమ్మెల్యే సహకారంతో ఇప్పటికే నిరుపయోగంగా మారిన కాలనీలోని అండర్ డ్రైనేజీలు శుభ్రం చేయించడం జరిగిందన్నారు. అదేవిధంగా చిరు వ్యాపారులు, షాపుల వారు, కొందరు కాలనీవాసులు నిర్లక్ష్యంగా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడంతో పెద్ద ఎత్తున పేరుకుపోయిన చెత్త దుర్గంధం వెదజల్లుతుండటంతో, ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా, స్పందించిన ఆయన వెంటనే మున్సిపల్ అధికారులతో మాట్లాడి యంత్రాలను పంపించారని తెలిపారు. రెడ్డి కాలనీ వరకు నిత్యం చెత్త సేకరించేందుకు కొత్త ఆటోను కేటాయించడం జరిగిందన్నారు. కాలనీ వాసులు కూడా కాస్త బాధ్యతతో తడి,పొడి చెత్తను వేరువేరుగా చేసి మున్సిపల్ చెత్త సేకరణ వాహనానికిఅందజేయాలని కోరారు. రానున్న వాన కాలంలో దోమలు అభివృద్ధి చెందకుండా ప్రజలు కూడా తగు జాగ్రత్త వహించాలని కోరారు. కాలనీ లోని వృధాగా పేరుకుపోయిన చెత్తంతా పరిశు భ్రం చేసి కాలనీ సుందరీకరణలో భాగంగా తన వంతు సహాయం చేస్తున్నట్లు తెలిపాడు.

## మండల పార్టీ అధ్యక్ష పదవిని దళితులకు ఇవ్వాలి

తుంగతుర్తి, జూన్ 18,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని దళితులకు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల దళిత నాయకులు ఎమ్మెల్యే మందుల సామెల్ కు విజ్ఞప్తి చేశారు. బుధవారం తుంగతుర్తిలో వారు మాట్లాడుతూ... తుంగతుర్తి నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి ఎస్సీలకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, జిల్లా



అధ్యక్షుడు, ఎమ్మెల్యే సామెల్ చొరవ తీసుకొని మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న(%దీచీ%) కు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాచర్ల అనిల్, పెద్దబోయిన అజయ్, అక్కినపల్లి నరేష్, అబ్దుల్, మల్లెపాక సుమన్, తడకమళ్ళ పరుశురాములు, బొంకూరి జలంధర్, చింతకుంట్ల రాజు, చింతకుంట్ల మైసయ్య, చింతకుంట్ల నగేష్,కొండగడుపుల నవీన్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏధీ.. రాజీవ్ యువ వికాసం?

**యువతకు కాంగ్రెస్ మొండి చెయ్యి**
**రాజీవ్ యువ వికాసం పేరిట మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ**
**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా**

తుంగతుర్తి, జూన్ 18,(ప్రజా జ్యోతి): మంచి తరుణం మించిన దొరకదు. ఇదే మహదవకాశం. దరఖాస్తు చేసుకోండి..డబ్బులు తీసుకోండి' అన్నట్టుగా బాకాలూది మరీ ప్రచారంచేసిన 'రాజీవ్ యువ వికాసం' పథకం కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీల వలె విజయవంతంగా చెత్త బుట్టలోకి చేరిపోయిందనీ బిజెపి పార్టీ సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా ఎద్దేవ చేశారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ...రాజీవ్ యువ వికాసాన్ని నిలిపివేయడం కాంగ్రెస్ పార్టీ చేతకానితనానికి నిదర్శనం అని మండిపడ్డారు.గతంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా యువకులకు అందిస్తున్నటువంటి సబ్సిడీ రుణాలను పేరు మార్చి



రాజీవ్ యువ వికాసంగా ఎంతో గొప్పగా ప్రారంభించి యువకులని ఆఫీసుల చుట్టూ మీ సేవకు చుట్టు తిప్పించి ఊరించి ఊరించి ఉసురుమనిపించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలకు ప్రజలు మోసపోయామని తెలుసుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సరిగా అమలు చేయలేకపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో యువత,రైతులు విద్యార్థులు అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్ బొంకూరు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినం పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం

కోదాడ టౌన్ ,జూన్ 18 (ప్రజా జ్యోతి): హంగు ఆర్భాటాలు లేకుండా జన్మదిన వేడుకలను పురస్కరించుకొని దివ్యాంగుల, అనాధ పిల్లల నడుమ గరిడేపల్లి మండల కేంద్రంలోనీ పరెడ్డిగూడెం కు చెందిన లక్కమల్ల జానయ్య నాగమణి దంపతుల కుమార్తె తన్మయి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . కోదాడ పట్టణంలోని శనగల రాధాకృష్ణ ఆశ్రమంలో బుధవారం దివ్యాంగులకు,అనాథలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి తన దాతృత్వం చాటుకున్నారు. అన్ని దానాల్లో కన్న అన్నదానం చాలా గొప్పదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు కూడా పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని వేల రూపాయలు ఖర్చుపెట్టి వృధా చేసే కన్నా అనాధ ఆశ్రమంలో ఉన్నటువంటి అనాధలకు ఒక పూట భోజనం ఏర్పాటు చేస్తే అది మహా పుణ్యం అని తన్మయి తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రాములు, సైదమ్మ, నాగయ్య, ఉమా ,రాజు, ఉష, వర్షిత్, లిషిత తదితరులు అనాధాశ్రమం ఇంచార్జ్ నర్మద, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మండల ఐకేపీ ఏపీఎం పుట్టిన రోజు వేడుకలు

పేదలకు బియ్యం, పప్పుల పంపిణి



కమ్మర్ పల్లి జూన్ 18,ప్రజా జ్యోతి. కమ్మర్పల్లి మండల ఐకెపి ఎపిఎమ్ కుంట గంగాధర్ పుట్టిన రోజు వేడుకలను బుధవారం స్థానిక సిబ్బందితో కలిపి వినూత్నంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా కేకులు ఆర్భాటాలకు వృధా ఖర్చులు చేయకుండా పలువురు పేదలకు బియ్యం పప్పులు, పండ్లు తోపాటు పలు నిత్యవసర వస్తువులను అందజేశారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ రాష్ట్ర ముఖ్య కార్యనిర్వహణ అధికారి దివ్య దేవరాజన్ ఐఏఎస్ సూచనల మేరకు పుట్టినరోజులు, సంబరాలకు వృధా ఖర్చులు చేయకుండా సంబంధిత డబ్బును వీలైనంతలో పేదలకు సహాయపడే రీతిగా చేయాలన్న భావజాలం ప్రకారం ఈ కార్యక్రమాన్ని స్థానిక సిబ్బంది నిర్వహించారు. ఈనెల 16వ తేదీన సెర్ప్ సంస్థ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సర్ఫ్ సీఈఓ ని కలవడానికి వెళ్ళినప్పుడు బోకే లకు బదులు 1,016 రూపాయలను డిచ్పల్లి లో ఉన్న మానవతా సదన్ అనాధ శరణాలయానికి పంపి సంబంధిత రసీదును సీఈఓ గారికి అందజేసినట్లు ఏపిఎం గంగాధర్ వెల్లడించారు. ఈ అంశం ప్రచారం కోసం కాకపోయినా ఆదర్శంగా నిలిచి పలువురు పేదలకు ఎంతో కొంత మేలు జరగాలన్న ఉ ద్దేశంతోనే వెల్లడిస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిసి భలే రావు రవికుమార్, డిఎంజి జనార్ధన్, సిసి లు శ్రీనివాస్, నవీన్ కుమార్ భాగ్యలక్ష్మి, పీరియ అలేఖ్య, మహిళా సమాఖ్య ప్రతినిధులు వివోఏలు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి: కలెక్టర్



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 18. బుధవారం బాన్సువాడ ప్రాజెక్టులోని తిరుమలాపూర్ గ్రామంలో అప్గ్రేడషన్ అంగన్వాడి సెంటర్ ను కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ మరియు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి పాఠశాలలో చిన్న పిల్లలు కలెక్టర్ మరియు సబ్ కలెక్టర్కు పూలతో స్వాగతం పలికారు. "అనంతరం అంగన్వాడి సెంటర్ ను వారు సందర్శించి పిల్లలతో పాటలు పాడించి, బొమ్మలను చూపిస్తూ వాటి పేర్లు చెప్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్ లోని వంటశాలను సందర్శించి ఫుడ్ మెనూ అడిగి తెలుసుకొని కొత్తగా వచ్చిన పిల్లలకు కలెక్టర్ మరియు సబ్ కలెక్టర్ ల చేతుల మీదుగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆ తర్వాత అంగన్వాడి ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఆ తర్వాత అంగన్వాడీ ప్రాంగణంలో గల గ్రౌండ్ మరియు ఆట వస్తువుల గురించి మాట్లాడి వాటిని నిర్మించడానికి కావలసిన చర్యలను తీసుకోవాలని, మెనూ ప్రకారం చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని, పూర్వ ప్రాథమిక విద్యలో మంచి శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రేమల, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, సీడీపీఓ, సూపవైజర్ మరియు మండల అధికారులు తహసీల్దార్, ఎంఈఓ, ఎంపీడీవో, గ్రామ సెక్రటరీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడి ప్రాంగణంలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్

– కలెక్టర్ సబ్ కలెక్టర్ చేతుల మీదుగా చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం







బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 18. బుధవారం బాన్సువాడ లోని తిరుమలాపూర్ గ్రామంలో అప్గ్రేడషన్ అంగన్వాడి సెంటర్ ను కలెక్టర్ సబ్ కలెక్టర్ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి పాఠశాలలో చిన్న పిల్లలు కలెక్టర్ సబ్ కలెక్టర్ కి పూలతో స్వాగతం పలకడం జరిగింది అనంతరం అంగన్వాడి సెంటర్ ను వారు సందర్శించి పిల్లలతో పాటలు పాడించి అదేవిధంగా బొమ్మలను చూపిస్తూ వాటి పేర్లు చెప్పమని అడగడం జరిగింది ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్ లోని వంటశాలను సందర్శించి ఫుడ్ మెనూ అడిగి తెలుసుకోవడం జరిగింది. తర్వాత కొత్తగా వచ్చిన పిల్లలను కలెక్టర్ సబ్ కలెక్టర్ చేతుల మీదుగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఆ తర్వాత అంగన్వాడి ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది ఆ తర్వాత అంగన్వాడీ ప్రాంగణంలో గల గ్రౌండ్ ఆట వస్తువుల గురించి మాట్లాడి వాటిని నిర్మించడానికి కావలసిన చర్యలను తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జిల్లా విద్యాశాఖ అధికారి సీడీపీఓ, సూపవైజర్ మండల అధికారులు ఎంఈఓ ఎంపీడీవో ,ఎం ఆర్ ఓ గ్రామ సెక్రటరీ గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## వర్కింగ్ జర్నలిస్ట్ పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలి

– టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 18. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం ఇవ్వగా డీఈవో జర్నలిస్టుల పిల్లలకు 50 ఫీజులో రాయితీ ఇవ్వాలని విడుదల చేసిన కాపీని టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టి డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి తమ యూనియన్ తరపు నుండి జిల్లా విద్యాశాఖ అధికారికి, కలెక్టర్కు వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులో 50 శాతం రాయితీ ఇచ్చేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ ఒక్క విషయంలోనే కాకుండా జర్నలిస్టులకు వివిధ సంక్షేమ పథకాలపై సైతం తమ యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జేఎఫ్ జాతీయ కౌన్సిల్ నెంబర్ కృష్ణమాచారి, స్టేట్ కౌన్సిల్ మెంబర్లు కృష్ణమూర్తి, డి, మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకర్, ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ దశరథ్, జిల్లా ఉపాధ్యక్షులు జమాల్పూర్ లక్ష్మణ్, రాకేష్, లింగమాచారి, సభ్యులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు రెవిన్యూ సదస్సు అప్లికేషన్ల స్వీకరణ

కమ్మర్ పల్లి జూన్ 18.ప్రజా జ్యోతి కమ్మర్ పల్లి మండల కేంద్రంలో నేడు, రేపు రైతు వేదిక భవనం లో రెవిన్యూ సదస్సు లో భాగంగా అన్ని గ్రామల కు సంబందించిన అప్లికేషన్ స్వికరిస్తామని తహసీల్దార్ ప్రసాద్, ఆర్ ఐ శరత్ కుమార్ లు తెలిపారు.దీనిని మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు వినియోగించు కోవాలన్నారు.

## ఇరవై సంవత్సరాల కల నేరవేరిన వేళా

బాల్కొండ ఆర్ సి జూన్ 18 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీంగల్



మండల్, చెంగల్ గ్రామంలో 'బైపాస్ బీటీ రోడ్ పనులు' బుధవారం ప్రారంభించారు,ఈ రోడ్డు "చెంగల్ గ్రామ ప్రజల ఇరవై సంవత్సరాల కల" కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ రోడ్డు నిర్మించడం ద్వారా చెంగల్ గ్రామ ప్రజల కల నెరవేరిందని గ్రామప్రజాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ బైపాస్ రోడ్ నిర్మాణానికి ఎంతో కృషిచేసి మంత్రులతో అధికారులతో మాట్లాడి ఈ రోడ్డును శాంక్షన్ చేయించిన గౌరవ శ్రీ "ముత్యాల సునీల్ కుమార్" గారికి చెంగల్ గ్రామ ప్రజలు ఎల్లపుడు రుణపడి ఉంటామని ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసాపురం.జీవన్,కాంగ్రెస్ పార్టీ మండల ట్రెజరర్ దుమల.రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు నూతుల.రమేష్, యూత్ ప్రెసిడెంట్ ఆర్మూర్ రవి, సీనియర్ నాయకులు వసంత్ రెడ్డి, అడపా రాజేశ్వర్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం





కామారెడ్డి జిల్లా బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 18. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంక్లూజీవ్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా సి డబ్ల్యూ ఎస్ ఎన్ పిల్లలకు వివిధ పాఠశాలలో అడ్మిషన్ ఇప్పించడం జరిగింది. పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యాంకుల మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉ పాధ్యాయులు, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ పాల్గొన్నారు.

## కార్మిక వర్గ పోరాటాల బలోపేతం కోసమే టియుసిఐ మహాసభలు

– టియుసిఐ జిల్లా సభలు జయప్రదం చేయండి
– సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కామారెడ్డి జిల్లా నాయకులు బి కిషోర్ వెల్లడ
– విప్లవ కార్మిక వర్గ పోరాటాల బలోపేతం కోసమే సిరికొండలో టియుసిఐ మహాసభలు అని



కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 18: కామారెడ్డి సిరికొండలో జరిగే టియుసిఐ జిల్లా సభలను జయప్రదం చేయాలని. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్. కామారెడ్డి. జిల్లా నాయకుడలు. బి. కిషోర్ మాట్లాడుతు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పూర్తిగా కార్మిక వ్యతిరేక చర్యలను తీసుకుంటుందన్నారు. ప్రధాని మోడీ సంపన్నులకే సర్వం దోచిపెడుతున్నారన్నారు. శ్రమజీవులైన కార్మిక వర్గాన్ని పూర్తిగా అన్యాయం చేస్తూ రోడ్డుమీదికి నేడుతున్నారన్నారు. ఎన్నో పోరాటాలతో సాధించకుండా కార్మిక చట్టాలను ఒక్క కలంపుటితో రద్దుచేసి కార్మికుల పొట్ట కొడుతున్నారు అన్నారు. వారికి హక్కులు లేకుండా చేసే కుట్రకు పూనుకున్నారని. కార్మికుల సంక్షేమం మరిచి ఓన్లీ కోటీశ్వరులకి సర్వం అన్నట్లుగా వివరిస్తున్నారు. ఈ విషయం పరిస్థితులలో కార్మిక వర్గం ఐక్యం కావలసిన అవసరం ఉందన్నారు. ఎన్నో పోరాటాలతో సాధించకుండా కార్మిక చట్టాలను ఒక్క కలంపుటితో రద్దుచేసి కార్మికుల పొట్ట కొడుతున్నారు అన్నారు. వారికి హక్కులు లేకుండా చేసే కుట్రకు పూనుకున్నారని. కార్మికుల సంక్షేమం మరిచి ఓన్లీ కోటీశ్వరులకి సర్వం అన్నట్లుగా వివరిస్తున్నారు. ఈ విషయం పరిస్థితులలో కార్మిక వర్గం ఐక్యం కావలసిన అవసరం ఉందన్నారు.అందులో భాగంగానే కార్మిక వర్గ ఐక్యత కోసం టి యు సి ఐ పనిచేస్తుందన్నారు. సిరికొండలో జరిగే జిల్లా మహాసభల్లో చేపట్టిన కార్మిక పోరాటాలు సమీక్షించుకొని , చేపట్టబోయే భవిష్యత్తు కార్మిక పోరాటాలను రూపొందించుకొని కొత్త కార్యవర్గం ఎంచు కోని నూతన ఉత్సహాముతో టియుసిఐ బలోపేతంకు కృషి చేస్తుందన్నారు. బలమైన ఐక్య విప్లవ పోరాటాలే కార్మికుల బ్రతుకుల్లో వెలుగు నింపగలుగుతుంది అన్నారు. టియుసిఐ జిల్లా మహాసభలు విజయవంతం కోసం కార్మికులు, కర్శకులు,విద్యార్థు, మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్. కామారెడ్డి జిల్లా నాయకులు యస్. కిషోర్. సురేష్.ప్రకాష్ మండల నాయకులు గోపాల్.రాజు. వెంకన్న. మురళీ.సాయిబాబా. తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి

– కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి

నిజామాబాద్, జూన్ 18 : జిల్లాలో చేపట్టే రోడ్ల విస్తరణ, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి అనవసర జాప్యానికి తావు లేకుండా భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ వీసీ కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్ల విస్తరణ, రైల్వే పనులు, నీటి పారుదల, జాతీయ రహదారులు, పరిశ్రమల స్థాపన తదితర వాటికి అవసరమైన భూసేకరణపై సంబంధిత అధికారులతో శాఖల వారీగా కలెక్టర్ బుధవారం సమీక్ష నిర్వహించారు. నిర్దేశిత పనుల కోసం అవసరమైన స్థల సేకరణకై ఇప్పటివరకు తీసుకున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ ప్రక్రియకు సంబంధించి రైతులతో సంప్రదింపులు జరుపుతూ, నష్టపరిహారం నిర్ణయంలో సానుకూల ధోరణిని అవలంభించాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ, భూసేకరణపై పెండింగ్ లో ఉన్న అప్పీల్ లను వేగంగా పరిష్కరించాలని అన్నారు. వారం అనంతరం భూసేకరణపై మళ్ళీ సమీక్ష చేస్తామని, స్పష్టమైన ప్రగతి కనిపించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, మెప్మా పీ.డీ రాజేందర్, కలెక్టరేట్ పర్యవేక్షకుడు భాస్కర్, రైల్వే, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, ఇరిగేషన్, టీజీఐఐసి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సంకల్ప సభ







బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 18. భారతీయ జనతా పార్టీ బాన్సువాడ పట్టణం శాఖ ఆధ్వర్యంలో సంకల్ప సభ ఏర్పాటు చేయడం జరిగింది కార్యక్రమంలో బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చినరాజులు ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని రామాలయంలో మొక్కలను నాటడం జరిగింది అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాల కాలంలో మోడీ నాయకత్వంలో సేవ సుపరిపాలన పేదల సంక్షేమమే ధ్యేయంగా మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ప్రతి సవాళ్లను ఎదుర్కొని విజయం సాధిస్తుందని అన్నారు ఆర్థిక సవాళ్లను ఎదుర్కొని భారత్ అభివృద్ధి చెందుతున్న గ్లోబల్ ఆర్థిక శక్తిగా ఎదుగుతుంది. భారత్మాల హైవే నెట్వర్క్, స్మార్ట్ సిటీలు, రైలు, వాయు కనెక్టివి వేగవంతమైన విస్తరణ వంటి ప్రాజెక్టులు భారతదేశ స్థాయిని పెంచడంలో ఎం దోహదపడ్డాయి.సాంకేతిక ఆవిష్కరణలు, అభివృద్ధి, అంతర్జాతీయ దౌత్యం వంటివి భారతదేశాన్ని ప్రపంచ శక్తి మార్చేందుకు దోహదపడుతున్నాయి. సబ్ కా సాథ్, సబ్ కా విశ్వాస్ మంత్రంతో సమ్మిళితమైన, అభివృద్ధి ప్రధానమైన, అవినీతి రహితమైన పాలన ను అందించే దిశగా దేశాన్ని నడిపిస్తున్నారు.ఆర్థిక కార్యకలాపాలకు దూరంగా ఉండిపోవడమే పేదలకు పెద్ద శాపం అని గుర్తించిన మోదీ ప్రభుత్వం ప్రతి ఒక్క భారతీయునికి బ్యాంకు ఖాతా అందించే లక్ష్యంతో ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన ను ప్రారంభించిందియావత్తు ప్రపంచం సంవత్సరంలో ఒక రోజును అంతర్జాతీయ యోగ దినం గా పాటించాలన్న మోదీ పిలుపునకు ఐక్య రాజ్య సమితిలో అద్భుత స్పందన వచ్చింది. ప్రతి సంవత్సరంలో జూన్ 21వ తేదీని ఐక్య రాజ్య సమితి అంతర్జాతీయ యోగ దినం గా పాటించాలన్న తీర్మానాన్ని177 సభ్యత్వ దేశాలు ముక్తకంఠంతో ఆమోదించాయి. మోడీ ప్రభుత్వంపథకాలు ప్రతి పతి పౌరుడికి చేరడమే ధ్యేయంగా పనిచేస్తున్నారు అని అన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో కొందరికి బిజెపి పార్టీ మీద అపోహలు ఉన్నాయని అవేవీ అవసరం లేదని బిజెపి పార్టీ సంస్థాగతంగా బలంగా ఉందని బిజెపి పార్టీకి బాసులు కార్యకర్తలేనని అన్నారు. బిజెపి పార్టీ కుటుంబ పార్టీ కాదని ప్రాంతీయ పార్టీలో పనిచేసి బాసుల ఆదేశాలకు బానిసలుగా మారిన వారు బిజెపి పార్టీ సిద్ధాంతం అర్థం కాదని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉ పాధ్యక్షులు లక్ష్మీనారాయణ బిజెపి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ బిజెపి పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శులు చిరంజీవి ఉమేష్ పట్టణ ఉపాధ్యక్షులు రామకృష్ణ అనిల్ సిద్ది బాలరాజ్ గజల మహేష్ వెంకట్ బిజెపి మాజీ అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ చిదుర సాయిలు శ్రీనివాసరెడ్డి మోహన్ రెడ్డి చికద రాజు పాశం భాస్కర్ రెడ్డి కొండని గంగారాం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ప్రభుత్వ బ్యాంకుల ద్వారా రుణాలు పొందేల చర్యలు తీసుకోవాలి



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 18. రైతులను అధిక వడ్డీ రుణాలు భారీ నుండి తప్పించి ప్రభుత్వ బ్యాంకుల ద్వారా రుణాలు పొందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి టి నాగరాణి ఆదేశించారు. బుధవారం కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి రైతు వేదికలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా రైతులకు రుణాల మార్పిడి, మంజూరు పై న్యాయ చైతన్య సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని బ్యాంకు అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు. ఆర్బిఐ సూచనలు మరియు రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు రైతులకు రుణాలు మంజూరులో ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పిస్తున్నామని నాగరాణి అన్నారు. అవగాహన లోపంతో రైతులు అధిక వడ్డీలకు ప్రైవేటు వ్యక్తుల దగ్గర అప్పులు చేస్తున్నారని దీని వల్ల అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొనీ ఆర్థికంగా నష్టపోతున్నారని ఆమె అన్నారు. రైతులు బ్యాంకుల్లో రుణాలు పొందడానికి వ్యవసాయ అధికారులు సహకరించాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించి రైతులు నష్టపోయినప్పుడు అధికారులు సానుకూలంగా స్పందించి సహకరించాలని సూచించారు. రైతులు ఆత్మహత్యలకు దూరంగా ఉండి బాధ్యతతో బ్యాంకు రుణాలు చెల్లించాలని అన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ.. ప్రణాళిక ప్రకారం గతేడాది 3000 కోట్ల రూపాయలు పంట రుణాలు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకోగా 2600 కోట్లు మంజూరు చేశామని అన్నారు. రైతులకు రుణాలు ఇవ్వడంలో ఎదురయ్యే సమస్యలపై తమ దృష్టికి తీసుకురావాలని లీడ్ బ్యాంకు మేనేజర్ తెలిపారు. రైతులకు వంట రుణాలతో పాటు తక్కువ వడ్డీ రేటు కు బంగారం పై రుణాలు ఇస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ.. రైతులు ఏ విధమైన రుణాలు పొందడానికి అవకాశం ఉందో తెలుసుకోవడానికి ఫైనాన్షియల్ లిటరసీ క్యాంప్స్ ఏర్పాటు చేసేలా బ్యాంకు అధికారులు మరియు వ్యవసాయ శాఖ చర్యలు తీసుకుంటామని అన్నారు. అందుకు కావలసిన సహకారాన్ని వ్యవసాయ శాఖ అధికారులు అందిస్తారని అన్నారు. రైతులకు వంటల బీమా పై అధికారుల అవగాహన కల్పించాలని, రుణాల మంజూరులో అధికారులు రైతులకు సహకరించాలని రైతు సంఘం అధ్యక్షుడు శ్రీహరి ఆర్ ఏ ఓ అన్నారు. అనంతరం రుణాల మంజూరు లో ఎదురయ్యే సమస్యలపై రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి, ఏడిఏ అపర్ణ, ఏవో లు, ఏ ఈ ఓ లు. బ్యాంక్ అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# అయినాపూర్ పాఠశాల అభివృద్ధికి ఆర్థికసాయం

– రసూలాబాద్ మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్



కొమురవెల్లి,జూన్18,(ప్రజాజ్యోతి) కొమురవెల్లి మండలంలోని అయినాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధికి అవసర రిత్యా రసూలాబాద్ మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్ పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు,ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల మౌలిక వసతులపై అభివృద్ధికై స్వామి గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి పదివేల రూపాయలు అందజేయడం జరిగిందని అంతేకాకుండా వారి అబ్బాయిని ఈరోజు మా పాఠశాలలో చేర్పించడం చాలా సంతోషమని పదిమంది విద్యార్థులను ప్రైవేటు పాఠశాల నుండి మన ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం చాలా గొప్ప విషయమని తెలుపుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉచిత దుస్తులు ఉచిత పాఠ్య పుస్తకాలు సాంస్కృతిక క్రీడా మైదానం ఎటువంటి ఫీజు లేకుండా ఉచిత విద్య అందిస్తుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కవి గాయకులు పిన్నింటి రత్నం,ఉపాధ్యాయులు పబ్బోజు రాజమౌళి, జి దశరథం,డి రాజయ్య,ఎస్ సిద్ధిలింగం,డి అజిత విజయ్ కుమారి, బి సంధ్యారాణి,ఎం యాదగిరి, ఎం శివుడు,ఎం ఎల్లయ్య, డి వెంకటయ్య,ఎస్ జైపాల్ రెడ్డి,ఎండి సయ్యద్, జి సుజాత, పి నర్సింలు, వెంకటేష్, బాలరాజులు పాల్గొన్నారు.

# గత 30 ఏళ్ళుగా పనిచేస్తున్న సీనియర్ కళాకారులను ఆదుకోవాలి

– తెలంగాణ పోక్ ఇండస్ట్రీ రాష్ట్ర అధ్యక్షులు పత్తిపాటి రమణాకర్



జగదేవపూర్. జూన్ 18(ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్రంలో గత 30 ఏళ్లుగా పనిచేస్తున్న సీనియర్ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ పోక్ ఇండస్ట్రీ రాష్ట్ర అధ్యక్షులు పత్తిపాటి రమణాకర్ అన్నారు. బుధవారం జగదేవపూర్ మండలంలోని తీగుల్ నర్సాపూర్ లోని కొండ పోచమ్మ ఆలయం వద్ద తెలంగాణ పోక్ ఇండస్ట్రీ రాష్ట్ర కార్యనిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకంను పాటల రూపంలో ప్రజలలోకి తీసుకొని పోవడానికి ప్రతి కళాకారుడు కీలకపాత్ర పోషించాలని అన్నారు. త్వరలో హైదరాబాద్ వేదికగా 30 ఏళ్లుగా పనిచేస్తున్న సీనియర్ కళాకారులతో కలిసి బహిరంగ సభ నిర్వహించి సభకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని, మంత్రులను ఆహ్వానం చేసి సభ నిర్వహిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మా కళాకారులను ఆదుకోవాలని అన్నారు. గత 30 సంవత్సరాల నుండి కళనే నమ్ముకుని జీవనం సాగిస్తూ, తెలంగాణ ఉద్యమంలో 20 సంవత్సరాల పైగా ఎనలేని కృషిచేసి తెలంగాణ రావడంలో ప్రధాన భూమిక వహించింది తెలంగాణ పోక్ ఇండస్ట్రీకి చెందన సీనియర్ కళాకారులు ఉన్నారని అన్నారు. తెలంగాణలోని సీనియర్ కళాకారులకు ఇప్పటి వరకు తెలంగాణ పోక్ ఇండస్ట్రీలోని కళాకారులు ప్రభుత్వం నుంచి లబ్ధిపొందలేదని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలనలో కళాకారులకు న్యాయం జరిగేలా కోరాలని అన్నారు. ఇప్పటి తెలంగాణలోని ప్రతి ఉమ్మడి జిల్లాలో కళాకారులను ప్రోత్సహించేలా ప్రతి నెలకు ఒక సభలు నిర్వహిస్తామని అన్నారు. ప్రభుత్వం ఒక్కొక్క కళాకారునికి హైదరాబాద్ లో 500 గజాల భూమిని ఇంటి స్థలం ఇవ్వాలని, కళాకారులకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను మంజూరు చేయాలని, వృద్ధ కళాకారులకు పెన్షన్లు ఇవ్వాలని, కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇస్తూ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని, తెలంగాణ పోక్ ఇండస్ట్రీలోని కళాకారులకు ఆరోగ్య భీమా ఇన్సూరెన్స్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పోక్ ఇండస్ట్రీ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సత్తార్ బాయ్, రాష్ట్ర కోశాధికారి గజ్వేల్ వేణు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జివిల్ నాందేవ్, ఫోక్ ఇండస్ట్రీ రాష్ట్ర కమిటీ సలహాదారులు దరువు అంజన్న, వరంగల్ శ్రీనివాస్, జంగిరెడ్డి, కోదాడ శీను, కళాంజలి రాజేష్, చికోడు నరసింహులు, కాదూరి గణేష్, వస్పరి విష్ణు, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు జడల రమేష్, శంకర్ బాబు, మంకాల ప్రసాద్, మల్లిక్ తేజ, మంకాల నాగేష్, నవీన్ సాంబారే, పాత శ్రీధర్, ఘన్ శ్యామ్, కోడం సంతోష్, కోడం అజయ్, మల్లం మధు, మధు బాబు శాస్త్రి, చీకోటి నర్సింహులు, వినోద్ తదితరులను పాల్గొన్నారు.

# అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

– కొండపూర్‌లో ఘటన – అనాథలైన భార్య పిల్లలు



జగదేవపూర్: జూన్ 18(ప్రజాజ్యోతి) అప్పులు ఓ కౌలు రైతును బలిగొన్నాయి. వాటిని తీర్చే మార్గం కనిపించక ఓ యువ కౌలు రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా కొండాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన తీగుళ్ల రాజు (35) అనే యువ కౌలు రైతు గత కొన్నేళ్లుగా పక్క గ్రామం దౌలాపూర్ లో ఓ రైతు వద్ద 3 ఎకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా రాజుకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేకపోవడంతో ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల వద్ద పెట్టుబడుల కోసం, కుటుంబ పోషణ నిమిత్తం సుమారు రెండు లక్షల వరకు అప్పులు చేశాడు. వాటిని తీర్చే మార్గం కనిపించక ఇంట్లో మనోవేదన చెందేవాడు. మృతుడు రాజు మనోవేదనతో ఇటీవల పక్షవాతానికి గురయ్యాడు. చేసిన అప్పులు, తీర్చే మార్గం లేక సతమవుతున్న రాజును అనారోగ్యం మరింత కలిచివేసింది. దీంతో తాను బ్రతికున్న ఏమీ ప్రయోజనం లేదని ఆవేదనతో మంగళవారం సాయంత్రం కుటుంబ సభ్యులు ఎవరు లేని సమయంలో తన పురిగుడిసెలోనే పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కూలి పనులు ముగించుకుని ఇంటికి వచ్చిన భార్య రాధ గమనించి కుటుంబీకుల సహాయంతో గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడు రాజు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాజు రాత్రి 12 గంటలకు మృతి చెందాడు. మృతునికి కుమారుడు చరణ్, ఇద్దరు కూతుర్లు చైతన్య, వైష్ణవిలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు జగదేవపూర్ పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రశాంత వాతావరణంలో వచ్చే ఎన్నికలు జరుపుకోవాలి

– ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి
– తొగుట సీఐ షేక్ లతీఫ్ – రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి



రాయపోల్ జూన్18. ప్రశాంత వాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికలను జరుపుకోవాలని తొగుట సీఐ షేక్ లతీఫ్ అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని అనాజిపూర్ గ్రామంలో పర్యటించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ లతీఫ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎటువంటి గొడవలు జరగకుండా అందరూ ప్రజాస్వామ్య బద్దంగా సజావుగా ఎన్నికలు నిర్వహించే విధంగా ప్రజలు సహకారం అందించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అంతేకాకుండా సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని. అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు చెప్పరాదని తెలియని లింకులు క్లిక్ చేయవద్దని. డిజిటల్ అరెస్టులను నమ్మరాదని గుర్తు చేశారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నందున ప్రజలందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని. ద్విచక్ర వాహనాదారులు కచ్చితంగా ధరించాలని ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గంజాయి. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని. గ్రామాల అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా తొగుట సిఐ షేక్ లతీఫ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి. ఏఎస్ఐ రాజు పోలీసులు. గ్రామస్తులు. యువకులు తదితరులు పాల్గొన్నారు

# పెళ్లి రోజు 25 మొక్కలు



జగదేవపూర్: జూన్ 18(ప్రజాజ్యోతి) గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన లో జగదేవపూర్ మండలంలో అలిరాజ్ పేట గ్రామానికి చెందిన భాగంగా మొగిలి లలిత నరసింహరెడ్డి పెళ్లి రోజు సందర్భంగా 25 మొక్కలు జగదేవపూర్ ప్రముఖ దేవస్థానం మధునదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో ఆలయ ప్రధాన అర్చకులు ఇట్టి రెడ్డి అర్చన శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో 25 మొక్కలు మొక్కలు నాటారు. గజ్వేల్ నియోజకవర్గ హరితసేన ఇంచార్జ్, సినీ హీరో అనిల్ మొగిలి తల్లి తండ్రులు మొగిలి లలిత నరసింహారెడ్డి గార్ల 38వ వివాహ వార్షిక పెళ్లిరోజు సందర్భంగా జగదేవపూర్ మండల్ లోగల స్థానిక ప్రముఖ దేవస్థానం మధునదుర్గమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ రావు పిలుపుమేరకు వారు చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో 25 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మొగిలి లక్ష్మి, వశిష్ట రెడ్డి, ఆలయ పెద్దలు, ఇట్టిరెడ్డి -హనుమంత రెడ్డి, సువర్ణ రెడ్డి,వెంకట్ రెడ్డి, రమ,ఇట్టి రెడ్డి -అర్చన శ్రీధర్ రెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ భరోసా



సిద్ధిపేట( ప్రజా జ్యోతి) రైతులకు అండగా కాంగ్రెస్ భరోసాను ఎల్లప్పుడూ అందిస్తుంది అని కాంగ్రెస్ పార్టీ స్థాపించిన నాటి నుండి ఎప్పుడు రైతుల పక్షాన నిలబడింది అని కాంగ్రెస్ ది రైతుల ప్రభుత్వం అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో వానకాలం సందర్భంగా రైతులకు రైతు బంధును వారి ఖాతాలోకి నగదు జమ చేసి భరోసా కల్పించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ కి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ మాట ఇచ్చిందంటే వెనక్కి తీసుకోదు అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం అని ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అని అన్నారు. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతుంది అని మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలి దీవించాలని అని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారు అని అన్నారు. 10 సంవత్సరాల పాటు ప్రజలు రైతుల ఉసురు పోసుకున్న కేసీఆర్ ను ప్రజలు క్షమించరు అని అన్నారు. మీరు చేసిన పాపాలు అవినీతి అంత బయటపడింది అని ప్రజలు రైతులు అన్ని గమనిస్తున్నారు అని అన్నారు. టెలిఫోన్ ట్యాపింగ్ ఈకార్ రేసింగ్ కాళేశ్వరంలాంటి ప్రతి పథకంలో అవినీతి జరిగింది అని మండిపడ్డారు. కల్వకుంట్ల కుటుంబం త్వరలోనే జైలుకెళ్లడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ ఆలకుంట మహేందర్ పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్ మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హర్షద్ పట్టణ మైనార్టీ అధ్యక్షులు సలీం ఫయాజ్ అనిల్ పవన్ విగ్నేష్ చందు సుధీర్ నజ్జు పాల్గొన్నారు

# విద్య ద్వారానే సమసమాజ నిర్మాణం

– గురుకులా పాఠశాలలు సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలి
– బాలికల విద్యను తల్లిదండ్రులు ప్రోత్సహం అందించాలి
– అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కొరివి వినయకళ





రాయపోల్ జూన్ 18 ప్రజా జ్యోతి: విద్య ద్వారానే సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కొరివి వినయ కళ పేర్కొన్నారు. గురుకులాల్లో అడ్మిషన్స్ పైన మిట్టపల్లి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వనజ తో కలిసి మండల వ్యాప్తంగా పలు పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పలువురు ప్రిన్సిపాల్స్ తో కలిసి మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగిపోవడానికి విద్య ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి గురుకులాల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని అంది పుచ్చుకొని సామాజికంగా ఆర్థికంగా ఎదగడానికి ఉపయోగించుకోవాలని కోరారు. జ్ఞానమే సమాజంలో మన స్థాయిని నిర్ణయిస్తుందని, జ్ఞానాన్ని అర్జించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ అవకాశాన్ని అంది పుచ్చుకొని సామాజికంగా ఆర్థికంగా ఎదగడానికి ఉపయోగించుకోవాలని కోరారు. జ్ఞానమే సమాజంలో మన స్థాయిని నిర్ణయిస్తుందని, జ్ఞానాన్ని అర్జించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న విద్య అవకాశాలను అందిపుచ్చుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కూడా దక్కుతాయని పేర్కొన్నారు. యువత అనేక వ్యసనాలకు బానిసలుగా మారి భవిష్యత్తును వృధా చేసుకుంటున్నారని , వాటన్నింటి నిర్మూలనకు విజయ్ సరైన ఔషధమని పేర్కొన్నారు. విద్య ద్వారా మంచి చెడుల విచక్షణ తెలుస్తుందని తద్వారా సమాజంలో జీవించడానికి అవసరమైన మౌలిక విషయాలను అవగాహన చేసుకోవడానికి వీలు కుదురుతుందని అన్నారు. సమాజంలో మార్పుకు నాంది పలికిన అంబేద్కర్,పూలే విద్య ద్వారా మాత్రమే ప్రపంచ చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. కావున ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య మరియు సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని, గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని సూచించారు. అనంతరం మండల ప్రభుత్వ కళాశాల, మోడల్ స్కూల్, కె జి బి వి లలో అడ్మిషన్ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ హేమ లత, పుష్ప లత,డాక్టర్ జి ఆర్ రమాదేవి, డాక్టర్ సుహాసిని, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహం పంపిణీ

– 354 వ రోజుకు చేరుకున్న ఉచిత అల్పాహార పంపిణీ
– లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్ సీ రాజమౌళి జన్మదిన వేడుకలు

గజ్వేల్ :- జూన్ 18 ప్రజాజ్యోతి. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ బుదవారం నాల్గవ సంవత్సరం 354 వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా లయన్ గోలి సంతోష్,లయన్ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని, లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ప్రతి రోజు ప్రభుత్వ దవాఖాన వద్ద అల్పాహారం పంపిణీ చేయడం జరిగిందని అందులో భాగంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి జన్మదిన సందర్భంగా అల్పాహారంతో పాటు బ్రెడ్ అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగిందని, పదవికి వన్నె తెచ్చిన తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు, ద్వారకా వెంచర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొండి

– డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



గజ్వేల్ జూన్ 18 ప్రజాజ్యోతి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులలో బాగంగా బుధవారం నాడు గజ్వేల్ మండల్ అనంతరావుపల్లిలో తాజా మాజీ సర్పంచ్ దాసరి మహేందర్ తో కలిసి డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి భూ సమస్యలున్నవారిని ఈ సదస్సును సద్వినియోగం చేసుకొవాలని కొరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ భారతి సదస్సులలో వందలాది భూ సమస్యలతో కూడిన ధరఖాస్తులు వస్తున్నందున వాటిని పటిష్టంగా బద్రపరిచి పరిష్కరించాలనన్నారు. గతంలో మాదిరిగా పేరుకు ధరఖాస్తులు తిసుకొని బట్టదాఖలు చేయొద్దన్నారు.భూ సమస్యలు పరిష్కరించి పెదల బతుకులలో వెలుగులుతెచ్చి స్వంత భూహక్కుదారులుగా గుర్తించబడేవిధంగా చేయలన్నారు.ఈ కార్యక్రమంలో దావనమైన మల్లేశ్,డి మల్లేశ్,ఐలయ్య,డి యాదయ్య,దాసరి రాజు,దావనమైన నర్సింలు,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బుక్స్, పెన్నులు పంపిణీ



గజ్వేల్ జూన్ 18 ప్రజాజ్యోతి.. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి పుట్టినరోజు సందర్బంగా బుదవారం గజ్వేల్ మండలం అహ్మదిపూర్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు బుక్స్, పెన్సిల్స్, పెన్స్, వాటర్ బాటిల్స్, డ్రాయింగ్ మెటీరియల్స్ మరియు ఎగ్జామ్ పాడ్స్ పాఠశాల అధ్యాపకుడు బ్రహ్మాండ్లపల్లి బిక్షపతి మరియు పాఠశాల హెడ్మాస్టర్ సుధాకర్ అధ్యక్షతన, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, అరీఫ్ మరియు సభ్యుల ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం, జోన్ చైర్మన్ నేతి శ్రీనివాస్, ఐ వి ఎఫ్ రాష్ట్ర బాద్యులు తోట బిక్షపతి అహ్మదిపూర్ యువ నాయకులు రమేష్, ప్రభాకర్, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్, మనం ఫౌండేషన్ మాజీ అధ్యక్షులు ఉత్తునూరి సంపత్, ఐ వి ఎఫ్ జిల్లా అడ్వైసర్ దోమకొండ సతీష్, బి ఆర్ ఎస్ పట్టణ కోశాధికారి కొమురవెల్లి ప్రవీణ్, జిల్లా బాద్యులు అత్తెల్లి వెంకటేష్, అత్తెల్లి బాలేష్, రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చెర్రీ థామస్ జన్మదిన వేడుకలు



మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 18: ఆకలితో ఉన్న పేదలకు తన వంతు సహకరించడంలోనే సంతృప్తి ఉందని చెర్రీ థామస్ అన్నారు.జిల్లా కేంద్రం లోని మెదక్ పట్టణంలోని బుధవారం గ్రోస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 32 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. సంస్థ సెక్రటరీ జాయి మూర్రే బహుమతి దంపతుల కుమారుడు చెర్రీ థామస్ జన్మదిన వేడుక సందర్భంగా ఇట్టి కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. ప్రతి నెలా ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నట్టు జాయ్ ముర్రే స్పష్టం చేశారు.ఇట్టి కార్యక్రమంలో చెర్రీ, ఫెర్రీ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో నాలుగో స్థానానికి చేరుకున్న భారత ఆర్థిక వ్యవస్థ




**పరిగి, జూన్ 18 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలం గడిసింగాపూర్, రూప్ఖాన్ పేట్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు, జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి సూచనతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పదకొండు సంవత్సరాల సేవా సుపరిపాలన వికసిత్ భారత్‌లో భాగంగా బుధవారం గడిసింగాపూర్ గ్రామంలో మండల అధ్యక్షురాలు నీరటి అనసూయ, శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షురాలు బిజెపి కేంద్ర ప్రభుత్వ అభివృద్ధికి ప్రతి ఒక్క కార్యకర్త కలిసి రావాలని బిజెపి పార్టీని ప్రతి ఇంటికి చేరవేయాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు రామ్ యాదవ్ పాల్గొని మోడీ యొక్క 11 సంవత్సరాల సుపరిపాలన గురించి, కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతాలలో పేదలకు అందరికీ అందుబాటులో ఉన్నాయని ప్రతి ఇంటికి కేంద్ర ప్రభుత్వ పథకాలు అందాయని తెలిపారు. మోడీ పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో నాలుగో స్థానానికి చేరుకోవడం జరిగిందని, పేదరికం వేగంగా తగ్గుతుందని, డిజిటల్ ఇండియా దిశగా దూసుకెళ్తుందని, మేకింగ్ ఇండియాలో భాగంగా ప్రపంచ దేశాలకు సవాల్ విసిరి వేగంగా అభివృద్ధి దిశగా పయనిస్తుందని తెలిపారు. అదేవిధంగా వికసిత్ భారత్ సుపరిపాలనకు సంబంధించినటువంటి కరపత్రాలను గడిసింగాపూర్ గ్రామంలో పంచడం జరిగింది. ఇందులో భాగంగా గడిసింగాపూర్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం ముందు మొక్కలను నాటడం జరిగింది. అలాగే రూప్ఖాన్ పేట్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రటరీలు జోగు రమేష్, వీరేష్, జిల్లా బీజేవైఎం జనరల్ సెక్రెటరీ అశోక్, మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నర్సింలు, మండల కార్యదర్శి పసుల నర్సింలు, మధు యాదవ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్లాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ హుండీ లెక్కించిన అధికారులు

- రూ 4 లక్షల 47 వేల 53 రూపాయల ఆదాయం
- అధికారికంగా ప్రకటించిన ఆలయ కమిటీ చైర్మన్ నవీన్ రెడ్డి
- దేవాదాయ శాఖ పరిశీలకులు శాంతు కుమార్



**తాండూర్ జూన్ 18 ప్రజాజ్యోతి :** తాండూర్ మండలం కొత్లాపూర్ గ్రామ శివారులోని శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు ముగియడంతో అధికారికంగా హుండీ లెక్కింపు కోసం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ చెంద్రశేఖర్ ఆదేశాల మేరకు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం హుండీ లెక్కింపుకు పరిశీలకులుగా భూచన పల్లి శివాలయం ఈఓ శాంతు కుమార్ హాజరు కాగా, దేవదర్శక అధికారి (ఈవో) శేఖర్ గౌడ్, దేవాదాయశాఖ కమిటీ సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు హుండీలో సమర్పించిన కానుకల ద్వారా వచ్చిన ఆదాయము రూ, 4 లక్షల 47 వేల 53 రూపాయల ఆదాయం వచ్చినట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 11న ప్రారంభమైన శ్రీ రేణుక ఎల్లమ్మ మాత జాతర ఉత్సవాలు జూన్ 12న ముగిశాయని చెప్పారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ డైరెక్టర్ లతోపాటు వాలంటీర్లు, కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి నేతృత్వంలోని పోలీసుల సహకారంతో ప్రశాంతంగా జాతర ఉత్సవాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవదాయశాఖ కమిటీ చైర్మన్ నవీన్ రెడ్డి, డైరెక్టర్లుబి రాజు, లాలయ్య, సి.లక్ష్మమ్మ,లాల్య నాయక్, శాంతప్ప, ఈశ్వరమ్మ, అఖిలభారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వ) జిల్లా అధ్యక్షురాలు కేపి రేణుక, గ్రామస్తులు ఉన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో 5 వార్డులలో 7 కోట్ల 44 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




**రాజేంద్రనగర్, జూన్ 18 (ప్రజాజ్యోతి) :** రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 7 కోట్ల 44 లక్షల తో కార్పొరేషన్ పరిధిలోని 12,17,18,19,20 వార్డులలోని వడ్డెర బస్తి, అభ్యుదయ నగర్ కాలనీ, మాచన్ పల్లి ఎంక్లేవ్, మల్లికార్జున కాలనీ, సాయి బాలాజీ నగర్, వివేక్ నగర్ కాలనీ వివేకానంద కాలనీ, ఆనంద్ నగర్ కాలనీ, బృందావన్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, ప్రశాంత్ నగర్ కాలనీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్డు వైడనింగ్, వివిధ అభివృద్ధి పనులకు బుధవారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్రతో కలిసి శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్నాను అన్నారు మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీ రోడ్లు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి ఇంక నియోజకవర్గంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను అన్నింటిని అంచలంచలుగా పూర్తి చేస్తామన్నారు.



ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్రెడ్డి, కార్పొరేటర్లు పద్మావతి పాప యాదవ్, సాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి,నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి..!

- విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ..! - నవాపేట్ రవీందర్ గౌడ్




**నందిగామ, జూన్ 18(ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలి అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నవాపేట్ రవీందర్ గౌడ్ అన్నారు. నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో బుధవారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రవీందర్ గౌడ్ సొంత కర్చుతో నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా రెండు జతల యూనిఫాం లు, పాఠ్య పుస్తకాలు, రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం సుశీల, ఉపాధ్యాయురాలు ఫాతిమా, యశ్వంత్, శేఖర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, జింకల జంగయ్య, మహిపాల్, కేశవులు, అవినాష్, సాంబయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో తీరిన సొంత ఇంటి కల..!

రంగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



**నందిగామ, జూన్ 18(ప్రజాజ్యోతి) :** ఇందిరమ్మ రాజ్యం వచ్చాక గ్రామాల్లో పేదల సొంత ఇంటి కలలు నెరవేరుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నవాపేట్ రవీందర్ గౌడ్ అన్నారు. నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ఆధ్వర్యంలో నూతన గృహనిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, కృష్ణయ్య, అంజయ్య, జ్ఞానేశ్వర్, కారోబార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ప్రజా ప్రభుత్వానికి వారధిగా ఉంటాం: వి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి జూన్ 18 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హఫీజ్ పెట్ డివిజన్ అభివృదే ద్యేయంగా హఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత గౌడ్ తో కలిసి పర్యటించిన వి జగదీశ్వర్ గౌడ్.హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ బస్తీ,గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ,హేమ దుర్గ టవర్స్,జనప్రియ అపార్ట్మెంట్స్,డాల్ఫిన్ టవర్స్ నందు ఏఈ ప్రతాప్,హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్బి మేనేజర్ హరి ఇతర అధికారులు,స్థానిక కార్పొరేటర్ పూజిత గౌడ్‌తో కలిసి బస్తీలో పర్యటించారు.టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా బస్తీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు,బస్తీలో నూతనంగా చేపటాల్సిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతోందని,తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ యాదగిరి గౌడ్,కనకమామిడి నరేంద్ర గౌడ్, సుదర్శన్, సంజు సాగర్, ముజీబ్, కామోజీ, లాలూ పటేల్, హమీద్, కాసిం, కృష్ణ, పాషా, మల్లేష్, సంతోష్, విల్సన్, శివప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ గౌడ్
- స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్ లింగయ్య గారిని కలిసినటువంటి తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీపేట రమేష్ గౌడ్



**రాజేంద్రనగర్, జూన్ 18 (ప్రజాజ్యోతి) :** ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్ లింగయ్యను కలిసి వినతి పత్రం అందజేసిన తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో ప్రవేట్ విద్యను వ్యాపారంగా చేస్తున్నటువంటి కార్పొరేట్ విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, విద్యా హక్కు చట్ట ప్రకారం పాఠశాలల ముందు ఉన్నటువంటి టెక్నో, టాలెంట్, గ్రామర్ వీటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టం సెక్షన్ 17 ప్రకారం బాలలను శారీరకంగా మానసికంగా ఇబ్బంది పెట్టకూడదని చెబుతున్న ఆదివారం స్కూలు నడుపుతున్న మండల ఎంఈఓ, డీఈఓ లకు చెప్పిన పట్టించుకోలేదన్నారు.పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రి మేరకు విద్యార్థి సంఘం అనేకసార్లు రెడ్ హ్యాండెడ్ గా ఎంఈఓ లకు బుక్స్ అమ్ముతున్నటువంటి పాఠశాలను గుర్తించి పట్టించడం కూడా జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి డీఈఓ లకు కూడా అనేకమార్లు వినతి పత్రాలు ఇవ్వడం కూడా జరిగిందన్నారు.అయినా అధికారులు చూసి చూడనట్లు వివరిస్తున్నటువంటి పరిస్థితి మధ్యతరగతి కుటుంబాల యొక్క ఆశలను ఆసరాగా చేసుకుని లక్షల రూపాయల దోపిడీ చేస్తున్నటువంటి ప్రైవేట్ వ్యవస్థను కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. ఇకనైనా విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారులు దృష్టి సారించి రైతులకు న్యాయం చేయాలి...

- రెవెన్యూ సదస్సును నామమాత్రంగా చేయవద్దు



**పరిగి, జూన్ 18 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్పూర్ గ్రామంలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పడగల్ల ఆనంద్ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మాసాని పెంటయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆనంద్ మాట్లాడుతూ రెవెన్యూ భూముల గురించి చాలామంది రైతులు బాగా నష్టపోయారని ల్యాండ్ మిస్సింగ్ కావడం కొంతమందికి సక్షన్ డాటా ఎంట్రీ డీఎస్ పెండింగ్ కొత్త బుక్కులు రాకపోవడం ఆన్లైన్ కాకపోవడం దీనివలన ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు వారికి అందడం లేదని అన్నారు. ఈ విషయంలో రెవెన్యూ అధికారులు దృష్టి సారించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. రెవెన్యూ సదస్సు నామమాత్రంగా చూడొద్దని రెండు నెలలు ఈ భూముల పరిష్కారం కాలేని పక్షంలో పెద్ద ఎత్తున రైతులు ఎమ్మార్వో కార్యాలయం దగ్గర నిరసనలు తెలియజేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ ల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పాజీ సేవా సమితి తరపున విద్యార్థులకు వాటర్ బాటిల్స్

- విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలి
- అప్పాజీ సేవా సమితి సభ్యులు ప్రభాకర్ రెడ్డి, దర్మీది రవిశంకర్,




**తాండూర్ జూన్ 18 ప్రజాజ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని శ్రీ మల్లిఖార్జున అప్పాజీ సేవా సమితి సభ్యులు ప్రభాకర్ రెడ్డి, దర్మీది రవిశంకర్ లు విద్యార్థులకు సూచించారు. తాండూర్ మండలం చిట్టి ఘనపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శ్రీ మల్లికార్జున అప్పాజీ జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యయులు నర్సిరెడ్డి సమక్షంలో విద్యార్థులకు మంచినీటి బాటిల్స్ అందజేశారు. అలాగే విద్యార్థులకు మిఠాయి లు పంచిపెట్టి అప్పాజీకి విద్యార్థుల తరఫున జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్నివేళలా సహకరిస్తామని చెప్పారు. గ్రామ స్థాయిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదిగిన ఎందరో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు, గ్రామస్థులు ప్రవీణ్ గౌడ్, దస్తప్ప గౌడ్, అనిల్, పాఠశాల ఉపాధ్యాయులు ప్రమోద్ కుమార్, శశివర్ణ విద్యార్థులు ఉన్నారు.

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

అడిషనల్ కలెక్టర్ లింగ నాయక్, రెవెన్యూ డివిజనల్ అధికారి వాసు చంద్ర



**మోమిన్ పేట జూన్ 18 (ప్రజాజ్యోతి) :** భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరు గుతుందని అడిషనల్ కలెక్టర్ లింగ నాయక్ తెలిపారు. మండల కేంద్రంలో రెవెన్యూ సదస్సులు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లింగ నాయక్ రెవెన్యూ డివిజనల్ అధికారి వాసు చంద్ర తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీక రించేందుకు, కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. దరఖాస్తుదారులకు, సహకరిం చేలా, హెల్ప్ డెస్క్‌ను, అందుబాటులోఉంచి, ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా, దరఖాస్తులను, రిజిస్టర్లలో నమోదు చేస్తూ, పూర్తి డాటా ను ఆన్లైన్లో పొందుపరుస్తు న్నామన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను, తూచా తప్పకుండా, పాటిస్తూ నూతన ఆర్ఆర్ చట్టం, నిబంధనల ప్రకారం, దరఖాస్తులు స్వీకరించి, వాటి పరిశీలన, విచారణ ప్రక్రి యలను నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి ఎమ్మార్వో రవీందర్ డిప్యూటీ ఎమ్మార్వో సురేష్ కుమార్ ఆర్ఐలు, గోవర్ధన్, సరిత, జూనియర్ అసిస్టెంట్లు, మహేష్ గౌడ్, అలివేలు, రెవెన్యూ సిబ్బంది, కార్యద ర్శులు కాంగ్రెస్ నాయకులు సుభాష్ గౌడ్, ఏ రాజ్ పాషా, మహంత్ సామి, ఎజాజ్ పటేల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## శివ గంగా కాలనీలో సుమారు 24.00 లక్షల వ్యయంతో సి.సి రోడ్డు పనులు



**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 18 (ప్రజాజ్యోతి) :** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని శివగంగా కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులుతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి సుమారు రూ 24.00 లక్షల వ్యయంతో నూతన సి.సి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొప్పుల మాట్లాడుతూ హయత్ నగర్లోని శివారు ప్రాంతాలైన డివిజన్లో ప్రతి కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సిసి రోడ్డులు, భూగర్భ డ్రైనేజీ లైన్లు కనీస మౌలిక సదుపాయాలను కల్పించడంలో ప్రతినిత్యం జిహెచ్ఎంసి అధికారులతో కొట్లాడి మరి నిధులు మంజూరు చేయించుకుంటూ దినదిన అభివృద్ధి చెందుతున్న కాలనీలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడమే తన వంతు బాధ్యతగా ప్రజల ఆశీర్వాదంతో ముందుకు కొనసాగుతున్న అన్నారు. కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులలో కాలనీవాసులు భాగ్యస్వాములై భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా రోడ్డును చేపట్టాలన్నారు.సి.సి రోడ్డు పనులను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలని సూచించి. సరైన నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డును నిర్మించాలని గుత్తేందారులుకు సూచించారు. ఈ కార్యక్రమంలో తొంట బాబు,సతీష్ రెడ్డి,వెంకటేష్,శ్రీనివాస్ చారి, రాజేశ్వరి, రవీందర్ రెడ్డి,శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్,చంద్రారెడ్డి మరియు బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్దార్ నగర్ గ్రామం యొక్క తైబజార్ వేలంపాట




**షాబాద్ జూన్ 18(ప్రజా జ్యోతి) :** సర్దార్ నగర్ గ్రామం యొక్క తైబజార్ వేలంపాట తేదీ 23/06/2025 నాడు ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించబడుతుంది. ఈ తై బజార్ వేలంపాటలో పాల్గొనాలనుకునేవారు ప్రవేశ రుసుము 2000/- రూపాయలు %ఐటి% బ్యాంకు సర్దార్ నగర్ నందు డిమాండ్ డ్రాఫ్ట తీసి సర్దార్ నగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కు అందజేయగలరు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

### ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల్ టౌన్,జూన్ 18, (ప్రజాజ్యోతి) : జగిత్యాల పట్టణ 31 వ వార్డులో టీయూఫ్ఐడీసీ నిధులు 20 లక్షలతో నూతనంగా వేసిన



280 మీటర్ల సీసీ రోడ్డు పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో నాయకులు గోలి శ్రీనివాస్ అడువాల లక్ష్మణ్,అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,మీర్ ఖాజిం అలీ,సుల్తాన్ ఉద్దీన్ అహమ్మద్, చెట్పల్లి సుధాకర్,దుమాల రాజ్ కుమార్,ములసపు మహేష్,బిక్షపతి,ఏఈ శరన్, రవి శంకర్,క్రాంతి, మున్సిపల్ సిబ్బంది,మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**- నేరవేరుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల కళ**
**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

మల్లాపూర్ జూన్ 18,ప్రజాజ్యోతి: అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. మల్లాపూర్ మండలకేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బుధవారం భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



పాల్గొని భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం ఆనందం ఉందని, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఎన్నో ఏండ్లుగా ఎదిరూచూస్తున్న వారి కళ నెరవేరుతుండంతో ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలా మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడిం పత్రాలను అందించి, భూమి పూజ చేసి నెరవేర్చిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను,ఇతర హామీలను నెరవేరుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి,మండల అధ్యక్షుడు పుంద్రా శ్రీనివాస్ రెడ్డి,నల్ల రాజన్న,మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత-నర్సయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నూతిపెల్లి రాజం, బద్దం రాధా-సుధాకర్,సిరిపురం రవి, బండారి రమేష్, సిర్పూర్ మాజీ సర్పంచ్ బాపురెడ్డి మరిపల్లి మల్లయ్య, చింతకుంట సంజీవ్, కోటగిరి ఆనంద్ గౌడ్,జెటోత్ రాజేష్,పెరుమాడ్ల రాజేందర్ గౌడ్, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో వైద్యానికి నిర్లక్ష్యం

### మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

చొప్పదండి, జూన్ 18(ప్రజా జ్యోతి): మెడికల్ కళాశాలల్లో తగిన సౌకర్యాలు లేవని ఎన్ ఎం సి నోటీసులు ఇవ్వడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ విమర్శించారు. గత బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 26 వైద్య కళాశాల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ కళాశాలలో సరైన వసతులు లేవని, మౌలిక సదుపాయాలు లేవని మెడికల్ కమిషన్ పేర్కొందని అన్నారు. డీఎంఈలు, హెల్త్ కార్యదర్శిలు తమ ముందు ప్రత్యక్షంగా హాజరుకావాలని ఎన్ఎంసి నోటీసులు ఇవ్వడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. ప్రజల ఆరోగ్యానికి, నిరుపేద మెడికల్ విద్యార్థులకు ఎంతో ముఖ్యమైన ఈ విషయంపై ప్రభుత్వ ఆలస్యంగా మేల్కోవడం హాస్యాస్పదమన్నారు. పరిపాలనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాలికి వదిలేశారని, ప్రతీకార రాజకీయాల పట్ల మాత్రం శ్రద్ధ వహిస్తున్నారని అన్నారు. వందలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని విమర్శించారు.

## టి యు డబ్ల్యూ జే జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బాల శివప్రసాద్ కు ఘన సన్మానం

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 18: కాల్వ శ్రీరాంపూర్ మండలంలో సూర్య దినపత్రిక విలేఖరి బాలే శివప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈయనను బుధవారం రోజున పలువురు నాయకులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఘాజనవేన సదయ్య మాజీ సర్పంచులు మంద వెంకన్న ఆడేపు రాజు ఓరుగంటి కొమురయ్య గౌడ్ ఆరెల్లి రమేష్ మాజీ ఎంపీటీసీలు పొట్యాల మొండయ్య మొగిలి సదానందం బంగారు రమేష్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు మార్కెట్ డైరెక్టర్లు ఈయన రవి రామచంద్రం శ్రావణ్ సంపత్ మల్లారెడ్డి భూమిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పాలనలో మెడికల్ కళాశాలల భవితవ్యం ప్రశ్నార్థకం

### మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల్ టౌన్,జూన్ 18, (ప్రజాజ్యోతి): జగిత్యాల మెడికల్ కాలేజీలో మౌలిక వసతులు లేక జాతీయ వైద్య మండలి నోటీసులు జారీ చేసిన సందర్భంగా జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో ప్రారంభించిన ప్రభుత్వం మెడికల్ కాలేజీల భవితవ్యం రేవంత్ రెడ్డి పాలనలో ప్రశ్నార్థకంగా మారిందనీ అన్నారు.జగిత్యాల జిల్లా మెడికల్ కాలేజ్ కు నోటీసులు రావడం సిగ్గుచేటు అని అన్నారు.జగిత్యాల జిల్లా మెడికల్ కాలేజీ తో పాటు 26 మెడికల్ కాలేజీల్లో నిబంధనలకు అనుగుణంగా సౌకర్యాలు వసతులు లేకపోవడంపై ఈ నెల 18 న ఎన్ ఎమ్ సీ ముందు ప్రత్యక్షంగా హాజరుకావాలని హెల్త్ సెక్రటరీ, డీఎంఈ కి నోటీసులు ఇవ్వడం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శనం అని అన్నారు.2014లో స్వరాష్ట్రం ఏర్పడ్డ నాటికి తెలంగాణలో ఐదు ప్రభుత్వ ,15 ప్రైవేట్ మెడికల్ కాలేజీలు వాటిలో 2850 ఎంబిబిఎస్ సీట్లు మాత్రమే ఉండేవి అని అన్నారు తెలంగాణ ఏర్పాటు అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కో జిల్లాకు ఒక్క మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడంతో 2023 అక్టోబర్ నాటికి మొత్తం కళాశాలల సంఖ్య 56 సీట్ల సంఖ్య 8340 కి చేరింది అప్పటికి కెసిఆర్ ప్రభుత్వం మరో 8 మెడికల్ కాలేజ్లు మంజూరు చేయడంతో మొత్తం సీట్ల సంఖ్య 9140 కి చేరింది కానీ కెసిఆర్.సంకల్పానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు పోడుస్తుందని అన్నారు.వైద్య కళాశాలలో కనీసం వసతులు కల్పించలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని అన్నారు.కెసిఆర్ నాయకత్వంలో మొదటి జగిత్యాల మెడికల్ కాలేజ్ కు పెర్మిషన్ వచ్చింది ఇవాళ కనీసం కనీస అవసరాలు లేని దుస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లోఎందుకు వచ్చింది ఇప్పుడు ఉన్న నాయకులు ఎందుకు నోరు మెదపడం లేదు అని



ప్రశ్నించారు.అప్పట్లో జగిత్యాల జిల్లాకు మెడికల్ కాలేజీ వస్తదా అని అన్న నాయకులు.కేసీఆర్ సారధ్యంలో కల్వకుంట్ల కవితక్క కృషి తో జగిత్యాల జిల్లాకు మెడికల్ కాలేజీ నీ సాధించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు హయాంలో మెడికల్ కాలేజీకు అన్ని అనుమతులు సాధించుకున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలైనా కూడా కేసీఆర్ ని విమర్శిస్తూనే ఉన్నారు కానీ పాలన మీద దృష్టి సాదించడం లేదని అన్నారు.రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి ప్రతికార రాజకీయాలు చేస్తున్నారని ఇప్పటికైనా కళ్ళు తెరిచి జగిత్యాల జిల్లా మెడికల్ కాలేజీకి కావలసిన నిధులు విడుదల చేసి, మౌలిక సదుపాయాలు కల్పించి ఎన్ ఎమ్ సీ నిబంధనలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పించి విద్యార్థి జీవితాలను నిలబెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి మాజీ జడ్పీటీసీ మహేష్ మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రావు రిజ్వాన్ అనురాధ బాలే చందు తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ లకు చట్టబద్ధత కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

### లేదంటే బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తీవ్ర ఉద్యమాన్ని చేపడతాం
### బీసీ రిజర్వేషన్ సాధన కోసం మహాధర్నా
### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ

జగిత్యాల జూన్ 18 ప్రజా జ్యోతి జగిత్యాల తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పిస్తూ, రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం పై నెట్టేసి, బీసీలకు మొండి 'చేయి ' చూపించి, స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ సానుకూలంగా స్పందించి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించి, చట్టబద్ధత కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఈ



జీవో జారీ చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసి పట్ల లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు.
అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ ను ఆమోదింప చేయడం హర్షనీయమే కానీ ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదింప చేయకపోవడంలో రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరించడం పట్ల హలో అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. బీసీ ప్రభుత్వం సరికాదని పేర్కొన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకోవచ్చు
బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసి, ఈ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తూ జీవో జారీ చేయాలని, లేదంటే స్థానిక ఎన్నికలను నిలిపివేయాలని ఆయన వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ బిల్లు చట్టబద్ధత కోసం యుద్ధ ప్రాతిపదికన కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, కేంద్రం కూడా కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది),జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో విద్యార్థుల కు స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు

### మండల విద్యాధికారి రాములు నాయక్

ఇల్లందకుంట,జూన్18 ( ప్రజాజ్యోతి ): తెలంగాణ స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశం కోసం



మండల స్థాయిలో విద్యార్థులకు బుధవారం ఎంపిక పోటీలు నిర్వహించినట్లు ఇల్లందకుంట మండల విద్యాధికారి రాముల నాయక్ తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం సిరిసేడు ప్రభుత్వ పాఠశాల మైదానంలో మండల ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ బి.సత్యనారాయణ ఆధ్వర్యంలో వివిధ క్రీడా పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు జిల్లాస్థాయిలో జూన్23 నుండి 26వరకు పోటీలు నిర్వహిస్తారని జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో జూలై 1 నుండి 5 వరకు విద్యార్థులను ఎంపిక చేసి తెలంగాణ రాష్ట్రం లో ఉన్న హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ పాఠశాలలో 60మంది బాలికలకు 60 మంది బాలుర లకు అడ్మిషన్ అందిస్తారని



తెలిపారు..ఈ కార్యక్రమంలో సిరిసేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఉమాదేవి, టేకుర్తి మోడల్ స్కూల్ పిజికల్ డైరెక్టర్ రమేష్, బూజునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సంపత్, సిరిసేడు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ అభివృద్ధిలో పేరు కోసం మాత్రమే తహతహ

కోనరావుపేట:జూన్.18(ప్రజా జ్యోతి) వేములవాడ రాజన్న ఆలయం ముందు 80 ఫీట్ల రోడ్డు విస్తరణలో నిర్వాసితులకు న్యాయం చేయడంలోఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహ రావు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం వేములవాడ పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూములు కోల్పోయిన నిర్వాసితులకు గజానికి గతంలో బద్దిపోచమ్మ ఆలయ విస్తరణలో భాగంగా 30,000 చెల్లించామని, ప్రస్తుతం కూడా అదే విధంగా నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఆలయ అభివృద్ధిలో పేరు కోసం మాత్రమే స్థానిక ఎమ్మెల్యే తహతహలాడుతున్నారని నిర్వాసితులకు న్యాయం చేయడంలో మాత్రం విఫలమవుతున్నారని అయన ఏద్దేవా చేశారు. గతంలో రాజన్న ఆలయ అభివృద్ధికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుడితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో మాత్రమే కొనసాగిస్తుందని అన్నారు. దాని ఫలితం మాత్రం బీఆర్ఎస్ పార్టీకే చెల్లుతుందని ఆయన వ్యాఖ్యానించారు. రాజన్నకు ఎంతో



ప్రీతికరమైనటువంటి కోడేలు కేవలం పశు గ్రాసం లేకనే మృత్యువాత పడుతున్నాయని తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. కోడేలు పంపిణీ అయిన తర్వాత కూడా ఇప్పటికీ కోడేలు మృత్యువాత పడుతున్నట్లు వస్తున్న వార్తలపై ఆయన విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యేకు అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే ముందుగా నిర్వాసితులకు తగిన పరిహారం చెల్లించి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పొలాస నరేందర్, నిమ్మశెట్టి విజయ్, కుమ్మరి శ్రీనివాస్, కొండ కనకయ్య, గుడిసె సదానందం, కందుల క్రాంతి కుమార్, నరాల శేఖర్, గోలి మహేష్, వంగళ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో మొక్కలు నాటిన మండల విద్యాధికారి హరిప్రసాద్..

ముత్తారం జున్ ,18 (ప్రజా జ్యోతి) మండలంలోని ఓడేడు గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు ప్రాథమిక పాఠశాల





మండల విద్యాధికారి, యన్, హరిప్రసాద్ చేతుల మీదుగా పాఠశాల ఆవరణ లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించరు విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి హరి ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థుల సంఖ్య పెంచినందుకుగాను పాఠశాల ఉపాధ్యాయులను అభినందిస్తూ, పాఠశాలను అభివృద్ది పతానికి కృషి చేయాలని తెలిపారు. ఆనంతరం విద్యార్థులకు పుస్తకాలు, యునిఫామ్స్ అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి స్వరూప, ఉన్నాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ రావు ఉపాధ్యాయులు సునీల్ రెడ్డి, మాధవి లక్ష్మణ్ మరియు కమలాకర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓపెన్ డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తులు

జమ్మికుంట, జూన్18( ప్రజాజ్యోతి ): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో దూరవిద్యలో మొదటి సంవత్సరం లో బిఏ, బికాం, బీఎస్సీ కోర్సులలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైందని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ తెలిపారు. దరఖాస్తులు ఆన్ లైన్ ద్వారా




ఆగస్టు 13వ తేది లోపు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించాలని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు 7382929775 నెంబర్ సంప్రదించాలని సూచించారు.

## విద్యార్థుల కు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ

ఇల్లందకుంట,జూన్18( ప్రజాజ్యోతి ): ఇల్లందకుంట ప్రాథమిక పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి రాములు నాయక్ పంపిణీ చేశారు.. %వీజూ% రాములు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుండి ప్రాథమిక పాఠశాలలకు 1నుండి 3వ తరగతి కి బుక్స్, 4వ,5వ తరగతులకు 4 నోట్ బుక్స్ ప్రభుత్వం నుండి ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.. విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ ,నోట్ బుక్స్ నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు ఇట్టి సదుపాయాలను వినియోగించుకోవాలని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే .గోపి ఉపాధ్యాయులు బి.వరలక్ష్మి, ఎస్ సంపత్, జె.వీరస్వామి,సతీష్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# పాఠశాల పునః ప్రారంభం

పెనుబల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల పరిధిలోని రామచంద్రరావు బంజర గ్రామనలోని ప్రాథమికోన్నత పాఠశాల బుధవారం బంజర పునః ప్రారంభించనైనది. గత విద్యా సంవత్సరం విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళడం వలన విద్యార్థులు లేక పాఠశాల మూతవేయనైనది. ఈ సంవత్సరం బడిబాట కార్యక్రమంలో భాగంగా పది మంది విద్యార్థులను పాఠశాలకు పంపుటకు తల్లిదండ్రులు సుముఖత వ్యక్తం చేసినందువల్ల, పెనుబల్లి మండల అభివృద్ధి అధికారిణి డి అన్నపూర్ణ, ఖమ్మం జిల్లా సమ్మిళిత విద్యా కో ఆర్డినేటర్ రాజశేఖర్, మండల





విద్యాశాఖాధికారి యస్. సత్యనారాయణ ల సమక్షంలో బుధవారం పాఠశాల ప్రారంభించనైది. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను ఇంగ్లీష్ మీడియంలో అందజేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థుల్లో జీవనైపుణ్యాలు అధికంగా వుంటాయని, ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం వుంచి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో నే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిణి డి. అన్నపూర్ణ, మండల విద్యాశాఖాధికారి యస్. సత్యనారాయణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు యస్. నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు అలుగోజు చిన్నస్వామి, యలమర్తి శ్రీను, చిట్టిమోదుల కృష్ణయ్య, కాటిని నరిసింహారావు, విద్యార్థుల తల్లిదండ్రులు, సి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

## – ఏజే రమేష్ సిఐటియు జిల్లా కార్యదర్శి

భద్రాచలం టౌన్, జూన్ 18(ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ కోరారు. బుధవారం స్థానిక చంద్రరావు భవనంలో జరిగిన సిఐటియు భద్రాచల పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి సిఐటియు పట్టణ నాయకులు కొలగాని రమేష్ అధ్యక్షత . వహించగా ఏ జె. రమేష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్లలో భాగంగా ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని తీసుకువచ్చిందని, ఈ కోడ్లు అమలులోకి వస్తే ఉద్యోగులకు కార్మికులకు కనీస భద్రత ఉండదని కాబట్టి ఈ నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ దేశ వ్యాప్త సమ్మెలో అనేక కార్మిక ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో జరుగుతుందని చెప్పారు. ఈ సమ్మె జయప్రదం కోసం ఉద్యోగులు కార్మికులలో పారిశ్రామిక ప్రాంతాలలో విస్తృతమైన ప్రచారం నిర్వహించాలని ఏ. జె. రమేష్ కోరారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ అధ్యక్షుడు కే బ్రహ్మచారి, జిల్లా కోశాధికారి శ్రీమతి జి పద్మ, సిఐటియు భద్రాచల పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు ప్రసంగించారు. ఈ సమావేశంలో పి సంతోష్ కుమార్, ఎన్ నాగరాజు, ఎస్ అజయ్ కుమార్, డి రామకృష్ణ, కే ప్రతాప్, చంటి, ఎన్ వెంకటలక్ష్మి, పి శివమ్మ, యు రమా, ఎన్ సంతోష్, పి బాల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.




# ఎంపీడీవో కార్యాలయంలో సీజనల్ వ్యాధులపై అవగాహన

టేకులపల్లి,జూన్18, ప్రజాజ్యోతి: మండలంలోని మండల ప్రజా పరిషత్ ఆఫీస్ లో మండల పంచాయతీ కార్యదర్శులతో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో స్థానిక మండల ప్రభుత్వ వైద్యాధికారి కందుల దినేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పంచాయతీరాజ్ సిబ్బంది,వైద్య సిబ్బంది సమన్వయంతో కలిసి పనిచేసి వ్యాధులు ప్రబలకుండా ఈ సీజన్ ని ఆరోగ్యకరంగా ముగిద్దామని వారు తెలిపారు.దీని కొరకు ప్రజలలో పరిసరాల పరిశుభ్రత పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, సురక్షితమైన త్రాగునీరు,పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించే విధంగా ప్రజలలో విస్తృతంగా అవగాహన కలిగిద్దామని వారు తెలిపారు. ముఖ్యంగా దోమలు ఈగలు పెరగకుండా మంగళవారం , శుక్రవారం విధిగా డ్రైడే కార్యక్రమాలు నిర్వహిద్దామని నిల్వ నీటి కుంటలలో ఆయిల్ బాల్స్ వేయడం వంటి అంశాలపై ప్రజలలో విస్తృతంగా ప్రచారం కల్పించాలని కోరారు. ఖాళీ నీటి తొట్లను, ఉపయోగించని లారీ టైర్లు,ఆటో టైర్లు, పాడైపోయిన కూలర్లు తొట్లు, ఎక్కువగా నీరు నిలవన్న ప్రదేశాలను గుర్తించి అది వద్ద బ్లీచింగ్ పౌడర్ ఆయిల్ బెలూన్స్ వేసే విధంగా పంచాయతీ కార్యదర్శులు చొరవ తీసుకోవాలని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాస్ రావు,ఆరోగ్య విస్తరణాధికారి దేవా, సూపర్వైజర్ నాగబండి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




# నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు: డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

## 1912 కు ఫోన్ చేస్తే విద్యుత్ సమస్య పరిష్కారం

## 20 వేల మెగా వాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా చర్యలు

## విద్యుత్ అంబులెన్స్ ల ఆవిష్కరణ, విద్యుత్ ఉద్యోగుల హెల్త్ క్యాంపును ప్రారంభించిన డిప్యూటీ సిఎం

ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి: స్థానిక రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.బుధవారం



రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, టీ.జి. ఎన్.పి.డి. సి.ఎల్. సిఎండి కె. వరుణ్ రెడ్డి లతో కలిసి విద్యుత్ అంబులెన్స్ లను ఆవిష్కరించి, విద్యుత్ ఉద్యోగుల హెల్త్ క్యాంపును ప్రారంభించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి వరదల సమయంలో ఎవరు ఊహించని వేగంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేసిన సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యుత్ శాఖలో పారదర్శకత తీసుకొని వచ్చిందని, విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు సమయం కేటాయిస్తామని అన్నారు.రాష్ట్ర అభివృద్ధికి విద్యుత్ సరఫరా చాలా కీలకమని, మన దగ్గర నిరంతరాయ విద్యుత్ సరఫరా అన్ని వర్గాలకు అందించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టామని, సాంకేతిక సమస్యలు, వాతావరణ పరిస్థితుల వల్ల విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడినప్పుడు మరమ్మత్తు పనులు చేసే సమయంలో కార్మికులకు ప్రమాదాలు జరగకుండా తప్పని సరిగా భద్రతా చర్యలు పాటించాలని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ శాఖలో పనిచేసే లైన్ మేన్ నుంచి సీఎండి వరకు కోటి రూపాయల ప్రమాద భీమా కల్పించడం జరిగిందని అన్నారు. కే.టి.పి.ఎస్. స్టేజి 7 వరకు, హైడల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మొత్తం గత ఉమ్మడి రాష్ట్ర హయాంలో ఏర్పాటు చేశామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతన విద్యుత్ పాలసీ తీసుకొని వచ్చామని తెలిపారు. 2023 లో 15 వేల మెగావాట్ల విద్యుత్ పీక్ డిమాండ్ ఏర్పడిందని, 2025 మార్చి లో ఇది 17 వేల 162 మెగా వాట్లకు చేరుకున్నప్పటికీ ఎక్కడ విద్యుత్ కోతలు కాకుండా చూసుకున్నామని అన్నారు.2029-30 నాటికి 26 వేల మెగా వాట్ల, 2034-35 నాటికి 33 వేల 773 మెగా వాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడుతుందని అంచనాతో విద్యుత్ ఉత్పత్తి పెంచేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని, లక్ష కోట్ల రూపాయల వరకు ఇప్పటికే సోలార్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు ఎంఓయూ చేసుకున్నామని అన్నారు.బ్యాటరీ స్టోరేజ్ వంటి నూతన విద్యుత్ ఉత్పత్తి రంగాలను కూడా పరిశీలిస్తున్నా మని అన్నారు. వ్యవసాయ పంప్ సెట్లకు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం 11 వేల 500 కోట్ల చెల్లిస్తుందని అన్నారు. గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా కోసం ప్రజా ప్రభుత్వం 2293 కోట్లను విద్యుత్ శాఖకు చెల్లించిందని అన్నారు.ప్రతి సంవత్సరం అన్ని వర్గాలు కలిపి దాదాపు 14 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లించిందని అన్నారు. 1912 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేస్తే విద్యుత్ అంబులెన్స్ వచ్చి మరమ్మత్తు పనులు పూర్తి చేస్తుందని, అంబులెన్స్ లో అవసరమైన సామాగ్రి, ఇంజనీర్, ట్రాన్స్ఫార్మర్ అందుబాటులో ఉంటాయని అన్నారు.ఈ సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,సామాన్యుల జీవన ప్రమాణాలు పెరిగేందుకు విద్యుత్ శాఖ పని తీరు కీలకమని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఆకాంక్షలకు అనుగుణంగా విద్యుత్ శాఖ సిబ్బంది వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ఆర్టిసి కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే కోటి రూపాయల బీమా వస్తుందని, విద్యుత్ శాఖలో కూడా ఈ పథకం అమలు అవుతుందని, మిగిలిన శాఖలలోని ఉద్యోగులకు కూడా ఇది అమలు చేయాలని అన్నారు.టీ.జి. ఎన్.పి.డి. సి.ఎల్. సిఎండి కె. వరుణ్ రెడ్డి మాట్లాడుతూ,గత సంవత్సరం సెప్టెంబర్ లో వచ్చిన వరదల సమయంలో ఖమ్మం సర్కిల్ పరిధిలో 30 కోట్ల రూపాయల మేర నష్టం జరిగిందని, విద్యుత్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పనిచేసి వారం రోజులలో ప్రతి గ్రామంలో విద్యుత్ సరఫరా పునర్వ్యవస్థీకరించారని తెలిపారు.ఓవర్ లోడింగ్ సమస్య ఉన్న దగ్గర నూతన లైన్స్, ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసుకున్నామని, వేసవి కాలంలో అత్యధికంగా డిమాండ్ వచ్చినప్పటికీ ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేసుకున్నామని అన్నారు.1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు విద్యుత్ అంబులెన్స్ దోహదపడతాయని, ప్రతి అంబులెన్స్ లో సిబ్బందితో పాటు అడ్వాన్సు టూల్ కిట్ అందుబాటులో ఉంటుందని అన్నారు.విద్యుత్ సిబ్బందికి కోటి రూపాయల ప్రమాద భీమా అందించడంతో పాటు వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య శిబిరం ఏర్పాటు




చేశామని, ప్రతి సిబ్బందికి అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని అన్నారు.అనంతరం ఎలక్ట్రికల్ సేఫ్టీ టూల్ కిట్లను విద్యుత్ సిబ్బందికి మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఈ. ఇనుగుర్తి శ్రీనివాసాచారి, ప్రజా ప్రతినిధులు, విద్యుత్ శాఖ సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడి - సౌకర్యాల ఒడి

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విలువైన సామాగ్రి

## డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : స్థానిక 46వ డివిజన్ పరిధిలో గల జూబ్లిపురా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు దాతల ద్వారా



సమకూర్చుకున్న విలువైన సామాగ్రిని జిల్లా విద్యాధికారి సామినేని సత్యనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే ఏ మధుసూదన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ , అర్బన్ మండల విద్యాధికారి శైలజా లక్ష్మి, (%+నూ%) గర్ల్స్ హై స్కూల్ నాయాబజార్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి సుధారాణి, పాఠశాల ఏ ఏ పి సి చైర్ పర్సన్ స్వప్న ,ఉపాధ్యాయులు భాస్కర్, హేమ , అంగన్ వాడి టీచర్లు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి ఈ ఓ మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యతో బాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతున్నదని, ప్రభుత్వ బడులలో అధిక సంఖ్యలో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించి బంగారు భవిష్యత్తుకు తోడ్పడాలని కోరారు.కార్పొరేటర్ కన్నం వైష్ణవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల యందు సన్న బియ్యంతో భోజనంతోపాటు ఏకరూప దుస్తుల పంపిణీ పాఠ్యపుస్తకాలు పంపిణీ పూర్తి చేశారని మరికొద్ది రోజుల్లో మరొక జత ఏకరూప దుస్తులు అందించనున్నట్లు తెలిపారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్లు కూడా విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఎటువంటి వసతులు కావాలన్నా ఏర్పాటు చేసేందుకు ముందు వరుసలో ఉంటామని తెలిపారు. ఈ కార్య



క్రమంలో సేఫ్ హాండ్స్ ఫౌండేషన్,ఖమ్మం ప్రతినిధి వడ్లమాని సుబ్రహ్మణ్య శర్మ ద్వారా నోట్ పుస్తకాలు, సరోజ్ వెంచర్స్ బెంగళూరు ద్వారా స్టీల్ ప్లేట్స్ ,గ్లాసెస్ , కొక్కు హేమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆర్ ఓ వాటర్ ప్లాంట్, మంగిపూడి రామకృష్ణ జ్ఞాపకార్థం కుమారుడు ప్రదీప్ కాపీ రైటింగ్ బుక్స్ , కోరుట్ల సుభద్ర టై బెల్ట్ ఐడి కార్డ్స్ పాఠశాలకు వితరణ చేశారు. అనంతరం కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ దంపతులు తమ 46 వ డివిజన్ పరిధిలో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల ను నడిపిస్తున్నందుకు ఉపాధ్యాయులను అభినందిస్తూ శాలువాలతో సత్కరించారు.

# టి యు సి ఐ. తెలంగాణ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి



టేకులపల్లి:జూన్ 18, ప్రజాజ్యోతి : ఈ నెల 21 ,22 వ తేదీలలో నిజామాబాద్ లో టి యు సి ఐ రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని టి యు సి ఐ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు జరుపుల సుందర్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని రకాల కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలనివారు డిమాండ్ చేశారు. కార్మికులకు సకాలంలో జీతాలు ఇవ్వకపోవడంతో వారి కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు సకాలంలో జీతాలు ఇచ్చి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తే ఉద్యమాల బాట తప్పదని వారు కేంద్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర హాస్టల్లో వైద్య శిబిరం

టేకులపల్లి,జూన్18,ప్రజాజ్యోతి : మండలంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర హాస్టల్ లో సులానగర్ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారి కందుల దినేష్ ఆధ్వర్యంలో బుధవారం వైద్య బృందం వైద్య శిబిరం నిర్వహించి పిల్లలకు చికిత్స అందించి, పిల్లలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా వ్యాధులకు దూరంగా ఉండాలంటే




వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం చక్కటి పోషకాహారం తీసుకోవడం ఆరోగ్యకరమని అలాగే పిల్లలు ఆహారం తీసుకునే ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత విధిగా చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. హాస్టల్లో తయారుచేసి అందించే ఆహారం మాత్రమే తీసుకోవాలని బహిరంగ ప్రదేశాల్లో అమ్మే ఆహార పదార్థాలను తీసుకోవద్దని సూచించారు.అనంతరం ప్రపంచ యోగ దినోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు మరియు ఉపాధ్యాయ సిబ్బందికి యోగా ప్రాముఖ్యతపై వివరించి వారి చేత యోగాసనాలు వేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారిణి విజయ శ్రీ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, ఆయుష్ ఫార్మాసిస్ట్ రజిత ,ఉపాధ్యాయులు సరిత, సుప్రియ, మెహబూబీ ,వెంకన్న, నరసింహమూర్తి ,వెంకటనారాయణ ,స్టాఫ్ నర్స్ రేష్మ తదితరులు పాల్గొన్నారు.

# దర్తి అభా జనభగీరథి అభియాన్ పథకాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలి

## -భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్

బూర్గంపహాడ్, జూన్ 18 (ప్రజా జ్యోతి): కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం



సంయుక్తంగా చేపట్టిన దర్తి అభా జన్ భగీరథి అభియాన్ పథకాన్ని ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కృష్ణసాగర్ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాల్లో నివసించే గిరిజన కుటుంబాల సౌకర్యార్థం ఈ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని, దీనిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సభకు వచ్చిన గిరిజనులకు గ్రామసభలో అధికారులు – చేపడుతున్న కార్యాచరణ, గిరిజనులకు అందిస్తున్న వివిధ రకాల కార్డుల గురించి వివరించారు. ఈ పథకంలో జిల్లాలో ఏజెన్సీ ఏరియాలో 130 పంచాయతీలను ఎంపిక చేయడం జరిగిందని, అందులో కృష్ణసాగర్ పంచాయతీ ఉందని చెబుతూ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డు అనేది తప్పనిసరి అని, అలాంటి గుర్తింపు కార్డులను అధికారులే వచ్చి మీ గ్రామస్థుల సమక్షంలో మీకు అందించడం జరుగుతుందన్నారు. ఆధార్, కులధృవీకరణ, ఓటరుగుర్తింపు, రేషన్కార్డు, కిసాన్ సమ్మాన్నిధి యోజన, ఆయుష్మాన్ భారత్, ఆర్వోఎస్ఆర్ పట్టాలు, జనదన్ కార్డులు, ఎన్ఆర్ఆజీఎస్ తదితర కార్డులు అర్హులైన ప్రతిగిరిజనులకు అందిస్తారని, వీటివల్ల ప్రభుత్వం నుంచి వచ్చే ఏ పథకాలైనా సులభంగా తీసుకోవచ్చన్నారు. అర్హులందరికీ తప్పనిసరిగా కార్డులు రిజిస్ట్రేషన్ చేసి అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గిరిజనులకు ఆయన చేతులమీదుగా గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో బాలయ్య, ఏవో శంకర్, ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి, ఆర్ఐ నర్సింహారావు, ట్రాన్స్కో ఏఈ గుర్రం ఉపేందర్, మొరంపల్లి బంజర్ వైద్యురాలు లక్ష్మిసాహితి, ఐకేపీ ఏపీఎం నాగార్జున, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మణ్, మీసేవా నిర్వాహకులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని వ్యక్తి ఆత్మహత్య

టేకులపల్లి,జూన్18, ప్రజాజ్యోతి: మండలంలోని స్టేషన్ తడికలపూడి మతిస్థిమితం లేని గుగులోత్ తరుణ్ (20) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం 10 సంవత్సరాల ఇంటి పైకప్పు నుంచి పడి తలకాయ పగిలి మతిస్థిమితం కోల్పోయాడు. అప్పటినుంచి తల్లిదండ్రులని ఏదో ఒక ఇబ్బంది పెడుతూ ఉన్నాడు అని తెలిపారు. ఈనెల 16వ తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో తెలియని పురుగుల మందు తాగినాను అని వారికి చెప్పడంతో హుటాహుటిన హాస్పిటల్ కి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మరణించాడు. టేకులపల్లి పోలీస్ స్టేషన్లో మృతుడి తండ్రి గూగులోత్ బద్రు ఫిర్యాదు మేరకు ఎస్సై రవీందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం

## కొల్చారానికి నిరంతరం సరఫరా కు అవకాశం ఉన్న ఆ ఊసే లేదు

## మారని విద్యుత్ అధికారి తీరు

## అప్పాజీ పల్లి రైతుల గోస వినేదేవరు...?

## స్వంత డబ్బులతో మరమ్మత్ లకు పూనుకున్న రైతులు

కొల్చారం ( ప్రజా జ్యోతి) జూన్ 18 :
రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఎలాంటి సమస్య లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలనీ ఆదేశించిన అవి బుగ్గిపాలు అవుతున్నాయి.విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఓవైపు సరఫరాకు అంతరాయం ఏర్పతుండగా, మరోవైపు రైతుల ప్రాణాలకు ప్రమాదం తెచ్చి పెడుతుంది. కొల్చారంలోని విద్యుత్ సబస్టేషన్ నుండి త్రిపేస్ సరఫరా కావలసిన అప్పాజీ పల్లి లో విద్యుత్ అధికారుల తీరుతో నిత్యం



జనాలు ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడ చూసినా విద్యుత్ లైన్లు వైర్లు తెగిపడి వ్యవసాయపొలంలో దర్శన మిస్తున్నాయి. ప్రతి వారంలో రెండు మార్లు విద్యుత్ లైన్ల కింద చెట్లు కొడుతున్నామని ప్రకటనలు చేస్తున్న ఏఈ సమస్యలు అమలు చేయడంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కరెంట్ కట్ చేయడం ఏంటని మండల ప్రజలు వాపోతున్నారు. వారం వారం చెట్లు కొడుతున్నామని చెప్పి విద్యుత్ అంత రాయానికి సహకరించాలని ప్రకటనలు చేస్తూ విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తున్నారనడానికి నిలువెత్తు నిదర్శనాలే అందుకు సాక్ష్యాలుగా మిగులుతున్నాయి.
నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి అధికారులు సర్వీస్ చేయాలని పలుమార్లు ఉన్నతాధికారులు సూచిస్తున్నా ఏఈ, ఇతర సిబ్బంది తీరు అందుకు పూర్తి భిన్నంగా మారింది. విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంతో ఓవైపు సరఫరాకు అంతరాయం ఏర్పతుండగా, మరోవైపు ప్రజల ప్రాణాలకు ప్రమాదం తెచ్చి పెడుతోంది. విద్యుత్ తీగలు వ్యవసాయ పొలంలో నేలను తాకుతున్నా పట్టించుకో వడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం మండల కేంద్రంలో నిత్యం రోజు లో పది నుండి పదిహేను సార్లు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. కౌడిపల్లి 1-32 కేవి నుండి కొల్చారం సబ్ స్టేషన్ కు సరఫరా లో సమస్య ఏర్పడినపుడు మెదక్ వైపు నుండి మంభోజపల్లి నిజాం దక్కన్ షుగర్ ప్యాక్టరి సమీపంలో కొల్చారం సబ్ స్టేషన్ కు విద్యుత్ ను నిరంతరం సరఫరా చేసేందుకు సంవత్సరం క్రితమే కట్ పాయింట్ ఏర్పాటు చేశారు. అక్కడ నుండి తీసుకునే అవకాశం ఉన్న ఏఈ నిర్లక్ష్యం వల్ల సమస్య



వచ్చి నప్పుడల్లా మండల కేంద్రంతో పాటు పరిసరా గ్రామాలన్నీ చీకట్లోనే మగ్గుతున్నాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నప్పటినుండి దుక్కులు సైతం సాగుచేయకుండా కింద పడిన వైర్లను తీసి తమరికి సమస్యను పరిష్కరించాలని అప్పాజీ పల్లి రైతులు పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడతో బుధవారం ఆ ప్రాంత అప్పాజీ పల్లి రైతులు ప్రై వెట్ గా స్తంబాలు కొనుగోలు చేసి అమర్చుకొని నెలకొరిగినా వైర్లను వారే సరిచేసుకునే దుస్థితి నెలకొంది. మండల కేంద్రం కొల్చారం తోపాటు దుంపలకుంట, పైతర, రంగంపేట్, వరిగుంతం, పోతంశెట్టిపల్లి, అంసానిపల్లి సబ్ స్టేషన్ల లో ని వివిధ గ్రామాల్లో విద్యుత్ లైన్లు చెట్ల కొమ్మలతో సహవాసం చేస్తూ దర్శనమిస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు మిన్న కుంటున్నారు. వీటిలో కొన్ని సబ్ స్టేషన్ల పరిధిలో కనీసం జంగిల్ క్లియరెన్స్ చేపట్టలేదు. ఫలితంగా విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. కొన్ని ప్రాంతాల్లో హైటెన్షన్ (హెచ్ టీ) విద్యుత్ తీగల వరకు దట్టంగా పిచ్చి తీగలు పాకి ఉన్నాయి. దాంతో అటు ప్రజల ప్రాణాలకు ఇటు నోరులేని పశువుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంది. అంతేకాకుండా జంగిల్ క్లియరెన్స్ చేయకపోవడంతో విద్యుత్ తీగలు చెట్ల మధ్య నుంచి వెళుతున్నాయి. దాంతో ఆ ప్రాంతంలో అటు ప్రజల ప్రాణాలకు ఇటు పశువుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉంది. ప్రమాదం సంభవించిన తర్వాత దిద్దుబాటు చర్యలకు ఉప క్రమించడం, లేదా ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం కన్నా నివారణ చర్యలు చేపట్టడం మంచిది కదా అని మండల ప్రజలు అంటు న్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతు న్నారు.

# ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

మొదటిపేజీ తరువాయి..
ప్రమాణాలకు చోటు ఉండకూడదన్నారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువు. ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టే అన్ని దేశాలు దీన్ని వ్యతిరేకించాలి. ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం మన ఆలోచనలు, విధానాలు స్పష్టంగా ఉండాలి. ఏదైనా దేశం ఉగ్రవాదానికి మద్దతిస్తే అందుకు ఆ దేశం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మోదీ పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ దేశాలు అనిశ్చితి, సంఘర్షణలతో ఎక్కువగా



బాధపడుతున్నాయని మోదీ వ్యాఖ్యానించారు. ఆహారం, ఇంధనం, ఎరువులు, ఆర్థిక సంక్షోభాలతో ముందుగా దెబ్బతినేది వారేనన్నారు. గ్లోబల్ సౌత్‌లో నెలకొన్న ఆందోళనలు, ప్రాధాన్యతలను ప్రపంచ వేదికపై లేవనెత్తడాన్ని భారత్ తన బాధ్యతగా భావిస్తోందన్నారు. ఇక, ప్రధాని డీప్‌ఫేక్ గురించి కూడా మాట్లాడారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయమన్న మోదీ.. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌పై వాటర్ మార్కింగ్ లేదా స్పష్టమైన గుర్తు ఉండాలన్నారు. ఈ శతాబ్దంలో సాంకేతికతపై పరస్పర సహకారం అవసరమన్నారు. కృత్రిమ మేధస్సు చుట్టూ ఉన్న ఆందోళనలను పరిష్కరించి, ఆవిష్కరణలు ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పర్యటన నేపథ్యంలో మోదీ కెనడా ప్రధాని మార్క్ కార్నీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో సహా పలువురు ప్రపంచ నాయకులను కలిశారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

# ప్రపంచ గ్రామీణాభివృద్ధి దినోత్సవ పోస్టర్‌ను విడుదల

హైదరాబాద్(ప్రజాజ్యోతి):
ప్రపంచ గ్రామీణాభివృద్ధి దినోత్సవ పోస్టర్‌ను విడుదల చేసిన ఆసియా-







పసిఫిక్ సమాఖ్య గ్రామీణాభివృద్ధి కేంద్రం, జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ సంస్థ మరియు రూరల్ ఎకనామిక్ అండ్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీ హైదరాబాద్, 18 జూన్ 2025 హైదరాబాద్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ సంస్థ ప్రాంగణంలో, ఆసియా మరియు పసిఫిక్ ప్రాంతాల కోసం ఏర్పాటైన సమాఖ్య గ్రామీణాభివృద్ధి కేంద్రం, జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ, రూరల్ ఎకనామిక్ అండ్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీ కలిసి ప్రపంచ గ్రామీణాభివృద్ధి దినోత్సవ పోస్టర్‌ను విడుదల చేశాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ప్రొఫెసర్ అనిల్ కె. గుప్తా మాట్లాడుతూ, ప్రస్తుత అభివృద్ధి మార్గంలో ఆదాయ అసమానతలు పెరిగిపోతున్నాయని, గ్రామీణ ఆవిష్కరణలు మరియు కొత్త వ్యవసాయ-ఆర్థిక వ్యాపారాలను ప్రోత్సహించడం ద్వారా ఈ అంతరాన్ని తగ్గించవచ్చని అన్నారు. పట్టణ స్టార్టప్‌లకు ఇచ్చే మద్దతు మాదిరిగానే గ్రామీణ స్టార్టప్‌లకు కూడా రిస్క్ పెట్టుబడులు అవసరమని చెప్పారు. జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి. నరేంద్ర కుమార్ మాట్లాడుతూ, గత దశాబ్దాలుగా గ్రామీణాభివృద్ధిపై అంతర్జాతీయ స్థాయిలో ఆసక్తి తగ్గినప్పటికీ, ఈ దినోత్సవం పట్ల శ్రద్ధ కలిగితే భారత్‌లో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను స్థానికీకరించడానికి ఉపయుక్తమైన పాఠాలు నేర్చుకోవచ్చని తెలిపారు. జూలై 6న జరగనున్న ప్రపంచ గ్రామీణాభివృద్ధి దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మద్దతుతో, రాజకీయ నాయకులు మరియు అధికారులు గ్రామీణ వర్గాల ప్రజలతో ముఖాముఖి చర్చలు జరుపుతున్నారని సమాఖ్య గ్రామీణాభివృద్ధి కేంద్రం డైరెక్టర్ జనరల్ డాక్టర్ పి. చంద్ర శేఖర తెలిపారు. సభ్యదేశాలన్నీ తమ దేశాల్లో సమగ్ర గ్రామీణాభివృద్ధికి ఉపకరించే కార్యక్రమాల ద్వారా ఈ దినోత్సవాన్ని జరుపుకోవాలని సూచించారు. రూరల్ ఎకనామిక్ అండ్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీ గౌరవ కార్యదర్శి డాక్టర్ రవి రెడ్డి ఈ దినోత్సవం సందర్భంగా చేపట్టిన కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇండోనేషియా, శ్రీలంక, మలేసియా, వియత్నాం, లావోస్ ప్రజాసత్తామ్య గణతంత్రం, మయన్మార్, థాయిలాండ్, ఫిజీ, ఫిలిప్పీన్స్, బంగ్లాదేశ్ మరియు భారతదేశం సహా 11 ఆసియా-పసిఫిక్ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆకలితో ఉన్నోడిని ఆదరించాలి.. సున్నం పెట్టాలని చూస్తే ఉరికించాలి

## ముదిరాజులకు పెద్దమ్మ తల్లి అనుగ్రహం ఉండాలి

## కులస్తుల కుటుంబాలు అభివృద్ధిలోకి రావాలి

## న్యాయమైన హక్కులను ఒక్కటై సాధించుకోవాలి

## గోనెల కుమారస్వామి ముదిరాజ్

నర్సంపేట(ప్రజాజ్యోతి):
ఆకలితో ఉన్నోడిని ఆదరించి ఆకలి తీర్చాలని.. సొంత కాళ్ళ పై నిలబడే శక్తిని ఇవ్వాలని ముదిరాజ్ సంక్షేమ సమితి రాష్ట్ర కార్యదర్శి, ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోనెల కుమారస్వామి ముదిరాజ్ అన్నారు. అదే అన్నం పెట్టిన చేతికే సున్నం పెట్టాలని చూస్తే ఊరి అవతల దాకా ఉరికించాలని స్పష్టం చేశారు. సతీమణి పూర్ణిమ, కుటుంబ సభ్యులతో కలిసి ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ తల్లికి బుధవారం బోనం సమర్పించారు. నర్సంపేటలో ఉన్న తమ నివాసం నుంచి అమ్మవారి గుడి వరకు డప్పు చప్పుళ్ళు, కోలాటలతో ధూంధాంగా అమ్మవారికి బోనం తీసుకెళ్లారు. బోనం సమర్పించిన అనంతరం కుమారస్వామి ముదిరాజ్ మాట్లాడుతూ పెద్దమ్మ అనుగ్రహం కులస్తులతో పాటు ప్రజలందరిపైన ఉండాలని కోరుకున్నారు. ముఖ్యంగా అమ్మ అనుగ్రహంతో ముదిరాజ్ కులస్తులు అభివృద్ధి పథంలోకి రావాలని ఆకాంక్షించారు. ముదిరాజులు న్యాయం, ధర్మం పాటిస్తారని, ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటారని స్పష్టం చేశారు. అయితే అటువంటి కులం వారికే కష్టాలు వస్తే పట్టించుకునేవారు కరువయ్యారని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు తమ ఓట్ల కోసం వస్తున్నారే తప్పితే తమ సంక్షేమం పట్టించుకోవట్లేదు అని చెప్పారు. తెలంగాణలోనే అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులను





అడుగడుగున అన్ని రాజకీయ పార్టీలు మోసం చేస్తున్నాయని విమర్శించారు. తమ మద్దతుతో అందలం ఎక్కిన ప్రతి పార్టీ తమ హక్కుల సాధనకు మాత్రం సహకరించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. బీసీ - డి నుంచి బీసీ - ఏ లోకి మార్చమని కోర్టు చెప్పినా కూడా గత ప్రస్తుత ప్రభుత్వాలు అటువైపుగా ఒక్క అడుగు కూడా వేయడం లేదన్నారు. దాని వల్ల రిజర్వేషన్ల విషయంలో ముదిరాజులు ఎంతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువత విద్య, ఉపాధి అవకాశాల్లో వెనుకబాటుకు గురవుతున్నారని పేర్కొన్నారు. పేరుకు పెద్ద కులమే అయినా పేదరికంలో మగ్గుతున్న కులం తమదేనని అన్నారు. ముదిరాజ్ కార్పొరేషన్ కు ఇప్పటికైనా నిధులు కేటాయించడం ద్వారా ముదిరాజులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ హక్కులను సాధించుకోవడానికి ముదిరాజ్ కులస్తులంతా ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. పెద్దమ్మ తల్లి ఆశీర్వాదంతో హక్కుల సాధనకు పోరాడుతామని అన్నారు. మాటతో కాకపోతే చేతలతో న్యాయమైన డిమాండ్లను సాకారం చేసుకుందామని స్పష్టం చేశారు. ముదిరాజుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేసేందుకు ఎప్పటికీ సిద్ధంగా ఉంటానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గోనెల యుగంధర్, సుమలత, నాయిని సతీష్, గిన్నె ఐలయ్య,నవీన్ లతో పాటు స్థానిక నాయకులు, తదితరులున్నారు.

# మరోమారు ఢిల్లీ పర్యటనకు సిఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..
పెండింగ్ పదవులు, నామినేటెడ్ పదవుల భర్తీపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది. గురు, శుక్రవారాలు రెండు రోజులపాటు ఢిల్లీలోనే ఉండనున్నట్టు తెలియవచ్చింది. అలాగే పార్టీ అధిష్టానాన్ని, పలువురు కేంద్ర మంత్రులను సీఎం రేవంత్ రెడ్డి కలుస్తారు. టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ చేంజ్ (టీబీఐ) అనే ఎన్‌జీవోను నడిపిస్తున్నారు. ఇది అనేక దేశాల్లో పనిచేస్తోంది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి తన భేటీలో టోనీ÷-లబెయిర్‌తో పలు విషయాలపై చర్చించనున్నట్లు సమాచారం. కాగా ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కూడా టోనీ÷-లబెయిర్‌తో సమావేశమవుతారని తెలియవచ్చింది.రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఏడాదిన్నరలో చాలా సార్లు ఢిల్లీ పర్యటనకు వెళ్ళివచ్చారు. వివిధ సందర్భాల్లో అధిష్టానం పెద్దల్ని కలిసి మంతనాలు జరిపారు. కాగా ఈ మధ్య తాజాగా ఢిల్లీ వెళ్ళి వచ్చాక రేవంత్ రెడ్డి వైఖరిలో మార్పు కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని ఆయనను దగ్గరగా గమనిస్తున్నారు అంటున్నారు. ఇంకా చెప్పాలంటే.. కొత్త బలం వచ్చినట్టుందని, కాన్ఫిడెన్స్ లెవల్స్ కూడా పెరిగాయని చెప్పకుంటున్నారు. గడిచిన 18 నెలలుగా.. ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో ఎవరేం చేసినా.. ఏం మాట్లాడినా చూసీ చూడనట్టే సీఎం ఉన్నారు. కేబినెట్ మంత్రుల మీద రకరకాల ఆరోపణలు వచ్చినా.. అంత సీరియస్‌గా తీసుకున్నట్టు కనిపించడంలేదు. కానీ, ఇప్పుడు ఆయన వైఖరి చూస్తుంటే.. అదంతా గతం. ఇక మీదట అలాంటివేవీ నడవవ్ అన్నట్టుగా ఉందని అనుకుంటున్నారు.

# నిబంధనల ప్రకారం పకడ్బందీగా గురుకులాల నిర్వహణ

## డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

## గ్రామీణ ప్రాంతాలలో నూతన బస్సు రూట్ సర్వీస్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

## గురుకులాల్లో మంజూరైన సీట్లను పూర్తి స్థాయిలో నింపాలి

## ప్రతి గురుకులంలో తప్పనిసరిగా దోమల మెష్ జాలి ఏర్పాటు చేయాలి

## గురుకులాలను రెగ్యులర్ గా ఉన్నతాధికారులు తనిఖీ చేయాలి

## ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి అధికారులతో వివిధ పథకాలపై రాష్ట్ర బిసి సంక్షేమం, రవాణా శాఖల మంత్రితో కలిసి సమీక్షించిన డిప్యూటీ సిఎం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :
స్థానిక ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పక్కాగా గురుకులాలను నిర్వహించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.బుధవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి అధికారులతో వివిధ పథకాలపై రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి సమీక్షించారు.గురుకులాల నిర్వహణ, స్టడీ సర్కిల్ పని తీరు, గ్రామీణాభివృద్ధి శాఖ, రవాణా శాఖ, విద్యుత్ శాఖ పని తీరు, చేపట్టిన అభివృద్ధి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సంబంధిత అధికారులు వివరించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గురుకులాల పాఠశాలల ప్రారంభం నాటికి పిల్లలకు అవసరమైన పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు పంపిణీ చేయాలని, దీనికి అవసరమైన నిధులు ముందుగానే విడుదల చేయడం జరిగిందని అన్నారు. సరైన వసతులు లేని గురుకులాల భవనాలను అవకాశం ఉన్నచోట ప్రత్యామ్నాయ భవనాలకు మార్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.గురుకుల పాఠశాలల్లో పిల్లలకు దోమలు కుట్టి ఇబ్బంది పడటానికి వీలు లేదని, ప్రతి గురుకులంలో పూర్తి స్థాయిలో మెష్ జాలీ లు ఏర్పాటు చేయాలని అన్నారు. హాస్టల్స్ లో అవసరమైన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని అన్నారు. 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని అన్నారు. కామన్ డైట్ ప్రోగ్రాం సంబంధించి షెడ్యూల్ తప్పనిసరిగా డిస్ ప్లే చేయాలని అన్నారు.జిల్లాలో కలెక్టర్, అదనపు కలెక్టర్, ఉన్నతాధికారులు, స్థానిక ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు గురుకులాలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని, దీనికి సంబంధించి షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. గురుకులాల పరిసరాల్లో పండ్ల మొక్కలను పెద్ద స్థాయిలో పెంచాలని, దీనివల్ల పచ్చదనం పెరగడంతో పాటు విద్యార్థులకు కూడా పౌష్టికాహారం అందుతుందని అన్నారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో కోటి మొక్కల వరకు పెంచుతున్నామని అన్నారు. ప్రతి మొక్క మీద ప్రభుత్వం కనీసం 300 రూపాయల వరకు ఖర్చు



చేస్తుందని, ఒక జిల్లాలో సంవత్సరానికి 300 కోట్లు ఖర్చు చేస్తున్నామని అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సర్వైవల్ పై శ్రద్ధ పెట్టాలని అన్నారు. గతంలో నాటిన మొక్కలలో ఎన్ని బ్రతికాయో వాస్తవిక రిపోర్ట్ అందించాలని అన్నారు.గురుకులాల భవనాలకు సంబంధించి రెంట్, డైట్ చార్జీల పెండింగ్ బిల్లులు ప్రభుత్వం విడుదల చేస్తుందని, పిల్లలకు నాణ్యమైన విద్య, భోజనం అందేలా అధికారులు పట్టిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు అందించడంతో పాటు అది సౌకర్యవంతంగా ఉండేలా మనం చర్యలు చేపట్టామని, డిమాండ్ ఉన్న రూట్ లలో అదనపు బస్సులు నడపాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నూతన బస్సు రూట్ లను గుర్తించి ప్రతిపాదనలు అందిస్తే నూతన బస్సులు కొనుగోలు చేసి పంపడం జరుగుతుందని అన్నారు.సమీక్ష లో రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూలి విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో గురుకులాలలో చేపట్టిన చర్యలు, గీత కార్మికులకు కాటమయ్య రక్షక కిట్లను పంపిణీ, వన మహోత్సవం కార్యక్రమంలో తాటి, ఈత ఖర్జూర మొక్కల పెంపకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటివి సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.గురుకులాల్లో విద్యా ప్రమాణాలు మరింత మెరుగ్గ పర్చాల్సిన అవసరం ఉందని, ఐఐటి, నీట్ వంటి పరిక్షలలో మంచి ఫలితాలు సాధించేలా శిక్షణ అందించాలని అన్నారు. పెరిగిన డైట్ చార్జీలు వినియోగిస్తూ ప్రభుత్వం సూచించిన కామన్ డైట్ కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని అన్నారు.గురుకులాలో మంజూరైన సీట్లు పూర్తి స్థాయిలో నింపాలని, సొంత భవనాలు లేని గురుకులాలకు అవసరమైన భూమి గుర్తించాలని, ప్రభుత్వం దగ్గర అందుబాటులో ఉన్న నిధుల ప్రకారం నిర్మించడం జరుగుతుందని తెలిపారు.గ్రామీణ యువతకు ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్ లో బీసీ స్టడీ సర్కిల్ నందు శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించేలా చూడాలని అన్నారు. హైదరాబాద్ కు రావాల్సిన అవసరం లేకుండా అవసరమైన అన్ని రకాల పుస్తకాలు, శిక్షణ మన ఖమ్మంలో అందించాలని అన్నారు.ప్రస్తుత సంవత్సరం వన మహోత్సవం కార్యక్రమంలో 81 వేల ఈత మొక్కలు నాటేందుకు పక్కా కార్యాచరణ సిద్ధం చేయాలని, గీత కార్మికుల సోసైటీ లను వీటిలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూ చేస్తూ కాలువల వెంబడి, ఖాళీ ఉన్న ప్రభుత్వ స్థలాల్లో వీటిని పెద్ద ఎత్తున పెంచాలని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన తర్వాత నూతన బస్సు సర్వీసుల కోసం డిమాండ్ వస్తుందని,స్థానిక ఎమ్మెల్యేల నుంచి బస్సు సర్వీసుల ప్రతిపాదనలు తీసుకొని అందించాలని, డిమాండ్ కు అనుగుణంగా అదనపు బస్సులను కేటాయిస్తామని, రాబోయే రోజులలో హైదరాబాద్ కు ఎలక్ట్రిక్ బస్సులు వచ్చే నేపథ్యంలో జిల్లాలకు అదనపు బస్సులు అందుతాయని మంత్రి తెలిపారు.నగర పరిధిలో పీఎంఈ స్కీం కింద ఎలక్ట్రిక్ బస్సుల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని పరిశీలించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రూరల్ కనెక్టివిటీ బస్సుపై స్టడీ చేసి నూతన రూట్ లను ప్రతిపాదించాలని అన్నారు. లాండ్రీ లకు, దోబి ఘాట్, సెలూన్ లకు విద్యుత్ సరఫరా సజావుగా అందాలని అన్నారు. గురుకులాల పరిధిలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్త కళా చైర్మన్ నాయుడు సత్యనారాయణ, నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఉమ్మడి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967